24-6Pg1exHMNWJQE.qxd:24-6Pg1exHMNWJQE.qxd 01/01/01 9:30 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ
: fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
24-6-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 143 పేజీలు: 12 వెల: 6.50

## లక్ష్యాలకు చేరువలో ఉన్నాం: నెతన్యాహు

సిరియా చర్చిలో ఆత్మాహుతి దాడి: 24 మంది మృతి

9లో

# విధ్వంసం నుంచి వికాసం వైపు



సోమవారం అమరావతిలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు సమావేశాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో డి.సిఎం పవన్, మంత్రి లోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి తదితరులు

### ఇబ్బందులున్నా యేడాదిలో ముున్నుందుకు

అన్ని ప్రాంతాలు సమతుల్యంగా అభివృద్ధి

31 పాలసీలు ఆచరణలోకి

సూపర్ సిక్స్ వాగ్దానాలు క్రమంగా అమలు

సుపరిపాలన, తొలి అడుగు కార్యక్రమంలో పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూలై23.ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నో ఇబ్బందులు పడి రాష్ట్రంలో అభివృద్ధి ఏడాది కాలంలో బాటలు వేసామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.పేదరిక నిర్మూలన దిశలో అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. కృతిమ మేథ(ఎఐ)ని ప్రోత్సహిస్తున్నామన్నారు,అమరావతిలో క్వాంటంవ్యాలీతో పాటు అనేక ఆధునీకంశాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. అన్ని ప్రాంతాలను సమతుల్యం చేస్తూ ఉపాధి,ఉద్యోగ అవకాశాలను కల్పించే దిశలో పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు పేరిట యేడాది పాలనపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఏపీ సచివాలయం పక్కన విస్తృత సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి చంద్రబాబు, పవన్ కళ్యాణ్, పురందేశ్వరి, లోకేష్ ,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీఎస్, ఉన్నతాధికారులు, హెచ్‌ఓడీలు, జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు.సదస్సుకు హాజరైన వివిధ కార్పోరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు హాజరయ్యారు.వారందరితో ఏడాది పాలనపై చంద్రబాబు సమీక్షించారు.సాధించిన అభివృద్ధిని భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధిని ఆయన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఏడాది కాలంలో 31 పాలసీలు అమల్లోకి తీసుకొచ్చామని గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన 82 పథకాలను తిరిగి పునరుద్ధరించామని సీఎం తెలిపారు. ఆర్థిక పరిస్థితి మెరుగు పరిచేందుకు ఎన్ని మార్గాలు ఉంటే అన్ని మార్గాలు అన్వేషిస్తున్నామని మిగిలిన సమస్యలను అధిగమించేలా కార్యాచరణ అమలు చేసుకుందామని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంలోనే చెప్పామన్నారు. రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి వికాసంవైపునకు తీసుకుని వెళ్తామన్నారు. ఏడాదిలో అన్నివ్యవస్థలుగాడిలో పెట్టామన్నారు. సంపదను >>2

## ప్రతీకార జ్వాలలు



### అమెరికా ఎయిర్‌బేస్‌పై ఇరాన్

# క్షిపణి దాడులు

వెంటనే గగనతలం మూసివేసిన ఖతార్

గల్ఫ్‌లోని యుఎస్ స్థావరాలను లక్ష్యం చేసుకొన్న టెహ్రాన్

వార్ రూమ్‌లో చీఫ్‌లతో భేటీ అయిన ట్రంప్

దాడులతో అట్టుడుకుతున్న పశ్చిమాసియా



**దోహా,జూన్ 23:** ఇరాన్‌పై నేరుగా దాడులుచేసి అణుస్థావరాలను ధ్వంసంచేసిన అమెరికాకు గుణపాఠం చెపుతామని, ప్రతీకారం తీర్చుకుంటామని ప్రకటించిన ఇరాన్ అనుకున్నట్లే అమెరికా స్థావరాలపై దాడులుప్రారంభించింది. పశ్చిమాసియాలోని అమెరికా వైమానిక, నౌకాయాన, సైనిక స్థావరాలన్నింటినీ ధ్వంసంచేస్తామని ప్రకటించిన కొద్ది గంటలకే ఈ దాడులు జరిగాయి. ప్రస్తుతం గల్ఫ్‌లోని ఖతార్‌లో ఉన్న వైమానిక బేస్‌లపై ఇరాన్ ఐఆర్‌జిసి ఏడు క్షిపణులు ప్రయోగించిందని తేలింది. ఖతార్‌లో ఉన్న అల్ ఉదీద్ ఎయిర్‌బేస్‌ను ఇరాన్ టార్గెట్‌చేసింది. దోహా, ఖతార్ ప్రాంతాల్లో భారీ ఎత్తున పేలుళ్లు జరిగినట్లు ఖతార్‌ప్రభుత్వం ప్రకటించింది. సెంట్రల్ దోహా, ఖతార్ రాజధాని దోహాకు ఉత్తరం వైపున ఉన్న లూసైల్ ప్రాంతంలోను ఈ దాడులుచేసింది. దీనితో ఖతార్ వెంటనే తన గగనతలాన్ని మొత్తం మూసివేసింది. దేశ పౌరులు భద్రతను దృష్టిలో ఉంచు >>2

## రౌడీయిజం చేస్తే తాటతీస్తాం

మాది మంచి ప్రభుత్వమేకానీ మెతకదనం లేదు: డి.సిఎం పవన్

**విజయవాడ,జూన్23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సమర్ధవంతమైన,సంస్కాయుతమైన ప్రభుత్వం అధికారంలో ఉందని రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఏడాది కాలంలో రాష్ట్రంలో ఎంతో అభివృద్ధిని సాధించిందన్నారు.రాష్ట్రాన్ని ఆయన ఎంతో పట్టుదలతో అభివృద్ధి దిశలో ముందుకు తీసుకుని వెళ్తున్నారన్నారు.రాజ్యాంగాన్ని,గౌరవిస్తూ ఒక నిబద్ధత్తో ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందన్నారు.పనిచేసే తమ ప్రభుత్వాన్ని మెతక ప్రభుత్వం అనుకోవద్దన్నారు. తమది మంచి ప్రభుత్వం శాంతి భద్రతలకు భంగం కలిగిస్తూ, వికృత చేష్టలతో విధ్వంసాన్ని సృష్టించాలనుకునే వారు ఒక్కటే గుర్తుంచుకోవాలి.ప్రభుత్వానికి, >>2

## పరుగులు పెడుతున్న డబులింజన్ సర్కార్

గత ప్రభుత్వం ఐదేళ్లలో సాధించలేనిది యేడాదిలో చేసి చూపించాం: మంత్రి లోకేష్

**విజయవాడ,జూన్23,ప్రభాతవార్తప్రతినిధి:** సుపరిపాలనలో తొలి అడుగు వేశామని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. పాలనలో ప్రభుత్వ ఉద్యోగస్తుల సహకారం ఎంతో అవసరమని చెప్పారు. ప్రభుత్వ అధికారులు కూడా ప్రజలకు మరింత దగ్గర అవ్వాలని సూచించారు. చాలా సమస్యలతో ప్రజలు అధికారుల దగ్గరకు వస్తారని వారిని ఆప్యాయంగా పలకరించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని చెప్పారు. ఉద్యోగస్థులు తలుచుకుంటే స్వర్ణాంధ్ర ఖచ్చితంగా సాధ్యం అవుతుందని అన్నారు. సచివాలయం వెనుక >>2

## మోహిత్ రెడ్డికి సిట్ నోటీసులు



**విజయవాడ,జూన్23, ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు మోహిత్ రెడ్డికి సిట్ నోటీసులిచ్చింది. మద్యం కుంభకోణం కేసులో బుధవారం విచారణకు హాజరుకావాలని సూచించింది. మద్యం కేసులో మోహిత్ రెడ్డి పేరును ఇటీవల సిట్ అధికారులు చేర్చారు. ఈ కేసులో ఆయన ఏ39గా ఉన్నారు. ఇదే కేసులో ఇప్పటికే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అరెస్టై ప్రస్తుతం విజయవాడ జిల్లా జైలులో ఉన్నారు. లిక్కరు స్కామ్ కేసులో సిట్ దర్యాప్తు ముమ్మరం చేసింది. ఈ క్రమంలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, అతని సన్నిహితుడు వెంకటేశ్ నాయుడు ప్రమేయం >>2

## డ్రగ్స్ కేసులో తమిళ నటుడు శ్రీరామ్ అరెస్టు



**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** తమిళంతో పాటు పలు దక్షిణాది చిత్రాల్లో నటించిన కోలీవుడ్ నటుడు శ్రీరామ్ డ్రగ్స్ కేసులో తమిళనాడు పోలీసులకు పట్టుబడ్డాడు. ఈ ఘటన సోమవారం జరిగింది. కొంతకాలంగా శ్రీరామ్ డ్రగ్స్ వాడుతున్నట్లు పక్కా సమాచారం అందుకున్న చెన్నై నార్కోటిక్స్ >>2

## జగన్ కారు డ్రైవర్‌ను ప్రశ్నిస్తున్న పోలీసులు

సింగయ్య మృతి కేసు

**విజయవాడ,జూన్23,ప్రభాతవార్తప్రతినిధి:** సత్తెనపల్లి పర్యటనకు వెళ్లే క్రమంలో వైఎస్ జగన్ కారు కింద పడి వృద్ధుడు సింగయ్య మృతి చెందిన ఘటనలో కారు డ్రైవర్ రమణారెడ్డిని పోలీసులు ఇంకా విచారిస్తున్నారు. ఈ కేసులో మరిన్ని సాక్ష్యాలను సేకరించే పనిలో పోలీస్ యంత్రాంగం నిమగ్నమైంది. ఈ కేసును పోలీస్ ఉన్నతాధికారులు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. భారతీయ న్యాయ సంహిత చట్టంలోని 105 సెక్షన్ కింద కేసు నమోదు చేయడంతో పాటుపూర్తి సాక్ష్యాలతో ముందుకు >>2

### రాజధానిలో మరో ఆరు

## సంస్థలకు భూకేటాయింపులు

ఇప్పటివరకూ మొత్తం 74 సంస్థలకు మంజూరు: మంత్రి పి.నారాయణ

**విజయవాడ,జూన్23,ప్రభాతవార్తప్రతినిధి:**సచివాలయంలో జరిగిన భూకేటాయింపుల మంత్రివర్గ ఉపసంఘం సమావేశానికి మంత్రులు నారాయణ,టీజీ భరత్ హాజరయ్యారు. మంత్రులు పయ్యావుల కేశవ్,దుర్గేష్‌లు ఆన్ లైన్ ద్వారా హాజరయ్యారు.సమావేశం ముగిసిన తర్వాత మంత్రి నారాయణ మీడియాకు వివరాలు వెల్లడించారు.రాజధాని భూకేటాయింపుల సబ్ కమిటీ 18వ సమావేశం జరిగింది. మొత్తం 16 అంశాలకుగాను 12 అంశాలకు సబ్ కమిటీ ఆమోదం తెలిపింది. వీటిలో 2014- 19 మధ్య కాలంలో భూములు కేటాయించిన పలు సంస్థలకు తిరిగి కేటాయింపుల్లో మార్పులు చేస్తూ సబ్ కమిటీ ఆమోదం తెలిపింది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్...సీబీఐకు రెండు ఎకరాలు అలాగే జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సంస్థకు రెండు ఎకరాలు,స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ కు ఐదు ఎకరాలు,ఆంధ్రప్రదేశ్ కోపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్‌కు మూడు ఎకరాలు కేటాయింపులను కొనసాగిస్తూ ఆమోదం తెలిపినట్లు మంత్రి నారాయణ చెప్పారు. ఈ నాలుగు



సంస్థలకు గతంలో కేటాయించిన భూ కేటాయింపులను రివైజ్ చేసి ఆమోదం తెలిపామన్నారు. 2014- 19లో కేటాయించిన రెండు సంస్థలకు భూ కేటాయింపులను రద్దు చేశాం. గెయిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, అంబికా అగర్ బత్తి సంస్థకు చేసిన కేటాయింపులు రద్దు చేస్తూ కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం తీసుకుంది.ఈరోజు కొత్తగా మరో ఆరు సంస్థలకు భూకేటాయింపులు చేసినట్లు మంత్రి చెప్పారు... ఇన్కమ్‌టాక్స్ డిపార్ట్మెంట్‌కు రెండు ఎకరాలు,ఏపీ గ్రామీణ బ్యాంక్‌కు రెండు ఎకరాలు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు >>2

# రక్షణ రంగ పరిశ్రమలకు ప్రాధాన్యం

ఏరోస్పేస్, డిఫెన్స్ పాలసీపై సిఎం చంద్రబాబు సమీక్ష

నాణ్యతా ప్రమాణాలతో ఎంఎస్‌ఎంఇ ఉత్పత్తులు

ఐదేళ్లలో లక్ష కోట్ల పెట్టుబడుల సాధనకు కృషి

**విజయవాడ,జూన్ 23,ప్రభాతవార్త బ్యూరో:** ఏరోస్పస్ అండ్ డిఫెన్స్ పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతాధికారులతో సచివాలయంలో సోమవారం సమీక్షించారు. ఐదేళ్ల పాటు ఈ పాలసీ అంశమై విధివిధానాలు చర్చించారు. వచ్చే ఐదేళ్లలో రూ. లక్ష కోట్ల పెట్టుబడులు ఈ రంగంలో ఆకర్షించాలని లక్ష్యంగా నిర్ణయించారు. నూతన పాలసీ క్లస్టర్ల వారీగా రాష్ట్రం లోని వివిధ ప్రాంతాల్లో అమలు పర్చాలని సూచించారు, రక్షణ, అంతరిక్ష రంగంలో రాష్ట్రం భారీగా పెట్టు బడులు ఆకట్టుకునేలా ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ ఉండాలని నిర్దేశించారు. నూతనంగా తీసుకువచ్చే పాలసీ ద్వారా వచ్చే ఐదేళ్లలో రూ.50 వేల కోట్ల నుంచి రూ. 1 లక్ష కోట్ల పెట్టు బడులు ఆకర్షించేందుకు కృషి చేయాలన్నారు. ఏరోస్పేస్ రంగంలో నూతన సాంకేతికత, నవీన ఆవిష్కరణలకు రాష్ట్రం కేంద్రంగా మారేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సీఎం కోరారు. ఆపరేషన్ సింధూర్‌లో భారతదేశం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించిందని, రానున్న రోజుల్లో టెక్నాలజీ ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. ఈ తరహా సాంకేతికతను రక్షణపరంగా వాడుకోవడంతో పాటు, వాణిజ్య స్థాయిలో ఉత్పత్తి చేసి, దైనందిన జీవితంలో కూడాఉపయోగపడేలాతీర్చిదిద్దాలని సూచించారు. దేశ రక్షణ, అంతర్గత శాంతి భద్రతలకు సంబంధించి భవిష్యత్‌లో విస్తృత అవకాశాలు ఉన్నాయని ఈ రంగాల్లో పరిశ్రమల ఏర్పాటుకు నూతన పాలసీ దోహదపడాలని సీఎం కోరారు. నేషనల్ సెక్యూరిటీకి ప్రాధాన్యత ఇచ్చేలా పలు మార్పులు సూచించారు. ఏరో స్పేస్ అండ్ డిఫెన్స్ సలహాదారు సతీష్ రెడ్డి వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా సమీక్షకు హాజరై పలు సూచనలు చేశారు. ఎంఎస్ఎంఈ ఉత్పత్తులకు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సీఎం కోరారు. మిగతా రాష్ట్రాల కంటే ఈ రంగంలోని ఎంఎస్ఎంఈలను ప్రత్యేకంగా ప్రోత్సహించాలన్నారు. ఇందుకోసం ఏడాదికి ప్రత్యేకంగా రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయడంతో పాటు, లాజిస్టిక్స్ సబ్సిడీ వంటివి నూతన పాలసీలో పొందుపర్చాలని సూచించారు. అనుబంధ పరిశ్రమలలో ఉత్పత్తుల నాణ్యతలో విలువ జోడింపు జరగాలని, మార్కెటింగ్, బ్రాండింగ్ ప్రధాన్యతలు గుర్తించాలని కోరారు. వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్ ఆశయం సాకారం కావాలని,అదే లక్ష్యంగా అధికార యంత్రాంగం ముందుకు సాగాలన్నారు. రక్షణ ఉత్పతులకు గాను విశాఖపట్నం,శ్రీకాకుళంలో నావల్ క్లస్టర్‌లు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు.


జగ్గయ్యపేట దొనకొండ ప్రాంతంలో మిస్సైల్, ఆయుధాల ఉత్పత్తులు, కర్నూలు,ఓర్వకల్లులో మానవ రహిత విమానాలు, డ్రోన్ల తయారీ... లేపాకి మడకశిర క్లస్టర్‌లో ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, తిరుపతిని రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ హబ్‌గా తీర్చిదిద్దాలన్నారు. అలాగే డీఆర్డీవో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ నెలకొల్పాలని ముఖ్యమంత్రి సూచించారు. మరోవైపు మడకశిర క్లస్టర్‌లో భారత్ ఫోర్జ్, ఎంఎండబ్ల్యు సంస్థలు పెట్టుబడులు పెట్టేం దుకు సిద్ధంగా ఉన్నాయని, త్వరలోనే శంకు స్థాపన చేయనున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

రాష్ట్రంలో రూ.22 వేల కోట్ల పెట్టుబడులు పెట్టిన 23 సంస్థల జాతీయ రక్షణ ఉత్పత్తుల విలువ ఏడాదికి రూ.1.27లక్షల కోట్లు ఉం టుందని అధికారులు తెలిపారు. ఇందులో రక్షణ రంగానికి చెందిన ప్రభుత్వ రంగ సంస్థల వాటా 73 శాతం కలిగి ఉన్నాయని, 21 శాతం విలువైన ఉత్పత్తులు ప్రైవేట్ రంగం నుంచి వస్తున్నాయని వివరించారు. మిగిలిన 7శాతం ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంలో ఉత్పత్తి అవుతున్నా యని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో >>2

# లడ్డూలకు 'కియోస్క్'!

తిరుమలలో ప్రయోగాత్మకంగా ఏర్పాటు

బ్యాంకుల ద్వారా ఐదు యంత్రాలు అందుబాటులోకి




**తిరుమల,జూన్ 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతేపవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదాన్ని భక్తులు ఇకనుండి సులభంగా అందుకునేందుకు వీలుగా టిటిడి అధికారులు “కియోస్క్” యంత్రాలను అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ యంత్రాలను లడ్డూవితరణశాలలో మొదట్లోనే ఏర్పాటుచేశారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో ఐదు కియోస్క్ యంత్రాలను ప్రయోగాత్మకంగా ఉంచారు. భక్తులు సులభంగా ఈ కియోస్క్‌ల వద్దకు చేరుకుంటే రెండు రకాల సేవలు యంత్రం తెరపై కనిపిస్తుంది. మొదటిది దర్శన టిక్కెట్ కలిగిన భక్తులకు లడ్డూప్రసాదం, దర్శనం టిక్కెట్ లేని భక్తులకు ఆధార్‌కార్డు ఆదారంగా లడ్డూలు అందుకునేందుకు సాంకేతికతను అమర్చారు. దీనిపై భక్తులు ఏదేని ఒకదానిని వినియోగించుకుంటే లడ్డూలకు దర్శన టిక్కెట్‌నంబర్‌గానీ, ఆధార్ కార్డునంబర్ నమోదు చేయాలి. ఆ తరువాత మొబైల్‌నంబర్ నమోదు చేస్తే ఎన్ని లడ్డూలు అవసరం అనేది తెరపై కనిపిస్తుంది. భక్తులు ప్రస్తుతం ప్రయోగత్మక విధానంలో ఆధార్‌కార్డు ఆధారంగా కేవలం 2లడ్డూలు మాత్రమే అందుకునే అవకాశం ఉంది. దర్శన టిక్కెట్ ఉంటే ఆ నంబర్‌ను నమోదుచేస్తే 6లడ్డూలు వరకు అందుకునే వీలుంది. ఈ విధానంలో భక్తులు చేతిలో డబ్బులు లేకున్నా కియోస్క్‌ల ద్వారా యుపిఐ స్కానర్‌తో నగదు చెల్లింపులు జరిపి, కౌంటర్‌ల వద్ద నిరీక్షించే అవసరం లేకుండా లడ్డూలు పొందవచ్చు. ఆదివారం మధ్యాహ్నం నుండి ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకువచ్చిన ఈ కియోస్క్‌యంత్రాలను తక్కువ సంఖ్యలోనే భక్తులు సేవలు వినియోగించుకున్నారని టిటిడి ఆలయ వర్గాల సమాచారం. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి భక్తుల రద్దీ పెరిగిన సమయంలో దర్శనానంతరం లడ్డూప్రసాదాల కోసం కూడా భక్తులు వితరణశాలలో క్యూలలో బారులుతీరడం కనిపిస్తుంది. కౌంటర్ల వద్ద అధిక రద్దీని, నిరీక్షించే సమయాన్ని తగ్గించేందుకు ఈ యంత్రాలు ఉపయోగకరంగా ఉంటాయి. రోజుకు 80వేలమందినుండి 90వేలమంది వరకు భక్తులు కలియుగవైకుంతవాసుడిని దర్శించుకుంటున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో మాత్రమే లడ్డూవితరణశాలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంటుంది. సర్వదర్శనం ,ఆర్జితసేవలు ముగిసే సమయాల్లో ఉచిత లడ్డూతో బాటు అదనపు లడ్డూలకోసం పెద్దసంఖ్యలో భక్తులు కౌంటర్లవద్ద కనిపిస్తారు. భక్తులు ఒక్కసారిగా కౌంటర్ల వద్దకు వచ్చినపుడు అక్కడి సిబ్బంది ,శ్రీవారిసేవకుల సహాయంతో లడ్డూలకు డబ్బులుతీసుకున్న అనంతరం లడ్డూలను >>2

### సిఎం చంద్రబాబుకు

# ప్రొటోకాల్ తెలీదా?



జడ్‌ప్లస్ సెక్యూరిటీ ఉన్నవారికి ఎటువంటి భద్రత ఇవ్వాలి?

ప్రతి అంశాన్ని రాజకీయం చేయడమేనా?

ముఖ్యమంత్రికి ప్రశ్నలు సంధించిన జగన్

**విజయవాడ,జూన్23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం చంద్రబాబు మీరు ప్రతి అంశాన్ని రాజకీయం చేయాలనే వైఖరిని మార్చుకోవాలని మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి 'ఎక్స్' సామాజిక మాధ్యమం వేదికగా వ్యాఖ్యానించారు.సీఎం చంద్రబాబుకు ఆయన తన ట్వీట్‌లో పలు ప్రశ్నలు సంధించారు.ఈరోజు మీరు రాజకీయాలను మరింత దిగజార్చారు. నేను అడుగుతున్న ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పగలరా? చంద్రబాబు అంటూ ప్రశ్నించారు. అసలు నా పర్యటనకు మీరు ఎందుకు ఆంక్షలు పెట్టి, ఎవరూ రాకూడదని కట్టడి ఎందుకు చేశారు? గతంలో మీరుకాని, మీ పవన్‌కళ్యాణ్ కాని తిరుగుతున్నప్పుడు మేం ఇలాంటి ఆంక్షలు ఎప్పుడైనా పెట్టామా?ప్రతిపక్ష నాయకుడిగా నేను మా కార్యకర్తల ఇంటికి వెళ్లడం తప్పా? ప్రతిపక్ష నాయకుడిగా రైతుల తరఫున, ప్రజల తరఫున వారికి సంఘీభావం తెలియజేయడానికి వెళ్లడం తప్పా? ఒక మాజీ ముఖ్యమంత్రిగా, జడ్ ప్లస్ సెక్యూరిటీ భద్రత అన్నది నాకు అయినా, మీకు గతంలో అయినా, భవిష్యత్తులో అయినా, ఆటోమేటిక్ హక్కు కాదా? మీకు బుద్ధిపుట్టినప్పుడు భద్రత ఇస్తాం, లేదంటే, మూడ్ రానప్పుడు మేం మీకు జడ్‌ప్లస్ కేటగిరీ సెక్యూరిటీని >>2



సోమవారం అమరావతిలో జరిగిన యేడాది పాలనపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరిస్తున్న సిఎం చంద్రబాబు, హాజరైన ప్రజాప్రతినిధులు తదితరులు

# విధ్వంసం నుంచి వికాసం వైపు

>> సృష్టించే దిశలో దిశలో ఆర్థిక వనరులు పెంచుతున్నారు.రూ.లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకుని వస్తున్నామన్నారు. ప్రతి అంశాన్ని ప్రజలతో చర్చిస్తున్నామన్నారు.సూపర్ సిక్స్ వాగ్దానాలను క్రమంగా అమలు చేస్తున్నామన్నారు.దీపం-2,తల్లికివందనం,పెన్షన్ పెంపు, మరో రెండు నెలల్లోపు స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నామన్నారు. ప్రజాలోచనలకు అనుగుణంగా ప్రభుత్వం ముందుకు వెళ్లాలని సీఎం చంద్ర బాబు సూచించారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీలు అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. అస్తవ్యస్తంగా ఉన్న ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతున్నామని అన్నారు. అన్ని చేశామని చెప్పట్లేదు కానీ ఊహించిన దాని కన్నా ఎక్కువే చేశామని వెల్లడించారు. మన ప్రయాణం ఎక్కడ నుంచి మొదలైందో విశ్లేషించుకోవాలని దిశానిర్దేశం చేశారు. అప్పులకు వడ్డీ, అసలు కట్టి, సంక్షేమం అందిస్తూ ముందుకు సాగాలంటే అసాధారణంగా పని చేయాలని స్పష్టం చేశారు. పోలవరం పూర్తయితే ఏపీకి నీటి సమస్య సమసిపోతుందని వెల్లడించారు. జగన్ ప్రభుత్వ హయాంలో నిధులు మళ్లించి దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే నాలుగు సంతకాలు పెట్టానని గుర్తుచేశారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని ప్రకటించారు. జగన్ ప్రభుత్వ హయాంలో రెవెన్యూ రికార్డులను అస్తవ్యస్థం చేశారని ఆరోపించారు. 213 అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం పెడుతున్నామని ఉద్ఘాటించారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.11,400కోట్లు సాయం చేశామని చెప్పారు. అమరావతిని మళ్లీ పట్టా లెక్కించాం,పూర్తిచేస్తామని మాటిచ్చారు. పోలవరం ప్రాజెక్ట్‌కు రూ.12,500 కోట్లను కేంద్రప్రభుత్వం కేటాయించిందని అన్నారు. విశాఖపట్నం రైల్వేజోన్ పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. తల్లికి వందనం హామీని పూర్తిగా నిలబెట్టుకున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే శక్తులను నియంత్రించాలని ఆయన సమావేశ ముఖంగా డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాను ఆదేశించారు.

**రెండుతెలుగు రాష్ట్రాలు బాగుండాలి :** పోలవరం బనకచర్ల అనుసంధానం ద్వారా గోదావరి వరద జలాల్ని రెండు తెలుగు రాష్ట్రాలు వాడుకోవచ్చని సీఎం చంద్రబాబు చెప్పారు. గోదావరిలో కలిసే 3వేల టీఎంసీల నీటిలో 200 టీఎంసీలు ఏపీ, మరో 200 టీఎంసీలు తెలంగాణ వాడుకునేలా వర్కౌట్ చేస్తున్నామని వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. 3 ఏళ్లలో రాజధాని అమరావతి తొలిదశ పనులు పూర్తి చేసి మళ్లీ ప్రధాని మోదీతోనే ప్రారంభింపచేస్తామని స్పష్టం చేశారు.

**ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం:** ఇప్పటి వరకూ 9.34 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని చంద్రబాబు స్పష్టం చేశారు. వీటి ద్వారా 8.50లక్షల ఉద్యోగాలు వస్తాయని వివరించారు. పది సూత్రాలతో స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలు సాధిద్దామన్నారు. ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూనే ఆటోడ్రైవర్లను ఆదుకునేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. 4ఏళ్లలో ప్రతీ ఒక్కరికీ సొంత ఇంటి కల సాకారం చేస్తామని వెల్లడించారు. ఎన్నికల హామీ ప్రకారం పట్టణ ప్రాంతాల్లో 2సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 5సెంట్లు ఇంటి జాగా వచ్చే 4ఏళ్లలో కల్పిస్తామని చంద్రబాబు తెలిపారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మూడు ముక్కలాటతో ఏపీకి రాజధాని లేకుండా చేశారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో నిధులు మళ్లించి దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ విధానాలతో పెట్టుబడిదారుల్లో నమ్మకం పోయిందని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో స్వర్ణాంధ్ర విజన్ 2047ను లక్ష్యంగా పెట్టుకున్నామని ఉద్ఘాటించారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధి ఎలా ఉంటుందో చూపించామని చెప్పారు. అన్నీ చేసేశామని చెప్పట్లేదని.. ఊహించిన దాని కంటే ఎక్కువగానే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఏపీలో అమలు చేశామని అన్నారు. మూడు పార్టీలు కలిసి అధికారంలో ఉన్నా ఎలాంటి సమస్య రాలేదని చెప్పారు. ఎన్ని ఇబ్బందులున్నా చెప్పిన మాట నిలబెట్టుకుంటామని ఉద్ఘాటించారు. సుపరిపాలన అందించేందుకు అధికారులు కూడా కలిసి రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు ,కేంద్రమంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్,కింజరపు రామ్మోహననాయుడు తదితరులు సభలో పాల్గొన్నారు.

# పరుగులు పెడుతున్న డబులింజన్ సర్కార్

>> భాగంలో సుపరిపాలనలో తొలి అడుగు పేరిట సదస్సులో ఏర్పాటు చేశారు. ఈ సదస్సును సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్, ఎంపీ పురందేశ్వరిలు కలిసి ప్రారంభించారు. అలానే ఈ సదస్సులో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. లోకేశ్ మాట్లాడుతూ ఉత్తరాంధ్రకు టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థలను తీసుకువచ్చామని కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కేంద్రం సహకరిస్తోందని తెలిపారు. అభివృద్ధిలో డబల్ ఇంజిన్ సర్కారు దూసుకుపోతోందని కొనియాడారు. వైఎస్సార్సీపీ హయాంలో రంగులు, ఫొటోల పిచ్చి మనం చూశామని అన్నారు. విద్యాశాఖలో అనేక సంస్కరణలు తీసుకువచ్చామని అలానే మధ్యాహ్న భోజనానికి సన్నబియ్యం అందిస్తున్నామని స్పష్టం చేశారు. బాధ్యతాయుతమైన నాయకులుగా ప్రజల సమస్యలను ఓపిగ్గా వినాలని, నియోజకవర్గ అభివృద్ధి కోసం అందరూ పోటీపడాలని వెల్లడించారు. వచ్చే నాలుగేళ్లపాటు అభివృద్ధి పనులపైనే దృష్టి పెట్టి అందరం కలిసి రాష్ట్రాన్ని నెంబర్‌వన్ చేద్దామని పిలుపునిచ్చారు.మొన్నటి ఎన్నికల్లో నిజంగా గెలిచింది రాష్ట్ర ప్రజలేనని మంత్రి లోకేశ్ కొనియాడారు. గత ఐదేళ్ల పరిపాలనలో అప్పుల రాష్ట్రంగా మార్చారని ఆరోపించారు. వైఎస్సార్సీపీ హయాంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదని, ఇంకా ప్రజాసమస్యలను ఏ మాత్రం పట్టించుకోలేదని మండిపడ్డారు. వైఎస్సార్సీపీని ప్రశ్నిస్తే లాఠీ దెబ్బలు, అరెస్టులు, వేధింపులకు గురి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలు సుఖశాంతులతో ఉన్నారని నియంత పాలన నుంచి ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని అన్నారు.

ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా ఎక్కువ మొత్తం పింఛను ఇస్తున్నామని, తల్లికి వందనం పేరుతో ఒకటో క్లాస్ నుంచి ఇంటర్ వరకు సాయం అందిస్తున్నామని తెలిపారు. తొలి ఏడాదిలోనే డీఎస్సీ ద్వారా 16,300 పోస్టులు భర్తీ చేస్తున్నామని అలానే పేదలకు చేయూత ఇచ్చేందుకే పీ4 విధానం తీసుకువచ్చామని వెల్లడించారు. గత వైసీపీ పాలకుల అహంకారం, అరాచకంతో 151సీట్లు 11కే పరిమితం అయ్యాయన్నారు. ఈ విషయాన్ని కూటమి నేతలు గుర్తుపెట్టుకోవాలని సూచించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ పరుగులు పెడుతోందని మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. ఐదేళ్లలో సాధించలేనిది ఏడాదిలోనే సాధించి చూపామని అన్నారు. ఉద్యోగులే ప్రభుత్వానికి గుండెకాయ అని అభివర్ణించారు. ప్రజలకు చేరువగా వెళ్లి సేవలందించాలని కోరారు. దేవుడు కూడా అన్ని సమస్యలు తీర్చలేరని చెప్పారు. అవకాశం ఉన్నంత వరకూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం పెట్టిపోయిన బకాయిలను కూడా త్వరగా చెల్లిస్తున్నామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

త్వరలోనే అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15న మహిళలకు ఫ్రీగా బస్సు ప్రయాణం అమలుచేస్తాం. గత పాలకులు ప్రజల ఆస్తులు కొట్టేయడానికి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొస్తే దానిని మన ప్రజా ప్రభుత్వం రద్దు చేసింది. గత ప్రభుత్వం చెత్త మీద పన్ను వేస్తే మన ప్రజా ప్రభుత్వం చెత్త పన్ను ఎత్తేసింది. పేదరికం లేని సమాజం చూడాలనేది చంద్రబాబు లక్ష్యమన్నారు. పీ4 కాన్సెప్ట్ తీసుకొచ్చారు. సమాజానికి ఎంతో కొంత తిరిగి ఇవ్వడమే పీ4. బంగారు కుటుంబాలకు చేయూత అందిస్తున్న మార్గదర్శులకు నా ధన్యవాదాలు. పవనన్న ఆధ్వర్యంలో పంచాయతీలకు స్వాతంత్ర్యం వచ్చింది. పంచాయితీలకు వెయ్యి కోట్లు నిధులు విడుదల చేసాం. రైతుల నుండి 56 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాం, 13,600 కోట్లు చెల్లించాం. గత ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో పెట్టిన 1700 కోట్ల బకాయిలు కూడా మనమే తీర్చాము. పొగాకు, మిర్చి, కోకో రైతులకు మద్దతు ధర ఇచ్చి ఆదుకుంటుంది ప్రజా ప్రభుత్వమని అన్నారు. విద్యాశాఖలో సంస్కరణలు: నా శాఖ లో సంస్కరణలు తెస్తున్నా. రాజకీయాలకు అతీతంగా విద్య వ్యవస్థ ఉండాలనేది ప్రజా ప్రభుత్వం లక్ష్యం. గత పాలనలో ఫోటోలు రంగుల పిచ్చి మీరంతా చూసారు. యూనిఫామ్ దగ్గర నుండి చిక్కీ వరకూ పార్టీ రంగులు, ఫోటోలు. ఫీజు రీయింబర్స్మెంట్ నుండి చిక్కీల వరకూ 6500 కోట్ల బకాయిలు నా నెత్తి మీద పోయారు. బకాయిలన్నీ క్రమ పద్ధతిలో చెల్లిస్తున్నాం. మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ గారి పేరు పెట్టాం. స్టూడెంట్ కిట్ కి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి పేరు పెట్టాం. గత ప్రభుత్వ పాలనలో 1200 స్కూళ్లు వన్ క్లాస్ ... వన్ టీచర్ ఉంటే ఇప్పుడు 9800 స్కూల్స్ లో వన్ క్లాస్... వన్ టీచర్ పెంచాం. కరిక్యులమ్ లో మార్పులుకేజీ నుండి పీజీ వరకూ కరికులం మారుస్తున్నామని లోకేష్ అన్నారు.

## జగన్ కారు డ్రైవర్‌ను ప్రశ్నిస్తున్న పోలీసులు

>> వెళ్లాలని వారు నిర్ణయించారు. ఈ సెక్షన్ కింద 10 ఏళ్లకుపైనే శిక్ష పడే అవకాశం ఉందని న్యాయ నిపుణులు చెబుతున్నారు. ఇక 2011 నాటి నుంచి అంటే గత 14 ఏళ్లగా వైఎస్ జగన్ వద్ద రమణారెడ్డి కారు డ్రైవర్‌గా పని చేస్తున్నట్లు విచారణలో వెల్లడయింది. ఇక ఈ సంఘటన జరిగిన రోజు అంటే.. జూన్ 18వ తేదీన వైఎస్ జగన్‌కు రక్షణగా ఉన్న పోలీస్ సిబ్బందిని సైతం పిలిపించి విచారించాలని పోలీస్ ఉన్నతాధికారులు నిర్ణయించినట్లు సమాచారం. వైఎస్ జగన్ జెడ్ ప్లస్ కేటగిరిలో ఉండటంతో ఆయన వాహనం చుట్టూ భద్రతా సిబ్బంది ఉంటారు. అదీకాక జగన్ వాహనం కింద సింగయ్య పడిన సమయంలో ఈ దృశ్యాన్ని అక్కడే విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఖచ్చితంగా తెలిసి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. మరోవైపు వృద్ధుడు సింగయ్య కారు కింద పడిన అనంతరం అతడు కొన ఊపిరితో ఉండగా అతనిని అక్కడి నుంచి తీసుకువచ్చి పొదల్లో పడేసినట్లు వార్తలు వెలువడ్డాయి. ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న వ్యక్తులను ఆదివారం రాత్రి పోలీస్ అధికారులు పిలిపించారు. వారి వద్ద నుంచి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. అలాగే ఈ ఘటన చోటు చేసుకున్న ప్రదేశంలోని సీసీటీవీ ఫుటేజ్‌లను ఇప్పటికే పోలీసులు సేకరించారు. ఈ కేసుదర్యాప్తులో భాగంగా మరికొందరి పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చే అవకాశాలు ఉన్నాయని పోలీసు ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

### రక్షణ రంగ పరిశ్రమలకు ప్రాధాన్యం

>> ఏరో స్పేస్ అండ్ డిఫెన్స్ క్లస్టర్‌లో 23 సంస్థలు,రూ.22 వేల కోట్ల పెట్టుబడులు పెట్టాయి. దీంతో 17 వేల మందికి ఉపాధి లభించిందని అధికారులు వెల్లడించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, టీజీ భరత్‌తో పాటు వాణిజ్యపరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ పాల్గొన్నారు.

## క్షిపణిదాడులు

>> కుని ఈ చర్యలుచేపట్టినట్లు తేలింది. కొన్ని క్షిపణులు ఆకాశ మార్గంలో అల్ ఉదీద్ ఎయిర్‌బేస్‌వెపు శరవేగంగా దూసుకువెళ్లినట్లు దృశ్యాలు కనిపించాయి. అమెరికా ఇరాన్‌పై దాడికి ఎన్ని బాంబులను వినియోగించిందో ఇరాన్‌కూడా అమెరికా వైమానిక స్థావరాలపై అదేసంఖ్యలో క్షిపణి దాడులు చేసిందని ప్రకటించారు. పరిస్థితి తీవ్రం అవుతుండటంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్, డిఫెన్స్ సెక్రటరీ పేటే హెగ్‌సేత్ జాయింట్‌స్టాఫ్ ఆఫ్ చీఫ్స్ జనరల్ జాన్ కైనీలు వార్‌రూమ్‌లో అత్యవసర సమావేశం నిర్వహించి ఖతార్‌పై ఇరాన్‌దాడుల స్థితిపై చర్చలు జరిపారు. ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామ్మర్‌పేరిట నిర్వహించిన దాడుల్లో బంకర్‌బస్టర్ బాంబులు ఉపయోగించి ఇరాన్‌లోని మూడు కీలక అణుస్థావరాలను ధ్వంసం చేసింది. సోమవారం కూడా కొన్ని చోట్ల దాడులు నిర్వహించిందని తేలింది. ఇందుకు ప్రతీకారం తప్పదని ముందే హెచ్చరించిన ఇరాన్ తాను అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు తొలివిడతగా ఖతార్ ఎయిర్‌బేస్‌ను ఎంచుకుని దాడులుచేసింది. ఇరాన్ తానుచేసిన దాడులకు ఆపరేషన్ బేషరత్ ఫతాహ్ అని పేరుపెట్టింది. యుద్ధవాతావరణం అలుముకుంటుండటంతో దోహా ఎయిర్‌పోర్టుకువచ్చే విమానసర్వీసులన్నింటిని దారిమళ్లించాలని ఆదేశాలుజారీ చేసింది. అలాగే ఖతార్‌లోని అమెరికా దౌత్యకార్యాలయం కూడా అమెరికా పౌరులు ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా ఇళ్లనుంచి బయటికి రావద్దని అత్యవసర పరిస్థితులు మినహా బయటకు రావద్దని హెచ్చరించింది. అయితే ఈ దాడుల పరిణామాలు కూడా మరింత తీవ్రంకావచ్చని అంచనా. పశ్చిమాసియాలోని మా స్థావరాలపై దాడులుచేస్తే ఇరాన్‌కు మరింత గట్టిగా బుద్ధిచెపుతాం అంటూ అమెరికా అధ్యక్షుడు హెచ్చరించిన సంగతి తెలిసిందే.

## లడ్డూలకు 'కియోస్క్'!

>>అందిస్తారు. దీనివల్ల చాలావరకు ఇబ్బందులుఎదురవుతున్నాయి. ఈ రద్దీని నియంత్రించేందుకు ఇప్పుడు ప్రయోగాత్మకంగా ఏర్పాటుచేసిన కియోస్క్‌ల ద్వారా రశీదు అందుకుంటే క్షణాల్లో లడ్డూలు కౌంటర్ల నుండి పొందవచ్చు.ఒక కుటుంబంలో ఐదుగురు భక్తులు దర్శనానికి వచ్చినా వీరంతా కలసి 30 వరకు లడ్డూలు అదనంగా పొందే వీలు కలుగుతుంది.ఇదేగాక ఆధార్‌కార్డు ఆధారంగా తీసుకునే 2లడ్డూల సంఖ్యను కూడా 4లడ్డూలకు పెంచేందుకు సాంకేతిక మార్పులు జరగనున్నాయి.

## భూకేటాయింపులు

>> 0.4ఎకరాలు, ఇంటిలిజెన్స్ బ్యూరోకి 0.5 ఎకరాలు,బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్‌కి 0.5 ఎకరాలు,బీజేపీ కార్యా లయానికి రెండు ఎకరాల చొప్పున కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నాం. 2014-19 మధ్య కాలంలో 130సంస్థలకు 1270 ఎకరాలు కేటా యించగా గత ప్రభుత్వ నిర్వాకం,మూడు ముక్కలాటతో పలు సంస్థలు భయపడి వెనక్కి వెళ్లిపోయాయి. ఆయా సంస్థలతో సంప్రదింపులు జరిపి తిరిగి కేటాయింపుల విషయంలో నిర్ణయం తీసుకుంటున్నాం...ఇప్పటివరకూ 64 సంస్థలకు 884 ఎకరాలు కేటాయించగా ఈరోజు మరో పది సంస్థలకు కేటాయింపులు పూర్తి చేసామని మంత్రి నారాయణ తెలిపారు.

# తాటతీస్తాం

>> ప్రజలకు ఇబ్బందులు కలిగించే అరాచక శక్తులను అత్యంత కఠినంగా అణచివేస్తామన్నారు. సుపరిపాలన తొలి అడుగు సమావేశంలో సోమవారం ఆయన మాట్లాడుతూ పంచాయతీరాజ్.గ్రామీణాభివృద్ధి దిశలో ఏడాది కాలంలో గణనీయ ప్రగతి సాధించామన్నారు. ఉపాధి పనులు మెరుగుపరుస్తున్నామన్నారు. అడవులు,వన్య ప్రాణులను రక్షించే దిశలో ఎన్నో చర్యలు తీసుకుంటున్నామన్నారు.సాంకేతికంగా రాష్ట్రాన్ని అన్ని దిశలో ముందుకు తీసుకుని వెళ్తున్నామన్నారు.గతంలో అయిదేళ్ళు రాష్ట్రంలో అరాచక పాలన సాగించి,ఎన్నికల్లో 11 సీట్లుకు పరిమితమైన రాజకీయ పక్షాలు ఇంకా పద్ధతులు మార్చుకోవడం లేదన్నారు.రాష్ట్రంలో అత్యంత దారుణంగా బలప్రదర్శనలు,అరాచకాలు చేస్తున్నాయన్నారు.ఎక్కడికక్కడ విధ్వంసం సృష్టించాలనే దుష్ట ఆలోచనతో ఉన్నాయన్నారు. అటువంటి దుర్మార్గాన్ని సాగించమన్నారు.ఒక సమర్ధవంతుడు,ముందు చూపు వున్న నేత చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం ముందుకు వెళ్తుందన్నారు.కేంద్ర సహకారంతో, ప్రజామోదం పొందిన ప్రధాని నరేంద్రమోడీని ఆదర్శంగా తీసుకుని తమ ప్రభుత్వం అభివృది పథంలో దూసుకుని వెళ్తుందన్నారు. గత కొద్ది రోజులుగా చోటు చేసుకుంటున్న పరిస్థితులను గమనించి సహనంతో వ్యవహరిస్తున్నామని విషయాన్ని వివరిస్తున్నాను,.సందర్భం కానప్పటికి శాంతి భద్రతలకు భంగం కలిగించే పరిస్తితులను సృష్టించినా, ఆడపిల్లల జోలికి వచ్చిన తాట తీస్తానని పవన్ కల్యాణ్ ఉద్వేగంతో మాట్లాడారు. రోడ్లపైకి వచ్చి రౌడీయిజం చేస్తే కాళ్ల విరగ్గొట్టి కింద కూర్చో బెడతామని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ బెదిరింపులకు భయపడమని అన్నీ చూశాకే ఇక్కడవరకు వచ్చామని పవన్ వ్యాఖ్యానించారు. సుపరిపాలన అవసరం గుర్తించే ప్రజలు కూటమికి పట్టం కట్టారని పవన్ కల్యాణ్ తేల్చిచెప్పారు. ప్రజల్లో మార్పు తెచ్చి చీకటి నుంచి వెలుగులోకి వచ్చేందుకు పెద్ద యుద్ధమే చేశామని గుర్తు చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడకుండా ఉంటే పరిస్థితులు ఎంత దారుణంగా ఉండేవో ఊహించుకోవచ్చునని పవన్ అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్య హితం కోరుకునే ప్రతీ ఒక్కరూ ఆందోళన చెందేలా గత పాలన సాగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాజానికి మంచి చేసిన వారి పేర్లను ప్రభుత్వ పథకాలకు పెట్టాలని నారా లోకేశ్ తీసుకున్న నిర్ణయం స్ఫూర్తిదాయకమని వివరించారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో కీలక సంస్కరణలు ఏడాది కాలంలో చేపట్టామని వెల్లడించారు. సుపరిపాలన అవసరం గుర్తించే ప్రజలు కూటమికి పట్టం కట్టారని పవన్ కల్యాణ్ తేల్చిచెప్పారు.

## శ్రీరామ్ అరెస్టు

>> ఇంటెలి జెన్స్ యూనిట్ విభాగం పోలీసులు అతనిపై నిఘా వుంచారు. సోమ వారం నాడు అతన్ని అరెస్టు చేసి కొంతమేర డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం శ్రీరాంకు వైద్య పరీక్షలు నిర్వహించగా అతను కొంతకాలంగా డ్రగ్స్ వాడుతున్నట్లు నిర్ధారణ అయ్యింది. ఎఐడీఎంఎ మాజీ నేత ప్రసాద్ నుంచి శ్రీరాం డ్రగ్స్‌ను కొంటున్నట్లు తేలింది. ఈ కేసులో ప్రసాద్‌తో పాటు మరో మధ్యవర్తిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. శ్రీరాం అసలు పేరు శ్రీకాంత్, చిత్తూరు జిల్లా తిరుపతికి చెందిన ఇతను 15 ఏళ్ల క్రితం సినీ రంగంలోకి వచ్చి తన పేరును శ్రీరాంగా మార్చుకున్నాడు.

## సిట్ నోటీసులు

>> ఉన్నట్లు ఆధారాలు వెలుగులోకి తీసుకుని వచ్చింది. ఈ సందర్భంలో నిందితులు ముడుపుల సొమ్మును తొలుతగా హైదరాబాద్‌లో వెంకటేశ్ నాయుడు నివాసానికి చేర్చేవారని సిట్ అభియోగించింది.అక్కడి నుంచి చెవిరెడ్డి బృందం దాదాపు రూ.50 కోట్ల నుంచి రూ.60 కోట్లు వరకూ ఆంధ్ర తరలించింది. మద్యం ముడుపుల సొత్తును ఎలా సేకరించారు? ఎలా రవాణా చేశారు? ఎక్కడికి చేర్చారనే అంశాలన్నీ వెంకటేశ్ నాయుడు, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలకు మాత్రమే తెలుసనని సిట్ ఆరోపణ చేస్తోంది. గత సంవత్సరం మే 9న ఎన్టీఆర్ జిల్లా(ఏపీ సరిహద్దు) గరికపాడు చెక్‌పోస్టు వద్ద లారీలో తరలిస్తూ పట్టుబడ్డ రూ.8.34 కోట్ల నగదు, లిక్కర్ ముడుపుల సొత్తేనని, లారీ పట్టుబడగానే చెవిరెడ్డి అప్పటి గన్‌మన్ గిరి తన ఫోన్లు స్విచాఫ్ చేసేశారని సిట్ తెలిపింది. చెవిరెడ్డి ఆదేశాలతో పారిపోయిన గిరి చెన్నై, బెంగళూరు, పాండిచ్చేరిల్లో తిరిగారని సిట్ పేర్కొంది. ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఓడిపోవడంతో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గన్‌మన్ గిరికి ఫోన్ చేసి ముడుపుల సొమ్ము రవాణా గురించి ఎట్టి పరిస్థితుల్లోనూ నోరు విప్పొద్దని హెచ్చరించారని వివరించింది. సిట్ అధికారులు గిరిని విచారించి వాంగ్మూలం తీసుకున్న తర్వాత చెవిరెడ్డి ప్రెస్‌మీట్లు పెట్టి సిట్ అధికారులను బెదిరిస్తూ కేసు దర్యాప్తునకు ఆటంకం కలిగించినట్లు సిట్ అధికారులు కోర్టుకు రిమాండ్ రిపోర్ట్ సమర్పించారు.



మురుగన్ భక్తులతో కలసి స్కంధ షష్టి కవచ పారాయణం చేస్తున్న పవన్ కల్యాణ్

# నేను నా మతాన్ని ప్రేమిస్తా..తప్పేమిటి?

### లౌకికవాదం ముసుగులో కొందరు హిందూమత ఆచారాలను వెక్కిరిస్తున్నారు

### మురుగ భక్తర్గళ్ మానాడు కార్యక్రమంలో డి.సిఎం పవన్

**విజయవాడ,జూన్23,ప్రభాతవార్తప్రతినిధి:** సజ్జనుడికి వచ్చే కోపం చాలా భయంకరంగా ఉంటుంది. నీతిగా, నిజాయతీగా జీవితాన్ని కొనసాగించే వారిని అమాయకులుగా భావించి దాడి చేస్తే ఫలితాలు తీవ్రంగా ఉంటాయి. ధర్మం కోసం నిలబడే ప్రతి అడగు మనల్ని విజయ తీరాలకు చేరుస్తుంది అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. దేశంలో అత్యధికులు హిందువులే అయినా వారి ధర్మం గురించి వారు మాట్లాడకూడదు. ఆచారం మంటగలిపినా నోరెత్త కూడదు. నమ్మకం మీద వెక్కిరింతలు చేసినా గొంతు ఎత్తకూడదు. భావోద్వేగాలను రెచ్చగొట్టినా ఎదిరించకూడదు అంటే ఎలా అని ప్రశ్నించారు. మధురైలోని అమ్మతిడల్ ప్రాంగణంలో హిందూ మున్నాని సంస్థ నిర్వహించిన మురుగ భక్తర్గళ్ మానాడు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పవన్ కళ్యాణ్ గత రాత్రి పొద్దుపోయిన తరువాత ప్రసంగించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "లౌకికవాదం ముసుగులో కొందరు హిందువుల మత ఆచారాలను వెక్కిరిస్తారు. ఇతర మతాల గురించి మాట్లాడేకంటే, హిందువుల ఆచారాలంటే వారికి ఎనలేని ఏహ్యత. ఈ దేశంలో ఏం జరిగినా హిందువులు నోరెత్తకూడదు అనేలా ప్రసంగాలు ఇస్తారు. దానికే సెక్యూలరిజం అని పేరు పెడతారు. ఇదేమీ తీరు. సెక్యూలరిజం అంటే ప్రత్యేకంగా హిందువులకే సంబంధించినది మాత్రమే కాదు. ఏ మతంలో తప్పు జరిగినా ప్రశించాలి. సూడో సెక్యూలరిస్టులకు మాత్రం కేవలం హిందువులు మాత్రమే కనిపించడం శోచనీయమన్నారు.ధర్మం అంటే దుష్ట శక్తులపై పోరాటం. అందరినీ సమానంగా చూడటమే ధర్మం. ఒక పార్టీ నాయకుడు మురుగ భక్తర్గళ్ మానాడు సభను తమిళనాడులో ఎందుకు చేస్తున్నారు? గుజరాత్ లేదా ఉత్తరప్రదేశ్ లో ఎందుకు చేయట్లేదు అని అడుగుతున్నాడు.? ఇది చాలా ప్రమాదకరమైన వాదన. ఎక్కడ ధర్మం దారి తప్పితే అక్కడే పోరాటం ఉంటుంది. కావాలనే ఉత్తరాదితో పోలుస్తూ సమస్యను పక్కదారి పట్టించడమే కాదు.. ప్రజల్లో విభజనవాదం తీసుకురావాలనే కుట్ర దీనిలో ఉంది. ఇలాంటి విభజన ఆలోచనలు ఉన్నవారు చాలా ప్రమాదం. ఇలాంటి వారు రేపు శివునిపై, అమ్మవారిపై కూడా ప్రశ్నలు వేస్తారు. దేశంలో ఎక్కడ ధర్మం దారి తప్పినా అక్కడ సంఘటితంగా పోరాడటం కచ్చితంగా చేయాల్సిన పని అన్నారు. మీనాక్షి అమ్మవారు కొలువైన పట్టణం మధురై. పార్వతీదేవి స్వరూపం అయిన మీనాక్షి అమ్మవారి ప్రసాదం మధురై. వేదాలకు నెలవైన భూమి మధురై. హిందువుల పవిత్రభూమి మధురై. అలాంటి గొప్ప భూమిలో ధర్మం కోసం నిలబడ్డట్టి, ఆ శివపార్వతుల పుత్రుడు మురుగన్ ఆశీస్సులతో ఈ గొప్ప కార్యక్రమానికి రావడం మరపురాని అనుభూతి అన్నారు.

**స్కంధ షష్టి కవచ పారాయణం చేసిన పవన్**

మధురై మీనాక్షి అమ్మ సాక్షిగా వేల్ మురగ.. వెట్రి మురుగా..శరణం శరణం..అంటూ మధురై అమ్మ తిడల్ ప్రాంగణంలో హిందూ మున్నాని సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మురుగ భక్తర్గళ్ మానాడులో పవన్ కళ్యాణ్ వేల్ వేల్ మురుగ.. వెట్రి వేల్ మురుగ అంటూ నినదించారు. ఆద్యంతం భక్త జన సంద్రం జయ జయధ్వానాల మధ్య ఈ మహా సమ్మేళనం జరిగింది.

## సిఎం చంద్రబాబుకు ప్రొటోకాల్ తెలీదా?

>> విత్‌డ్రా చేసుకుంటామనే అధికారం ఏ ప్రభుత్వానికైనా ఉంటుందా? అది మీకైనా, నాకైనా?జడ్ ప్లస్ సెక్యూరిటీ ఉన్న ఒక మాజీ ముఖ్యమంత్రి ఎక్కడికైనా వెళ్తున్నప్పుడు, ఈ కార్యక్రమంపై తన కార్యాలయం ద్వారా ముందుగానే సమాచారం ఇస్తారు. అలా సమాచారం ఇచ్చిన తర్వాత ఏ ప్రభుత్వ పోలీసులు అయినా జడ్ ప్లస్ సెక్యూరిటీ ప్రొటోకాల్‌ను ఫాలో అయ్యి, ఆమేరకు సెక్యూరిటీని ఆ మాజీ ముఖ్యమంత్రికి కల్పించాలి. ఇది నాకైనా, మీకైనా ఒకటే. ఎవరి ప్రభుత్వం అధికారంలో ఉన్నా పాటించాల్సిన ప్రొటోకాల్.మరి జడ్‌ప్లస్ సెక్యూరిటీతో మాజీ ముఖ్యమంత్రి ఉంటే, తన ప్రోగ్రాంకు సంబంధించి రూట్‌మ్యాప్ ఇచ్చిన తర్వాత, పైలట్ వెహికల్స్, రోప్ పార్టీలు అన్నవి సెక్యూరిటీ ప్రొటోకాల్‌లో భాగమైనప్పుడు, మరి మీ రోప్ పార్టీల, జడ్ ప్లస్ సెక్యూరిటీ ఉన్న మాజీ ముఖ్యమంత్రి ప్రయాణం చేస్తున్న వాహనం చుట్టూ రోప్‌పట్టుకుని, ఎవ్వరూ వాహనంమీద పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉండదా? మనుషుల తాకిడి ఎక్కువ ఉన్న పరిస్థితుల మధ్య అందుకే కదా జడ్‌ప్లస్ కేటగిరీ సెక్యూరిటీతో మాజీ ముఖ్యమంత్రి ప్రయాణంలో, ప్రొటోకాల్‌లో భాగంగా ఈ రోప్ పార్టీని,పైలట్ వాహనాలను పెట్టడానికి కారణం. మరి మీపైలట్ వెహికల్స్, అందులో సెక్యూరిటీ, రోప్‌పార్టీలను జడ్‌ప్లస్ సెక్యూరిటీ ఉన్న మాజీ ముఖ్యమంత్రి వాహనం చుట్టూ, ఇంతమంది ప్రజల తాకిడి ఉన్నప్పుడు, ఎందుకు లేరు. ఒకవేళ ఉండి ఉన్నమాట నిజమే అయితే మరి ఎవరైనా వెహికల్ కింద ఎలా పడగలుగుతారు? మరి ఏది వాస్తవం? మీరు సెక్యూరిటీ ఇవ్వలేదన్నదా, లేక వెహికల్ కింద ఎవరూ పడలేదన్నదా?జడ్ ప్లస్ భద్రత ఉన్న మాజీ ముఖ్యమంత్రికి బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని కూడా గవర్నమెంటే ఇవ్వాలి, గవర్నమెంట్ డ్రైవరే ఆ వాహనాన్నిడ్రైవ్‌కూడా చేయాలి. ఇది ప్రొటోకాల్. నేను సత్తెనపల్లి నియోజకవర్గం రెంటపాళ్ల గ్రామానికి చేరి, తిరిగి వచ్చేటప్పుడు దురదృష్టకర ఘటన జరిగిందని మా పార్టీ నాయకులు నాదృష్టికి తీసుకు వచ్చారు. వెంటనే ప్రత్తిపాడు మా పార్టీ ఇన్‌ఛార్జి బాలసాని కిరణ్, తర్వాత మాజీ మంత్రి అంబటి రాంబాబు సహా అప్పటికే మా పార్టీ నాయకులు ఆస్పత్రికి చేరుకున్నారని మా వాళ్లు చెప్పారు. వెంటనే నేను స్పందించి మరుసటి రోజుకూడా ఆ కుటుంబం దగ్గరకు వెళ్లాలని, కష్టంలో ఉన్న ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని, రూ.10లక్షల ఆర్థిక సహాయం చేయాలని ఆదేశాలు కూడా ఇచ్చాను. ఒక మనిషిని కోల్పోయిన కుటుంబంపట్ల చేతనైనంత మేర మా బాధ్యతను మేం నిర్వర్తించాం. అందులోనూ మరణించిన ఆ వ్యక్తి మా మనిషి, మమ్మల్ని అభిమానించే వ్యక్తి అయినప్పుడు ఆ బాధ్యత మరింత రెట్టింపు అవుతుంది. ఇదే పర్యటనలో గుండెపోటు కారణంగా ప్రాణాలు కోల్పోయిన మరో అభిమాని విషయంలోనూ ఇదే రీతిలో స్పందించాం. అయినా మా మీద విషప్రచారాలు చేస్తున్నారు. మానవత్వం గురించి, నైతికత గురించి మీరు పాఠాలు చెప్పడమే ఆశ్చర్యం?అయినా నేను చంద్రబాబుగారిని ప్రశ్నిస్తున్నా, మీ పర్యటనల సమయంలో, మీ మీటింగుల్లో చనిపోయిన వారి విషయంలో మీరు ఏం చేశారు? ఎంత చేశారు? ఎంత మేర చేశారు? మీరా మానవత్వం గురించి, నైతికత గురించి మాట్లాడేది? ఇప్పటికైనా మారండి! అంటూ జగన్ ట్వీట్‌లో పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 24-06-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
చతుర్దశి రా.7.01
రోహిణి మ.12.55
వర్జ్యం సా.6.00-7.27
దు.ఉ.8.14-9.06, 2)రా.11.58-12.50
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** ప్రముఖులతో ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తారు. వృత్తి-వ్యాపారాలు విస్తరిస్తారు.

**వృషభం :** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించుకుంటారు. మానసిక ప్రశాంతత పొందుతారు.

**మిథునం:** అనుకోని అతిథుల ద్వారా ముఖ్య విషయాలు తెలుసుకుంటారు. వస్తు సేకరణ.

**కర్కాటకం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ప్రయాణాలు.

**సింహం:** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. భూ వివాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**కన్య :** ఇంటాబయటా ప్రోత్సాహం లభిస్తుంది. సంతాన సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు.

**తుల :** మిత్రులతో అకారణంగా విరోధాలు ఏర్పడతాయి. దీర్ఘకాలిక సమస్యలు వచ్చి మీదపడతాయి.

**వృశ్చికం:** చేపట్టిన పనులు మందకొడిగా సాగుతాయి. శ్రమపడ్డా ఫలితం కనిపించదు.

**ధనుస్సు:** కుటుంబ సభ్యులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. నూతన వస్తుకొనుగోలు.

**మకరం:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. శ్రమకోర్చి పనులు పూర్తిచేస్తారు.


**కుంభం:** భాగస్వామ్య వ్యాపారాలు ప్రారంభిస్తారు. ప్రముఖులనుండి ఆహ్వానాలు అందుతాయి.

**మీనం :** సంతానంనకు నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు. సోదరుల కలయిక.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కమిషనర్ జయరాం అవినీతిపై ఎసిబి విచారణ

**సాలూరు (విజయనగరం జిల్లా), జూన్ 23 ప్రభాతవార్త :** ఏసీబీ అధికారుల దాడులతో ఒక్కసారిగా పురపాలక సంఘం కార్యాలయం ఉద్యోగులు ఏం జరుగుతుందో తెలియక సోమవారం ఉదయం హడలెత్తిపోయారు. మున్సిపల్ కమిషనర్ సీపాన జయరాంకు ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని ఫిర్యాదు రావడంతో ఏసీబీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎంవిఎస్ నాగరాజు ఆధ్వర్యంలో అధికారులు మున్సిపల్ ఆఫీసులో తనిఖీలు చేపట్టారు. ఇదిలా ఉండగా జయరాం ఈనెల 13వ తేదీన కమిషనర్‌గా ఇక్కడ బాధ్యతలు తీసుకున్నారు. ఇదివరకు పనిచేసిన నందిగాం, విశాఖపట్నం అలాగే శ్రీకాకుళంలో ఏకకాలంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించినట్లు సమాచారం. అందులో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో తనిఖీలు చేపట్టిన



అనంతరం ఏసీబీ అధికారి నాగ రాజు స్థానిక మీడియాతో మాట్లాడుతూ మాకు అందిన ఫిర్యాదు మేరకు ఇక్కడ తనిఖీలు నిర్వహిం చామన్నారు.అలాగే ప్రస్తుతం విచారణ జరుగుతుందని క్లారిటీ వచ్చిన తర్వాత మిగతా వివరాలు తెలియజేస్తామన్నారు. ఈ సోదాలలో ఏసీబీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

3rd page vja.qxd:24-06Pg3exHMNWJQETVRS.qxd 01/01/01 9:53 AM Page 1



# జగన్‌కు రాజకీయ లబ్ధి తప్ప మనుషుల ప్రాణాలంటే లెక్క లేదా ! : హోంమంత్రి అనిత



**విజయవాడ,జూన్ 23,ప్రభాతవార్తప్రతినిధి:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కావాలనే విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ధ్వజమెత్తారు. జగన్ వాహనం కింద ఓ వ్యక్తి పడిన ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. దయ, జాలి లేకుండా అతడ్ని ముళ్ల పొదల్లో పడేశారని హోంమంత్రి అనిత ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం సమాచార సమావేశ ప్రాంగణంలో హోంమంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. జగన్‌కు సత్తెనపల్లి పర్యటన సందర్భంగా జడ్‌ప్లస్ సెక్యూరిటీ కల్పించామని స్పష్టం చేశారు. పరామర్శకు వెళ్తూ జగన్ రోడ్‌షో చేశారని ధ్వజమెత్తారు. ఉదయం పదిన్నరకు తాడేపల్లి నుంచి బయల్దేరిన జగన్.. సాయంత్రం 4 గంటలకు రెంటపాళ్ల చేరుకున్నారని తెలిపారు. జగన్ కావాలనే బలప్రదర్శన చేసుకుంటూ వెళ్లారని చెప్పుకొచ్చారు.. సింగయ్యను సమయానికి ఆస్పత్రికి తరలిస్తే బతికేవారని హోంమంత్రి అనిత అన్నారు. దళితుడు జగన్ కారు టైర్ కింద నలిగిపోయినా పట్టించుకోలేదని మండిపడ్డారు. జగన్‌కు రాజకీయ లబ్ధి తప్పించి మనుషుల ప్రాణాలంటే లెక్క లేదా అని ప్రశ్నించారు. జగన్ పర్యటనలో ఇద్దరు చనిపోయినా పర్యటన కొనసాగించారని ఫైర్ అయ్యారు. బెట్టింగ్‌లో అప్పులపాలై చనిపోయిన వ్యక్తికి విగ్రహం పెట్టించారని చెప్పుకొచ్చారు. తన పర్యటనలో ఇద్దరు చనిపోయినా జగన్ రెడ్డి ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. జగన్‌కు ఇంకా సీఎం కుర్చీలో కూర్చోవాలనే దురాశ ఉందని చెప్పారు. జగన్ వాహనం కిందపడే సింగయ్య నలిగిపోయినట్లు వీడియో ఉందని అన్నారు. సింగయ్య మృతిని వైసీపీ నేతలు నిస్సిగ్గుగా సమర్థిస్తున్నారని.. చనిపోయింది తమ పార్టీ కార్యకర్తేగా అని కొంతమంది నేతలు అంటున్నారని తెలిపారు. జగన్ రాజకీయ ముసుగులో ఉన్న నేరస్థుడని ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చిన బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో జగన్ ఎందుకు వెళ్లట్లేదని ప్రశ్నించారు. జగన్ కావాలనే విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ధ్వజమెత్తారు హోంమంత్రి అనిత.నాయకులు అనే వారు ఎంతో బాధ్యతగా ఉండాలి. పరిస్థితులు జగన్ వచ్చాక ఇంతగా దిగజారిపోయాయా అనిపిస్తోంది. హింసను చేస్తూ దాన్ని జగన్ సమర్థించుకుంటున్నారు. పొదిలిలో వైసీపీ అరాచకం చూశాం... ఆ వెంటనే రెంటపల్లె వెళ్తాం అన్నారు. వెంటనే మేము నోటీస్ ఇచ్చాం. ఇంతమందితోనే వెళ్లాలని చెప్పాం. పరామర్శకు వెళ్లే వ్యక్తి రోడ్ షో చేశారు. జగన్ నిర్లక్ష్యం కారణంగా సింగయ్య, రెడ్డి అనే వాళ్లు చనిపోయారు. అప్పటికీ కూడా ఇంకా సమర్థించుకోవడం దారుణం. ఆ వీడియో మార్ఫింగ్ అని కూడా ఫ్యాన్ పార్టీ నేతలు అంటున్నారు. ఇంత దారుణమా. మంత్రి నారా లోకేష్ పరామర్శకు వెళ్తే ఫొటో కూడా ఇవ్వరు... అది ఆయన రాజకీయ పరిణతి. మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న జగన్‌కి బాధ్యత లేదా. వైసీపీ కార్యకర్త పేరుతో ఒక చేత్తో గొడ్డలి.. మరో చేత్తో వైసీపీ జెండా పట్టుకుంటారు.

కార్యకర్త ప్రదర్శించిన ప్లకార్డులు సినిమా డైలాగ్‌లు తప్పేముందని జగన్ సమర్థిస్తారా. సినిమాలో చెప్పిన డైలాగ్‌లు బయట నిజం చేస్తాం అంటే ఎలా. పరామర్శకు వెళ్లే వ్యక్తికి 7గంటల పాటు రోడ్ షో అవసరమా? పరామర్శను బలప్రదర్శనగా మార్చుకుంటారా? జగన్, అతని మనుషులు రాజకీయాలను దిగజారుస్తున్నారు.

# బాగా చదువుకున్నవారు రాజకీయాల్లోకి రావాలి

- మనల్ని రక్షించే సైనికులకు సెల్యూట్ చేయాలి
- మెరుగైన విద్యను అందించాలనే లక్ష్యంతో సైనిక్ స్కూల్‌ను ఏర్పాటుచేయడం ఆనందంగా ఉంది
- ఇంకొల్లులో డాక్టర్ డివిఆర్ సైనిక్ స్కూల్‌ను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి లోకేష్




సోమవారం బాపట్ల జిల్లా ఇంకొల్లులో డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్‌ను ప్రారంభించిన అనంతరం ప్రసంగిస్తున్న మంత్రి లోకేష్. చిత్రంలో దగ్గుబాటి వెంకటేశ్వరరావు, పురందేశ్వరి తదితరులు

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జూన్ 23:** బాగా చదువుకున్నవారు రాజకీయాల్లోకి రావాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. సోమవారం బాపట్ల జిల్లా ఇంకొల్లు గంగవరం రోడ్డులో మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నెలకొల్పిన డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్‌ను మంత్రి లోకేష్ ప్రారంభించారు. తొలుత సైనిక్ స్కూల్ ప్రధాన భవనంతో పాటు కంప్యూటర్, సైన్స్ ల్యాబ్, బాలబాలికల వసతి సముదాయం, క్యాంటీన్, మెస్ భవనాలను డీవీఆర్ సైనిక్ స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ హితేష్ చెంచురామ్ తో కలిసి మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన దగ్గుబాటి చెంచురామయ్య, దగ్గుబాటి నీలమోహన్ విగ్రహాలను మంత్రి ఆవిష్కరించారు. గురువులను దేవుడితో సమానంగా గౌరవించాలన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ, 'గురుబ్రహ్మ, గురువిష్ణు, గురుదేవో, మహేశ్వరహః' అంటారని, పుట్టిన దగ్గర నుంచి చనిపోయే వరకు మన జీవితంలో గురువులు కీలకపాత్ర వహిస్తారన్నారు. తాను పదో తరగతి వరకు భారతీయ విద్యాభవన్ లో చదివానని, నాడు ఉన్న మా ఉపాధ్యాయులు, ఇంటర్ లిటిల్ ఫ్లవర్ లో చదివినప్పుడు ఆనాడు ఉన్న అధ్యాపకులు ,మా గురువుగా ఉన్న ప్రొఫెసర్ రాజ్ రెడ్డి ఇప్పుడు కూడా నా జీవిత ప్రయాణంలో ఎంతోమంది గురువులు నాకు సలహాలు, సూచనలు ఇస్తుంటారని తెలిపారు. అందుకే గురువులను దేవుడితో సమానంగా గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉంటుందన్నారు. అందరం తల్లులను గౌరవించాలి, ఇల్లు దాటే ముందు వారి ఆశీర్వాదం తీసుకోవాలన్నారు.మన జీవితంలో అన్ కండి షనల్‌గా మనల్ని ప్రేమించేది మన తల్లి అని పేర్కొన్నారు. నేడు డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు సుందర్ పిచాయ్ గురించి చెప్పారని, నేను నిజంగానే ఆశ్చర్యపోయానని అని మంత్రి లోకేష్ వ్యాఖ్యానించారు. సుందర్ పిచాయ్ కోసం ఆయన తల్లి ఎన్నో త్యాగాలు చేశారని, తల్లుల త్యాగల వల్ల మనం చదువుకోగలుగుతున్నామని అన్నారు. తల్లుల త్యాగాల వల్ల మనం ఈ రోజు ఈ స్థాయికి వస్తున్నామని, అందుకే మనం తల్లులను గౌరవించాలన్నారు. పేదరికం నుంచి బయటకు రావాలంటే అద్భుతమైన విద్యను అందించాలని పేర్కొన్నారు. ఇవాళ తనకు చాలా ఆనందంగా ఉందని, డాక్టర్ వెంకటేశ్వరరావు నాయకత్వంలో ఇవాళ ఈ సైనిక్ స్కూల్ ను ఏర్పాటుచేసి మారుమూల ప్రాంతానికి ఏకంగా ఒక సైనిక్ స్కూల్‌ను తీసుకురావడం జరిగిందన్నారు.తాను బలంగా నమ్మేది పేదరికం నుంచి బయటకు రావాలంటే అద్భుతమైన విద్యను అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యతోనే మన జీవితాల్లో అద్భుతమైన మార్పులు వస్తాయని పేర్కొన్నారు. నాడు విజనరీ వ్యక్తి దగ్గుబాటి వెంకటేశ్వరరావు తండ్రి దగ్గుబాటి చెంచురామయ్య విద్య శక్తి ఏంటో తెలుసుకుని 1980ల్లోనే అద్భుతమైన విద్యాసంస్థలను ఏర్పాటుచేశారన్నారు. ఇంటర్, డిగ్రీ, పీజీ కాలేజీలను ఏర్పాటుచేసి నిరుపేద కుటుంబాల పిల్లలకు ఆనాడు నాణ్యమైన విద్యను అందించడం జరిగిందని తెలిపారు. ఈ రోజు ఆయన వారసత్వాన్ని కొనసాగించేందుకు పెదనాన్న దగ్గుబాటి వెంకటేశ్వరరావు, పెద్దమ్మ దగ్గుబాటి పురందేశ్వరి , తమ్ముడు హితేష్, చెల్లి నివేదిత పేరిట అద్భుతమైన స్కూల్స్ ను ఏర్పాటుచేశారన్నారు.

## నలుగురు ఎర్రచందనం దొంగలు అరెస్ట్

### కారు సహా 15 దుంగలు సీజ్

**చంద్రగిరి, జూన్ 23 ప్రభాతవార్త:** శ్రీవారిమెట్టు మార్గంలో అక్రమంగా ఎర్రచందనం తరలిస్తున్న నలుగురు ఎర్రదొంగలను సోమవారం టాస్క్‌ఫోర్స్ బలగాలు అరెస్ట్ చేశారు. టాస్క్‌ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బరాయుడు కార్యాచరణలో భాగంగా టాస్క్‌ఫోర్స్ ఎస్పీ పి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిఎస్పీ జె.బాలిరెడ్డి పర్యవేక్షణలో ఆర్ఐ సాయి గిరిధర్‌కు చెందిన ఆర్ఎస్ఐ సి.వినోద్‌కుమార్ టీమ్ ఆదివారం రాత్రి శ్రీవారిమెట్టు మార్గంలో వాహనాలు తనిఖీలు చేపట్టారు. సోమవారం వేకువజామున ఒక కారులో ఎర్రచందనం అక్రమంగా తరలిస్తూ పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేసినట్లు తెలిపారు.

దీంతో అప్రమత్తమైన టాస్క్‌ఫోర్స్ బలగాలు చుట్టుముట్టి కారును నిలువరించి నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. నిందితుల నుండి కారుతో సహా 15 ఎర్రచందనం దుంగలను సీజ్ చేశారు. సిఐ సురేష్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ప్రత్యేక హోదాను పుణ్యక్షేత్రం తిరుపతిలో ప్రకటించారు - అమలుకు ఎందుకు నిలదీయరు?

### కాంగ్రెస్ పార్టీ సమావేశంలో షర్మిలారెడ్డి



**శ్రీకాళహస్తి,జూన్ 23 ప్రభాతవార్త** 'ఎన్నికల ముందు నాటి నేటి ప్రధానమంత్రి నరేంద్రమోడీ కలియుగ దైవం సన్నిధిలో నిర్వహించిన బహిరంగ సభలో 'ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పిస్తామని' ప్రకటించారని 11 ఏళ్ళు దాటిని ఎందుకు ఆచరణకు ప్రకటించలేదని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి ప్రశ్నించారు. శ్రీకాళహస్తిలో సోమవారం తిరుపతిజిల్లా కాంగ్రెస్‌పార్టీ సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు ప్రజల పక్షాన పోరాడేది, ప్రజల పక్షాన నిలిచేది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని వివరించారు. పార్టీని బలోపేతం చేసుకోవటానికి వివిధ ప్రాంతాల్లో నాయకులు,కార్యకర్తల మధ్య సమన్వయం చేయటానికి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్నానని ఆమె వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అయ్యిందని అయితే ఇటు ముఖ్యమంత్రి, అటు ఉప ముఖ్యమంత్రి కేంద్రంలో బిజెపికి దాసోహం అంటూ మోదీ భజనకే పరిమితమయ్యారన్నారు.పార్టీని బలోపేతం చేసుకోవటం ఎలా అని కార్యకర్తల అభిప్రాయాల సేకరణకు వచ్చానని వివరించారు.రాష్ట్రంలో రాజకీయ పరిస్థితి దారుణంగా ఉందన్నారు. రాష్ట్రంలో పోలీసుల తీరు అగమ్యగోచంగా మారిందన్నారు. ఇటీవల జరిగిన కొన్ని సంఘటలనకు సంబందించి షర్మిలారెడ్డి మాట్లాడుతూ పోలీసులు తాము ప్రజా సమస్యలపై దీక్ష చేస్తే భగ్నం చేస్తారు. ఆందోళన అంటే హౌస్ అరెస్టు చేస్తారు.కానీ మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి బలప్రదర్శనకు అనుమతిస్తారు.ఆయన జనంపై కారు నడిపితే పట్టంచుకోరు, అధికారంలో ఉన్నపుడు పరదాల మాటున జనానికి కనబడని జగన్మోహన్‌రెడ్డి నేడు అధికారం కొల్పోయి జనసమీకరణ,బలప్రదర్శనలకు పాల్పడుతుంటే ఎందుకు ప్రభుత్వం అనుమతిస్తుందని షర్మిలా రెడ్డి ప్రశ్నించారు. ఈ అంశాలపై ప్రభుత్వాని నిలదీయాల్సి ఉందన్నారు. ఇలాంటి సభలకు ప్రభుత్వం అనుమతించరాదన్నారు. గత కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రాభవం కొల్పోయింది. దానిని మళ్ళీ పూర్వ వైభవం తీసుకురావటానికి కృషి చేస్తున్నామన్నారు.

# శిక్షణ కార్యక్రమాల ద్వారా యువతకు ఉద్యోగాలు

### 20 సూత్రాల కార్యక్రమం చైర్మన్ లంకా దినకర్

**సచివాలయం,జూన్23,ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు తగిన శిక్షణా కార్యక్రమాలు నిర్వహణ ద్వారా వివిధ రంగాల్లో పెద్దఎత్తున ఉపాధి అవకాశాలను కల్పించేందుకు పరిశ్రమలు, ఎంఎస్ఎంఇ,సీడాప్ సంస్థలు సమన్వయంతో పని చేయనున్నాయి.సోమవారం రాష్ట సచివాలయంలో 20 సూత్రాల కార్యక్రమం చైర్మన్ లంకా దినకర్,ఎంఎస్ఎంఇ చైర్మన్ శివ శంకర్,సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డిలు సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా 20 సూత్రాల కార్యక్రమం చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిందని ఏడాది కాలంలో రాష్ట్రానికి 9లక్షల 30 వేల కోట్ల రూ.ల విలువైన పెట్టుబడులు వచ్చాయని గుర్తు చేశారు.ఐదేళ్ళలో 20 లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనే లక్ష్యంగా ఈప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా చిన్న,మధ్యతరహా పరిశ్రమలు,ఎంఎస్ఇల ప్రోత్సాహానికి పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటోందని దానిలో భాగంగానే ఈజ్ ఆఫ్ డూయింగ్ నుంచి స్పీడ్ ఆఫ్ బిజినెస్ వైపు అడుగులు పడుతున్నాయన్నారు.ఇప్పటి వరకూ ఉద్యోగాల కల్పనకు కృషి చేయాల్సిన ఆయా విభాగాల మధ్య సరైన సమన్వయం,సమాచార లోపం కొరవడిందని ఆలోపాన్ని సరిదిద్దేందుకు ఇకపై పరిశ్రమలు,ఎంఎస్ఎంఇ,సీడాప్ వంటి విభాగాలు సమచారాన్ని పరస్పరం పంచుకోవడం తోపాటు సమన్వయంతో పని చేసేందుకు ముందుకు వచ్చాయని అన్నారు.ఇందుకు సంబంధించి ఎంఎస్ఎంఇ,సీడాప్,ప్రణాళికా విభాగాల అధికారులతో సచివాలయంలో ఆయా సంస్థల చైర్మన్ లు,అధికారులతో సమీక్షించామని చెప్పారు. ఈసమావేశంలో ముఖ్యంగా వెనుకబడిన జిల్లాల్లో యువతకు ఉపాధి శిక్షణ ద్వారా ఏవిధంగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే దానిపై ముగ్గురు చైర్మన్ లు చర్చించామని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 8 లక్షలకు పైగా ఎంఎస్ఎంఇలు ఉన్నాయని తెలిపారు. దేశ జిడిపిలో 30 శాతం మరియు ఎగుమతులలో 40 శాతం వాటా ఎం ఎస్ ఎం ఈ ద్వారా సమకూరుతుందని చైర్మన్ లంకా దినకర్ పేర్కొన్నారు. వికసిత్ భారత్ లో భాగంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్య సాధనలో సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమలు కీలకపాత్ర పోషించనున్నాయని స్పష్టం చేశారు.అందుకే ఎంఎస్ఎంఇలను పునర్ వ్యవస్థీకరించడంతో పాటు మరింత పటిష్టీకరించాల్సిన ఆవశ్యకత ఉందని దీనిపై ముఖ్యమంత్రి వర్యులకు ఒక నివేదికను సమర్పించనున్నట్టు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పియం విశ్వకర్మ,పియం ఇజిపి కార్యక్రమాల్లో 18 రకాల పథకాలు అమలు చేస్తున్నారని వాటిని రాష్ట్రానికి తీసుకురావడం ద్వారా నిరుద్యోగ యువతకు ఏవిధంగా మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పించాలనే దానిపై కూడా విస్తృతంగా చర్చించినట్టు పేర్కొన్నారు.విజయవాడ,విశాఖపట్నం నగరాల్లోని పలు వర్తక సంఘాల అభిప్రాయాలను కూడా తీసుకున్నామని ఆవిషయాలను కూడా సియం దృష్టికి తీసుకువెళ్ళ నున్నామని చైర్మన్ లంకా దినకర్ పేర్కొన్నారు.

## అనారోగ్యంతో నీరసపడిన వల్లభనేని వంశీ

**విజయవాడ,జూన్ 21,ప్రభాతవార్త ప్రతినిధి:** గన్నవరం మాజీ ఎంఎల్ఏ వైకాంగ్రెస్‌పార్టీ నేత వల్లభనేని వంశీ గత నాలుగు రోజులుగా కొత్త ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నాలుగురోజుల కితం ఆయన్ను జిల్లా జైలు అధికారులు ఇక్కడికి తీసుకువచ్చారు. శనివారం నాటికి వంశీ ఆరోగ్యం కుదటపడినా మళ్ళీ విరేచనాలవడంతో నీరసంగా ఉన్నారు. పోలీసు ఎస్కార్ట్ నడుమ ఆస్పత్రిలో ఆయనకు చికిత్స అందిస్తున్నారు.

వంశీ ప్రస్తుతం కొంత కుదుటపడినట్లు వైద్యవర్గాల సమాచారం.ఈ క్రమంలో వంశీని వైద్యబృందం పర్యవేక్షించి సోమవారం సాయంత్రానికి డిశ్చార్జి చేసే అవకాశం ఉందని పోలీసులకు సమాచారం ఇచ్చింది.

## శ్రీశైలంలో తుపాకీ బుల్లెట్ల కలకలం

**శ్రీశైలంప్రాజెక్టు,జూన్23,ప్రభాతవార్త** నంద్యాల జిల్లా శ్రీశైలం నియేజకవర్గం శ్రీశైలం మండలం శ్రీశైల మహాపుణ్యక్షేత్రంలో సోమవారంనాడు తుపాకీ బుల్లెట్లు కలకలం రెపాయి.క్షేత్రంలో వాసవీ త్రం రోడ్డు డివైడర్‌పై గుర్తు తెలియని వ్యక్తులు కవర్లో వదిలివెళ్లారు.ఈ విషయంను పారిశుద్య కార్మికులు గమనించడంతో విషయం బయటకు తెలిసింది.పోలిసులకు సమాచారం తెలియడంతో వెంటనే ఒకటవ పట్టణ పోలిసుల అక్కడికి హుటాహుటిన చేరుకోని పరిశీలించారు. లభ్యమైన వాటిలో 9పెద్ద సైజు బుల్లేట్స్,4చిన్న సైజు బులేట్స్ దోరికాయి.అదే విధంగా అక్కడ ఒక ఎర్రటి గుడ్డ,నాలుగు వంకయ బాంబులు,ఎస్ఎల్ఆర్ తుపాకీ కవరు కూడా ఉన్నాయి.వీటిని అన్నింటిని ఒకటపట్టణ పోలిసులు స్వాదీనం చేసుకున్నారు.ఈ విషయంపై టుటౌన్ సిఐ చంద్రబాబునాయుడు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయడం జరుగుతుంది. లభ్యమైన వాటిని జిల్లా ఉన్నాతాదికారులకు సమాచారం అందిచండం జరుగుతుంది. శ్రీశైలక్షేత్రంలో ప్రమాదకరమైన వంటివి లభ్యం కావడంతో స్థానికులు ఉల్లికిపడినంతపనైంది.

## 12 పెళ్లిళ్లు చేసుకున్న నిత్య పెళ్లి కూతురిపై పోలీసులకు ఫిర్యాదు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 23( ప్రభాతవార్త ):** 12 పెళ్లిళ్లు చేసుకున్న నిత్య పెళ్లి కూతురిపై అంబేద్కర్ కోనసీమజిల్లా ఎస్పీ కృష్ణారావుకు సోమవారం బాధితులు ఫిర్యాదు చేశారు. రామచంద్రపురం గ్రామానికి చెందిన బేతి వీర దుర్గ నీలిమ, ఆమె తల్లి బేతి వీరలక్ష్మి త్ర, రామకృష్ణ, కళ్యాణ్ లు ఆర్థిక స్థిరత్వం కలిగి విడాకులు తీసుకున్న పురుషులను టార్గెట్ గా చేసుకుని మోసం చేస్తున్నారు. సెక్షన్ 498 కేసులు ఎదుర్కొంటున్న పురుషులు వీరు చేసిన మోసాలకు బలవుతున్నారు. విడాకులు తీసుకుని డిప్రెషన్ లో ఉన్న పురుషులకు మాయ మాటలు చెప్పి వివాహం వరకు తీసుకువెళతారు. ఈ లోపు వారి నుండి అందినకాడికి డబ్బును దోచుకుంటారు. బాధితులు తిరగబడితే తప్పుడు కేసులు పెట్టి వేధించే వారన్నారు. ఈ విధంగా రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన 12 మంది పురుషులను మోసం చేసి లక్షల్లో డబ్బులు వసూలు చేసుకుని పరార య్యారు. ఇటీవల నిత్య పెళ్ళి కూతురు దుర్గా నీలిమపై కేసు లు నమోదు కావడంతో బాధితులు వస్తున్నారు.

## మోటార్ సైకిల్‌ను ఢీకొన్న వ్యాన్ - యువకుడు మృతి

**కోవూరు (నెల్లూరు), జూన్ 23, ప్రభాతవార్త :** కోవూరు మండలం జమ్మిపాలెం వద్ద ఆదివారం అర్ధరాత్రి నెల్లూరు వైపు నుంచి జమ్మిపాలెంకు వస్తున్న మోటార్ సైకిల్‌ను.. జమ్మిపాలెం నుంచి వస్తున్న మినీ వ్యాన్ వేగంగా ఢీకొంది. ఈ సంఘటనలో నెల్లూరులోని ఓ ప్రైవేట్ వస్త్ర దుకాణంలో పనిచేస్తున్న ఎం. సుధీర్‌కుమార్ (35) తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతిచెందారు. ఐదు నిమిషాలైతే సుధీర్‌కుమార్ ఇంటికి వెళ్లేవారు. కేవలం ఈ మినీ వ్యాన్ అతి వేగంగా రావడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందని ప్రత్యేక సాక్షులు తెలిపారు.

# రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైఎస్సార్సీ అధికారంలోకి వస్తుంది : సజ్జల రామకృష్ణారెడ్డి



వైకాంగ్రెస్‌పార్టీ పంచాయతీరాజ్ విభాగ సమావేశంలో ప్రసంగిస్తున్న సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ, జూన్23, ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినప్పటికి వైఎస్సార్‌సీపీనే అధికారంలోకి వస్తుం దని ఆ పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నా రు. వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా, అసెంబ్లీ విభాగ అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులు సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పార్టీ పంచాయతీరాజ్ విభాగం చేపట్టాల్సిన కార్యాచరణపై సజ్జల మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి లో క్రియాశీలక విభాగంలో ఉన్న మీ అందరి పాత్ర చాలా కీలకమైంది, గతంలో మనకు అసెంబ్లీ ఎన్నికలకు మించి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు పట్టం కట్టారు, అందరూ సమిష్టిగా పనిచేయడం వల్ల అరుదైన విజయం సాధించాం, పంచాయతీరాజ్ విభాగంను బలోపేతం చేయాలని జగన్‌చెప్పారు, మీ విభాగం బలోపేతం అయినప్పుడే మనకు స్థానిక సంస్థల్లో బలంగా ఉండగలుగుతాం, ప్రజలకు, పార్టీకి ఉపయోగపడేలా మీ నాయకత్వం పటిష్టం కావాలి. ఇందులో భాగంగానే ఈ సమావేశాలు నిర్వహిస్తున్నాం. పంచాయతీరాజ్ చట్టాన్ని బలోపేతం చేసేందుకు మీరంతా చొరవ తీసుకోవాలి. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే గ్రాస్ రూట్ లెవల్‌లో బలంగా ఉండాలి.కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు, కక్షసాధింపు చర్యలు, వేధింపులు, రెడ్‌బుక్ రాజ్యాంగం ఇలా ఎన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టినా ఏపీలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైఎస్సార్సీపీ రికార్డు మెజార్టీలతో గెలుస్తుంది, ప్రజల్లో, పార్టీ క్యాడర్ లో ఇదే చర్చ జరుగుతోంది. చంద్రబాబు సంక్షేమ పథకాలు అమలుచేయడం లేదు, లా అండ్ ఆర్డర్ పూర్తిగా నాశనం అయింది, సామాన్యులు కూడా బలవుతున్నారు, గవర్నెన్స్ పూర్తిగా భ్రష్టుపట్టింది, మళ్ళీ గెలవలేమన్న భయంతో కూటమి నేతలు ఎవరి స్థాయిలో వారు అడ్డంగా దోచుకుంటున్నారు, ఈ ఏడాదిలో 1.67 లక్షల కోట్ల అప్పులు చేసింది కూటమి ప్రభుత్వం, అమరావతిలో 40 వేల ఎకరాలు చాలవన్నట్లు మరో 40 వేల ఎకరాల భూములు లాక్కునే ప్రయత్నం జరుగుతోంది. మొబిలైజేషన్ అడ్వాన్స్ పేరుతో దోపిడీ నేరుగా పదిశాతం కమిషన్ తీసుకుంటున్నారు,

వేలకోట్లు దోచుకోవడం లక్ష్యంగా ప్రజల ఆకాంక్షలు, కోరికలతో సంబంధం లేకుండా పాలన సాగుతోంది, కూటమి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీల అమలుపై ప్రజలే నిలదీసేలా మన కార్యాచరణ ఉండాలి, అందుకు ప్రజలను అప్రమత్తం చేద్దాం.

## యుపిఎస్ పెన్షన్ ఆప్షన్ల గడువు సెప్టెంబరు వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, జూన్ 23,ప్రభాతవార్త** కేంద్రప్రభుత్వం కొత్తగా అమలు చేయబోతున్న ఏకీకృత పెన్షన్ పథకం (యూపిఎస్)లో చేరాలనుకునే రైల్వే సిబ్బంది తమ ఆప్షన్స్ ఫారాలను సెప్టెంబరు 30లోగా తాము పనిచేస్తున్న కార్యాలయాల్లో అందచేయాలని రైల్వే వర్గాలు తెలిపాయి. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలలో పనిచేస్తున్న 23లక్షల మంది సిబ్బంది వారు పొందే వేతనంలో యాభై శాతం పెన్షన్‌గా పొందే కేంద్రప్రభుత్వ ఏకీకృత పెన్షన్ (యనిఇఫైడ్ పెన్షన్ పథకం) పథకాన్ని అమలు చేసే క్రమంలో ఈ నెల 30లోగా తమ ఆప్షన్స్ ఫారాలను ఇవ్వాలని ఆదేశించిన విషయం తెలిసిందే.


ప్రకటన నం. ISRO: ICRB: 03(CEPO): 2025 తేది 24.06.2025

అంతరిక్ష విభాగము, భారత ప్రభుత్వం
భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ [ISRO]
ISRO కేంద్రీకృత ఉద్యోగ భర్తీ బోర్డ్ [ICRB]
సివిల్, ఎలక్ట్రికల్, రిఫ్రిజిరేషన్ & AC/మరియు ఆర్కిటెక్చర్‌లో సైంటిస్ట్ /ఇంజనీర్ 'SC'ల భర్తీ

DOS క్రింద, దిగువ వివరించిన విధంగా ప్రతిభ గల గ్రాడ్యుయేట్‌ల నుండి క్రింది ఖాళీ స్థానాలకు ISRO వ్యవస్థీకృత కేంద్రాల వద్ద పే మేట్రిక్స్ యొక్క లెవెల్ 10లో (గ్రూప్-'A' గెజిటెడ్ ఉద్యోగాలు) 'SC' ఇంజనీర్/సైంటిస్ట్ యొక్క ఖాళీలు మరియు స్వతంత్ర సంస్థ (PRL)లో పే మేట్రిక్స్ యొక్క లెవెల్ 10లో (గ్రూప్-'A' నాన్-గెజిటెడ్ ఉద్యోగాలు) 'SC' సైంటిస్/ఇంజనీర్ ఖాళీల భర్తీ నిమిత్తం ఆన్‌లైన్ దరఖాస్తులు కోరబడుతున్నవి.

| ఉద్యోగం కోడ్ నం. | ఉద్యోగం యొక్క పేరు | మొత్తం ఖాళీల సంఖ్య |
|---|---|---|
| BE004 | సైంటిస్ట్/ఇంజనీర్ 'SC' (సివిల్) | 18 (PwBD-01) |
| BE005 | సైంటిస్ట్/ఇంజనీర్ 'SC' (ఎలక్ట్రికల్) | 10 |
| BE006 | సైంటిస్ట్/ఇంజనీర్ 'SC' (రిఫ్రిజిరేషన్ & ఎయిర్ కండిషనింగ్) | 09 (PwBD-01) |
| BE007 | సైంటిస్ట్/ఇంజనీర్ 'SC' (ఆర్కిటెక్చర్) | 01 |
| BE004A | సైంటిస్ట్/ఇంజనీర్ 'SC' (సివిల్) స్వతంత్ర సంస్థ | 01 |

2. సవివర ఎంపిక విధానం మరియు దరఖాస్తు చేయడానికి దయచేసి ISRO వెబ్‌సైట్ www.isro.gov.in వద్ద వీక్షించండి. ఆన్‌లైన్ దరఖాస్తు స్వీకరణకు చివరి తేది 14.07.2025

CBC 49101/11/0008/2526


## దుర్గమ్మ ఆలయంలో 2047 విజన్ డాక్యుమెంట్ అమలు: మంత్రి ఆనం

**ఇంద్రకీలాద్రి, జూన్ 23, ప్రభాతవార్త** 2047 విజన్ డాక్యుమెంట్ అమలులో దుర్గమ్మవారి ఆలయం చేరుతుందని ఆ మేరకు ఆలయంలో ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఇంద్రకీలాద్రి మహామండపంలో మంత్రి అధ్యక్షతన జరిగిన సమీక్షలో ఎంపి కేశినేని శివనాథ్, దేవదాయ శాఖ కార్యదర్శి వి వినయ్‌చందర్, కమీషనర్ రామచంద్ర మోహన్ లు పాల్గొన్నారు. ఈ సమీక్షలో మంత్రి మాట్లాడుతూ ఆలయంలో వున్న అన్ని సమస్యల పరిష్కారానికి మాస్టర్‌ప్లాన్ అమలు చేస్తామన్నారు. ఇంద్రకీలాద్రి అభివృద్ధికి ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే సుజనా చౌదరి పెద్దఎత్తున విశేష ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. త్వరలో మాస్టర్‌ప్లాన్ అమలుపై పూర్తిస్థాయి సమీక్ష నిర్వహిస్తామన్నారు. ఇపుడు జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇంద్రకీలాద్రి అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు చరిత్రలో నిలిచి పోతాయన్నారు. 50 సంవత్సరాల వరకు తిరిగి చూసే పనిలేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. త్వరలో కేంద్రం అమలు చేస్తున్న ప్రసాదం పథకంపై శుభవార్త వింటామన్నారు. ఈ సందర్భంగా ఆలయాభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే సుజనా చౌదరి రూపొందించిన డిపిఆర్ తో పాటు దేవదాయ శాఖ తయారు చేసిన డిపిఆర్‌ను పరిశీలిస్తున్నామని త్వరలో మాస్టర్‌ప్లాన్ అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఇవో వికె శీనా నాయక్ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆలయాభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

వార్త

మితభోజనం వల్ల తిండిపోతు అనేందుకు ఆస్కారం లేకపోవడం, ఆరోగ్యం, ఆయుష్షు, బలం, సుఖం, మంచితనం అనే ఆరు గుణాలు లభిస్తాయి.

-ప్లినీ


# వడ్డీ వ్యాపారుల ఆగడాలను నియంత్రించాలి!

**సాంప్రదాయక అటవీ హక్కుల చట్టం 2006ప్రకారం తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు అటవీ హక్కు పత్రాల పంపిణీ చేసింది. ఆదివాసీ ప్రాంతాల్లో వారసత్వంగా సాగు చేసుకుంటున్న పోడుభూములకు హక్కుపత్రాలు అందడంలేదు. ఇచ్చిన పత్రాలకు రుణాలు ఇవ్వడం లేదు. మిషన్ కాకతీయ వల్ల సాగు విస్తీర్ణం 51శాతం పెరిగింది. పెట్టుబడి సాయంగా ప్రభుత్వం అంది స్తున్న రైతుబంధు సాయంవల్ల కొంత మేలు జరుగుతోంది. అకాల వైపరీత్యాల వల్ల జరిగే పంట నష్టాన్ని అరికట్టేందుకు రైతులకు తగిన నష్టపరిహారం, రుణమాఫీ అమలు చేయాలి. త్వరలో రైతులందరికీ పెట్టుబడిగా ఇవ్వబోయే ముందస్తు సాయం, రుణాలు సకాలంలో అందించి ఏజెన్సీ ప్రాంత అన్నదాతలను ఆదుకోవాలి. ప్రభుత్వం శూన్య ఆధారిత వడ్డీతో రుణాలు అమలు చేస్తే ఏజెన్సీ రైతులకు మేలు జరుగుతుంది. అలాగే నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరి స్తున్న వడ్డీ వ్యాపారస్తులను కఠినంగా శిక్షి ంచాలి.**



గుమ్మడి లక్ష్మీనారాయణ

ఆరుగాలం కష్టించిన రైతులు ప్రత్యేకించి సన్న, చిన్నకారు రైతులకు పండించిన పంటకు గిట్టుబాట ధర లేకపోగా సరైన ఆదరణ లభించడం లేదనేది సుస్పష్టమైన విషయం.పంట కోసం తెచ్చిన అప్పుల కిచ్చేందుకు రైతులు నరకయాతన పడుతున్నారు. వడ్డీకి వడ్డీ వసూలు చేసుకుంటూ దళారులు మోసానికి పాల్పడుతుండటంతో అన్నదాతల కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయి. ఏడాదికి ఒకే పంట పండించే ఏజెన్సీ ప్రాంతాలలో అప్పు చేయని రైతు కుటుంబమే కన్పించదు. పంట పండితేనే అప్పు తీరేది.. అన్నట్లు మరోపక్క వరుణుడు కరుణించకపోతే దిగుబడి అనుమానమే. దీంతో ఆదివాసీ రైతులు దళారుల వలలో చిక్కుకొని మోసపోతూ ఆర్థికంగా నష్టపోతున్నారు. వారు నిత్యకూలీలుగా మారడం సర్వసాధారణం అయిపోయింది. ప్రభుత్వపరంగా బ్యాంకులిచ్చే రుణాలు రైతులకు భరోసా కల్పించడం లేదు. వానాకాలం (ఖరీఫ్ పంటకు) షెడ్యూల్డ్ ఏజెన్సీ ప్రాంతాల్లో వర్షపాతం సగటుగా ఉంటున్నప్పటికీ, పెద్ద చెరువులు, లిఫ్ట్ ఇరిగేషన్, బోర్లు, బావులు లేక మరోపక్క కరెంటు కనికరించక ఏడాదికి ఒకే పంటతో సరిపుచ్చుకుంటున్నారు. అనేక ఏజెన్సీ ప్రాంతాల్లో యాసంగి అనేదే కన్పించదు. మహబూబాబాద్ జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో కాకతీయులు నిర్మించిన పాకాల సరస్సు, బయ్యారం పెద్ద చెరువు ఉన్నాయి. ఏజెన్సీ అడవుల నుండి పాకాలలో చేరే వాననీరు ఆయకట్టు కింద 28,512 ఎకరాల సాగుకు, అదీ గిరిజనేతర రైతులకే తోడ్పడుతుంది తప్ప ఒక్క ఆదివాసీ రైతుకు ఉపయోగపడటం లేదు. ఏటా ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో వడ్డీ వ్యాపారులు ఇతర రాష్ట్రాల నుండి ఏజెన్సీ ఏరియాకి వస్తుంటారు. స్థానిక వ్యాపారులతో పాటు వీరు కూడా విత్తనాలు, పెట్టుబడి ఇస్తామంటూ మాయమాటలు చెబుతారు. బ్యాంకు రుణం దొరకని రైతులు తప్పనిసరి పరిస్థితిలో వీరి నుండి విత్తనాలు, ఎరువులు, అప్పు తీసుకుంటారు. పంట చేతికొచ్చే వరకు అంతా వడ్డీ వ్యాపారి కనుసన్నలలోనే సాగు పనులు నడుస్తాయి. వ్యాపారులు 10 నుంచి 15 శాతం వడ్డీ వసూలు చేస్తారు. అమ్మకాలు సైతం వారి చేతులలో ఉండాల్సిందే. దళారులను వెంట పెట్టుకొని కొందరు తక్కువ ధరకే రైతుల పంటను కల్లాల వద్దే దౌర్జన్యంగా కాంటాలు పెట్టి కొనుగోలు చేయించి తమ పైకం తీసుకుంటారు. ఒకవేళ అప్పు చెల్లించే స్తోమత లేని రైతులు నుంచి వారి కాడెడ్లను సైతం కమేళాలకు తరలించడం, వాహనాలను, వస్తువులను స్వాధీనపర్చుకోవడం ఆనవాయితీగా మారింది. రైతులు తమవద్ద రుణాలు తీసుకోవాలనే షరతు విధించి, సుమారు 20శాతం పంట డబ్బులను బయానా (అడ్వాన్స్)గా పొందడమే గాక, వాటికి వడ్డీ చెల్లించకపోవడం కొసమెరుపు మోసం. ఇలా తిండి గింజల కోసం ఆరుగాలం కష్టించే రైతులు ప్రత్యామ్నాయంగా పత్తి తదితర వాణిజ్య పంటలు పండించినా వారి ఆశలు నెరవేరకపోగా ఆత్మహత్యలే శరణ్యమవుతున్నాయి. రాష్ట్రంలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ ప్రాంతాల ఆదివాసీ రైతులకు చాలా మందికి అటవీ హక్కు పత్రాలు ఇవ్వకపోవడంతో బ్యాంకు రుణాలు అందటంలేదు. 2016లో గిట్టుబాటు ధర లభించని ఒక కుటుంబం (ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలోని కుంట గూడ (గ్రామం) వడ్డీ వ్యాపారికి రూ.60 వేల విలువైన ఎడ్లను అమ్మివేసి, తమ పిల్లలను చదువు మాన్పించి, కూలి పనులకు కుదిరించింది. వడ్డీ వ్యాపారులకు భయపడి కొందరు రాత్రివేళ ఇళ్ళు చేరడం, లేదా గూడేలు వదిలి పోవడం జరుగుతోంది. ఇక రోజువారీ గిరిగిరి వ్యాపారం అడ్డూ అదుపూ లేదు. కొందరు వడ్డీవ్యాపారులు గిరిజనులను నమ్మించి 5 నుంచి 10 శాతం వడ్డీతో అప్పులిచ్చి నెలనెలా బెదిరించి వసూలు చేస్తున్నారు. చక్ర వడ్డీలు వేస్తున్నారు. రుణదారుని నిరూపణ కోసం బ్యాంకు చెక్కులు, ఏటిఏం కార్డులు,బంగారు ఆభరణాలు, ఫిక్స్‌డ్ సేవింగ్ బాండ్స్ తీసుకొని దగ్గర పెట్టుకుంటున్నారు. ఏజెన్సీలో ఉద్యోగస్తులకు గంట గంటకి లెక్కించి ఇస్తున్నారు. ఉద్యోగస్తులకు జీతం ఆలస్యమైతే చక్రవడ్డీ లెక్కగడుతున్నారు. నెల మొదటి తేదీన జీతం రాగానే రుణదారునికి ఈఎంఐ పోగా మిగిలినవి ఇస్తూ ఏ.టి.ఎం కార్డు మాత్రం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలో ఒక వడ్డీ వ్యాపారస్తుడు ఇద్దరి వద్ద షూరిటీ బాండ్ పేపర్స్ తీసుకొని 5లక్షలు అప్పు ఇచ్చాడు. అప్పు తిరిగి కట్టినా బాండ్ పేపర్లు ఇవ్వకుండా అధిక వడ్డీ కోసం డిమాండ్ చేయడంతో బాధితుల ఫిర్యాదు మేరకు రిమాండ్‌కి పంపిన సంఘటన ఇటీవల జరిగింది.



గిరిజనుల అమాయకత్వాన్ని, నిరక్షరాస్యతను ఆసరాగా చేసుకొని, వడ్డీ వ్యాపారస్థులు చేస్తున్న మోసాలు అరికట్టేందుకు ప్రభుత్వం ఏజెన్సీలో వడ్డీ వ్యాపార నిబంధన చట్టం 1960ను రూపొందించింది. దీని ప్రకారం నాము, సిరి నాము (నాము అంటే బస్తాకు రెండు బస్తాలు, సిరి నాము అంటే బస్తాకు బస్తన్నర) పేరుతో పంటల మీద వడ్డీకి అప్పులు, బంగారు ఆభరణాలు, వస్తువులు తదితర తాకట్టు పెట్టుకుని అప్పులు ఇవ్వడం నిషేధించబడింది. ఈ చట్టం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని 5,948 షెడ్యూల్డ్ ఏజెన్సీ ప్రాంతాలన్నింటికీ వర్తిస్తుంది. లైసెన్సు పొందకుండా రుణాలు ఇవ్వరాదు. అనుమతి లేకుండా ఏజెన్సీలో వ్యాపారం చేస్తే ఏడాది జైలుశిక్ష లేదా రూ.1000 వరకు జరిమానా లేదా రెండూ విధిస్తారు. రుణగ్రహీతల నుండి వడ్డీ వసూలు చేసే సమయంలో వారిని నిర్బంధాన్ని గురిచేసినా, బెదిరించినా లేదా ఆస్తులకు ఆటంకం కలిగించినా శిక్ష, జరిమానా లేదా రెండూఉంటాయి. నిబంధనలకు ఇచ్చిన వారు కోర్టుకు వెళ్లి తిరిగి వసూలు చేసుకునేందుకు వీలుండదు. లైసెన్స్ పొంది రుణాలు ఇచ్చేవారు ఖచ్చితంగా రాతపూర్వక ఒప్పందం చేసుకోవాలి.సాక్షుల సంతకాలు ఉండాలి.మొదటి సాక్షిగా సర్పంచ్ సంతకం తప్పనిసరి. లేకవారి కేసును కోర్టులు విచారణకు స్వీకరించవు. వ్యాపారులు రుణ వివరాలతో కూడిన రిజిస్టరు నిర్వహించాలి. కానీఇవేవీ సక్రమంగా అమలు కావటం లేదు. ఏజెన్సీలోని పేద గిరిజన రైతులకు సకాలంలో బ్యాంకు రుణాలు అందకపోవడంతోనే వడ్డీ వ్యాపారుల చుట్టూ తిరగడం తప్పా గత్యంతరం లేదు. దీంతో దళారుల ప్రవేశం కూడా కాకతాళీయంగా మారింది. దీనికి తోడు అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారులపై అధికారుల నియంత్రణ చర్యలు లేవు. సాంప్రదాయక అటవీ హక్కుల చట్టం 2006ప్రకారం తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు అటవీ హక్కు పత్రాల పంపిణీ చేసింది. ఆదివాసీ ప్రాంతాల్లో వారసత్వంగా సాగుచేసుకుంటున్న పోడుభూములకు హక్కుపత్రాలు అందడంలేదు. ఇచ్చిన పత్రాలకు రుణాలు ఇవ్వడం లేదు. మిషన్ కాకతీయ వల్ల సాగు విస్తీర్ణం 51శాతం పెరిగింది. పెట్టుబడి సాయంగా ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు సాయంవల్ల కొంత మేలు జరుగుతోంది. అకాల వైపరీత్యాల వల్ల జరిగే పంట నష్టాన్ని అరికట్టేందుకు రైతులకు తగిన నష్టపరిహారం, రుణమాఫీ అమలు చేయాలి. త్వరలో రైతులందరికీ పెట్టుబడిగా ఇవ్వబోయే ముందస్తు సాయం, రుణాలు సకాలంలో అందించి ఏజెన్సీ ప్రాంత అన్నదాతలను ఆదుకోవాలి. ప్రభుత్వం శూన్య ఆధారిత వడ్డీతో రుణాలు అమలు చేస్తే ఏజెన్సీ రైతులకు మేలు జరుగుతుంది. అలాగే నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వడ్డీ వ్యాపారస్తులను కఠినంగా శిక్షించాలి. •

# భాషా వైవిధ్యమెందుకు?

భాషా వైవిధ్యాల,వైరుధ్యాల కొలిమి నుంచి బయటపడడానికి అప్పటి ప్రభుత్వాలు భాషా ప్రయుక్త రాష్ట్రాలను ఏర్పాటు చేసి కాస్త ఊపిరి పీల్చుకున్నాయి. రానురాను స్వభాషల మీద ఎంత మమకారమున్నా పరాయి భాష ఇంగ్లీష్‌ను మరచిపోలేని పరిస్థితి తలెత్తింది. ఇప్పటికీ ఆంగ్ల భాషా వ్యామోహాన్ని వదిలించుకోలేని పరిస్థితి ఉంది. మాతృ భాషలో చదివితే మంచి చదువులు అబ్బుతాయన్న గ్యారంటీ ఏమి ఉండదనే వాదన ఉంది. ఆంగ్ల భాషను బ్రిటిష్ వారు వదిలి వెళ్ళారనే ఒకే ఒక కారణంతో పక్కన పెట్టడానికి వీలు లేదు. కానీ భాషల విషయంలో చెలరేగుతున్న వైరుధ్యాలను, వైవిధ్యాలను పట్టుకుని భాష వైషమ్యాలు పెరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనదే. స్థానిక భాషతో ఉపాధి పొందలేనపుడు ఉపాధినిచ్చే భాషా విజ్ఞానం సాధించడం పెద్ద తప్పేమీ కాదు. కూటి కోసం కోటి విద్యలని చిన్నారి పొన్నారి చిరుత కూకటి నాడే నేర్చుకున్న సూక్తి.ఇంగ్లిష్ మాట్లాడేవాళ్లు త్వరలోనే సిగ్గుపడతారని, దేశంలో అలాంటి సమాజం ఏర్పడేరోజు దగ్గరలోనే ఉందని అంటూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. భారతీయ భాషలే దేశ గుర్తింపునకు కేంద్రంగా ఉంటాయని, అందుకే ఇంగ్లిష్ కంటే వాటికే ఎక్కువగా ప్రాధాన్యం ఇవ్వాలని సూచించడం మంచిదే.కానీ ఎన్నో దేశాల వాడుక భాషను వీడి వారికి తెలియని భాషలో వ్యవహారాన్ని నడిపించగలిగే పరిస్థితులు కనపడవు. ఢిల్లీలో ఓ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న అమిత్ షా మాట్లాడుతూ బ్రిటిష్ వలస పాలనలోని బానిసత్వానికి చిహ్నంగా ఆంగ్లభాష మనకెందుకు!? అనేవిధంగా మాట్లాడారు. భారతీయ భాషలు మన సంస్కృతికి రత్నాల వంటివి. మన భాషలు మనకు లేకుండా మనం నిజమైన భారతీయులుగా ఎలా ఉండగలం అనే ధోరణిలోసాగింది. భారతదేశ భాషా వారసత్వాన్ని పునరుద్ధరించేందుకుకృషి జరగాల్సిన తరుణంలో ఆంగ్లమీడియా, తెలుగు మీడియాలతో మనమెలా మనుగడ సాధించగలమో విశ్లేషించుకోవాల్సిన అవసరముంది. మనదేశం, సంస్కృతి, మతానికి ఏ విదేశీ భాష కూడా సరితూగదు. అసంపూర్ణమైన విదేశీ భాషలతో సంపూర్ణమైన భారత దేశం అనే భావనను ఊహించలేం. ఇలాంటి ఆలోచనఎంత సంక్లిష్టమైందో తెలుసు. కానీ భారతీయ సమాజం విజయం సాధిస్తుందని, మరోసారి ఆత్మవిశ్వాసంతో, మనం దేశాన్ని మన భాషలతో నడిపించగలం, ప్రపంచానికి నాయకత్వం వహించగలమని నమ్ముతున్నానని షా అన్నారు. నూతన విద్యా విధానం ముసుగులో త్రిభాష సూత్రం ద్వారా బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం హిందీని బలవంతంగా రుద్దేందుకు ప్రయత్ని స్తున్నదని పలు రాష్ట్రాలు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో అమిత్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకు న్నాయి. ఇంగ్లీష్ వద్దనడం పేదలను చులకన చేయడమే నని వారిని ఉన్నత విద్యకు దూరం చేసే కుట్రయని ఒక వారధిలాంటి భాషగా ఉన్నా ఆంగ్లాన్ని వదిలిపెట్టమనడం తగదని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను తప్పుపట్టారు. ఇంగ్లీష్ అనేది డ్యామ్ కాదు, ఒక బ్రిడ్జి. ఇంగ్లీష్ అంటే సిగ్గు కాదు, పవర్, ఇంగ్లీషు అనేది ఒక చైన్‌కాదు, చైన్లను బ్రేక్ చేసే పరికరం. ఇండియాలోని పేద పిల్లలు ఇంగ్లీష్ చదువుకోవడం బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు ఇష్టం లేదు. వాళ్లను ప్రశ్నించేవారు ఉండకూడదని వారుకోరుకుంటున్నారు. తమతో సమానంగా ఎదగడం కూడావారికి ఇష్టంలేదని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ పేర్కొన్నారు.ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రతిరోజూ ఇంగ్లీష్ మాట్లాడవద్దని, హిందీలో మాట్లాడమని చెబుతుంటారని,అయితే ఆర్ఎస్ఎస్, బీజేపీ లోని పిల్లలు మాత్రం ఇంగ్లీషు విద్యకు వెళ్తుంటారని, దీనివెనుక కారణమేమిటని రాహుల్ ప్రశ్నించారు. ఎందుకంటే పేద పిల్లలు బోర్డ్ రూములోకి ఎంటర్ కారాదని, అధిక వేతనాలతో కూడిన ఉద్యోగాలు రాకూడదని వారు కోరుకుంటున్నారని అన్నారు. వాళ్ల ఇంగ్లీషు స్కూళ్లకు వెళ్లి కాంటాక్టులు పెంచుకుంటారని, పేదపిల్లలకు మాత్రం తలుపులు మూసేస్తారని అక్షేపణ తెలి పారు.సాధికారతకు మాతృభాషతోపాటు ఇంగ్లీష్ చాలా అవసరమని, ఇంగ్లీష్ విద్య విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని, ఉపాధిని కల్పిస్తుందని రాహుల్ అన్నారు. దేశంలోని ప్రతిభాష ఆత్మవంటిదని,సంస్కృతి, నాలెడ్జికి ప్రతీక అని అన్నారు. భాషాభివృద్ధి జరగాలని, అదే సమయంలో ప్రతి ఒక్కపిల్లవాడికి ఇంగ్లీష్ బోధించాలని అన్నారు. అప్పుడే ప్రపంచంతో భారత్ పోటీ పడగలుగుతుందని, ప్రతి ఒక్క పిల్లవాడు సమానావకాశాలు పొందగలడని రాహుల్ స్పష్టం చేశారు. తన ఎక్స్ అకౌంట్లో హిందీ భాషలో రాహుల్ గాంధీ ఈ పోస్టు చేశారు. ఇంతకు నాలుగు రోజులకు ముందే ఉప రాష్ట్రపతి ధన్‌ఖడ్ జాతీయవిద్యావిధానం గురించి మాట్లాడుతూ హిందీ ప్రస్తావన తెచ్చారు.ఇలా భాషల విషయంలో అన్ని రాష్ట్రాలతోనూ సంప్రదించి సమగ్ర విద్యావిధానాన్ని భాషా ఔన్నత్యాలను గుర్తించాలి. జాతీయ విద్యా విధానం లోని త్రిభాషా సూత్రంతో దేశవ్యాప్త విద్యార్థులు మూడుభాషలు నేర్చుకోవాలిని కేంద్రం అభిభాషణ.దాంతోనే తమిళరాష్ట్ర పాలకులు స్టాలిన్ ఈరకం విద్యావిధానం పై ఆగ్రహం వెలిబుచ్చారు. దక్షిణాది రాష్ట్రాల్లో హిందీ మూడో భాషగా ఉంచాలని కుదరదని ఢంకా బజాయించి చెప్పారు. రాష్ట్రపరంగా తమిళ ప్రాముఖ్యతను తప్పించడం సాధ్యపడదని తేల్చిచెప్పారు. భాషలన్నింటంలోనూ ఏ భాష మేలు అంటే ఏ భాషకు ఆభాషే గొప్పది. మాతృభాష మరీ గొప్పది. ఎన్నో దేశాలు అనుసరించే ఆంగ్లమూ అనుసరణీయమే! దేన్నీ కాదనలేం.

మనకున్న దానితో సంతృప్తిపడడం సబబే అయినా మన స్వభావాన్ని మాత్రం సంస్కరించుకోవాలి.



మహాత్మాగాంధీ

విధి అంటూ ఎవరూ సృష్టించలేదు. మనకు మనమే సృష్టించుకున్నాం. మన మాట, ఆలోచన, ప్రవర్తన వల్ల మన జీవితానికి మనమే బాధ్యులం.



డబ్ల్యు.ఎమర్సన్

# ప్రజావాక్కు



## ముదురుతున్న బనకచర్ల వివాదం

ఈ మధ్యకాలంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య బనకచర్ల ప్రాజెక్టు వివాదం తీవ్రమవుతూ, ప్రజల్లో ఆందోళన పెరుగుతోంది. గోదావరి నదిలో వృథాగా సముద్రంలో కలిసిపోతున్న నీటిని వినియోగించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదించింది. అయితే ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధమని తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. విభజన చట్టాన్ని, జల వివాదాల ట్రైబ్యునల్ నిబంధనలను ఉల్లంఘించేలా ఏపీ ప్రభుత్వం వ్యవ హరిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణ రైతులకు నష్టం కలుగుతుందని, రాష్ట్ర హక్కులను కాపాడేందుకు అన్ని చట్టపరమైన మార్గాలను అనుసరిస్తామని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## రోడ్డు ప్రమాదాలకు హెడ్‌లైట్లే కారణం

ఈ మధ్యకాలంలో దేశంలో నిత్యం ఎక్కడో ఒక చోట వాహన ప్రమాదాలు సంభవిస్తూ ఏటా లక్షలాది మంది చనిపోవటం, గాయపడటం జరుగుతుంది. ఈ ప్రమాదాలు ముఖ్యంగా రాత్రివేళల్లో అమిత వేగంతోవెళ్లే వాహనాలు, కళ్లు మిరుమిట్లు గొలిపే వాటి హైటెక్ లైటింగ్, కొందరు మద్యం సేవించి వాహనాలు నడపటం వంటివి. ఒకప్పుడు స్వదేశీ వంటి కార్లు,బస్సులు,ద్విచక్ర వాహనాల హెడ్‌లైట్లపై సగం నల్ల రంగు వేయడటమో నల్ల స్టిక్కర్లు అంటించటమో జరిగేది. ఫలితంగా కాంతి అన్ని వైపులా ప్రసరించకుండా ఎదుటి వాహనాలు స్పష్టంగా కనిపించేవి. కనుక ఇకనైనా వాహన తయారీ కంపెనీలు ఎదుటి వాహనాలకు ఇబ్బంది లేని విధంగా లైటింగ్ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించాలి.

- తిరుమలశెట్టి సాంబశివరావు, గుంటూరు

## మత ఛాందసవాదం

యుద్ధం ఆధిపత్యం చాటడానికి మాత్రమే. పర్షియన్ చరిత్ర నాగరికత ఎంత మహోన్నత లౌకిక విలువలు కలిగిన నాగరికత.ఇప్పుడు మత ఛాందసవాదంలోకి ఆధిపత్య దేశాల చక్రబంధంలోకి జారిపోవడం ఒక రకంగా విచిత్రం అయితే మతం ఆధారంగా నాయకులు పుట్టుకు రావడం కూడా ఒక రకంగా దీనికి కారణం కావొచ్చు.

- భారత అవినాష్, జనగామ

## అగ్నికి ఆజ్యం పోస్తున్న దేశాలు

భారత్ ప్రధాని మోడి అద్భుతమైన నాయకుడు, కాని తనకు పాకిస్థాన్ అంటే వల్లమాలిన ప్రేమ అంటూ అమెరికన్ ట్రంప్ శత్రుదేశాలుగా మారిన ఇండోపాక్‌ల మీద కురిపిస్తున్న అభిమానం. పాక్ మిలిటరీ చీఫ్ అయిన మునీర్‌ను ట్రంప్ తన శ్వేత సౌధానికి పిలిచి అతనితో భోజనం చేసాడు. అమెరికాకు ఇరాన్‌తో పోరపొచ్చాలులేకపోయినా ఇజ్రాయిల్‌కు ఆయుధ సామాగ్రి, ఆర్థిక సహాయం చేసి ఇరాన్ మీద యుద్ధానికి మరింత పుష్టిని చేకూర్చడానికిట్రంప్ ఉవ్విళ్ళూరుతున్నాడు.ఏయుద్ధాలను ఆపలేని అగ్రరాజ్యాధినేతకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలా? పైగా ఇండోపాక్ యుద్ధాన్ని తానే ఆపానాని పదేపదే గ్లోబెల్ ప్రచారం చేస్తే ప్రపంచం నమ్మేస్తుందా?కాల్పుల విరమణ కోరింది మేమేనని పాక్ ఉపప్రధాని కూడా ఒప్పుకున్నాడు. అందరూ ఇలా అగ్నికి ఆజ్యంపోసేవాళ్లే కాని శాంతి సామరస్యాలకు బాటలు వేసేవారెవరూ కనుచూపు మేరలో కానరావడం లేదు. ఐక్యరాజ్య సమితి ఉన్నా ఒకటే లేక పోయినా ఒకటే.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## ఒక్కొక్క పార్టీకి ఒక్కో ఛానెల్

ఒక దశాబ్దం నుండి మన తెలుగు చానెల్లో ఒక్క దూరదర్శన్ ఛానల్‌లోతప్పా మిగతా ప్రైవేట్‌చానెల్స్ ఎలా మారిపోయాయంటే ఎదో ఒక రాజకీయ పార్టినో ఎదో ఒక సామాజిక కులాన్నో మోస్తోన్న వ్యవస్థలుగా మారిపోయాయి. వాళ్లవాళ్ల మీటింగులు, వారి వారి చెత్తడప్పులు కొట్టుకోవడం చేస్తే ఒక సందర్భంలో కొంతలోనైనా మంచిది. విర్నుద్ధంగా పగ వారిని తిట్టించడం ఎక్కువై పోయింది. డిబేట్లు అయితే తిట్టు కోవడమే పరామవధి. వక్తలు సహనం కోల్పోయి కొట్టుకోవడం వరకూ వెళ్తే మరి వారినిఫాలో అయ్యే జనాల పరిస్థితి రోడ్ల మీద చూస్తూనే ఉన్నాము. ప్రభుత్వం అంటే పోలీస్ శాఖ, అంటే భయం లేని జనాలు రోడ్ల మీద సినిమాలు చూపిస్తున్నారు.

- గార్లపాటి సీతారామయ్య,హైదరాబాద్

## చదువు ఖరీదైన వస్తువు

అన్ని ప్రయివేటు విద్యా సంస్థలు కేజి నుండి పేజి వరకు సంవత్సరం ఫీజులను ఇబ్బడిముబ్బడిగా పెంచేస్తున్నారు. చదువులు రానురాను అధిక ఖరీదైన వస్తువుగా మారిపోతున్నది. ఇంజినీరింగ్ ఫీజు సాలీనా రెండు నుంచి రెండున్నర లక్షల వరకూ ఉంది.ప్రభుత్వం ఫీజులు తగ్గించదు. తగ్గిస్తే ఫ్రొఫెసర్లకు ఇతర స్టాఫ్‌కు జీతాలు యివ్వలేమని యాజమాన్యాల ఆవేదన.

- ఎన్.రామారావు, నల్గొండ

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# మెడికల్ టూరిజం హబ్‌గా ఎదుగుతున్న భారత్!



కామిడి సతీష్ రెడ్డి

వైద్య రంగంలో ఎంతో పురోగతి సాధించి ప్రపంచానికే తలమానికంగా నిలుస్తున్నది మన భారత్.నిన్న మొన్నటి వరకు కూడా దేశ రాజకీయ నాయకులు, సెలబ్రిటీలు ఏదైనా పెద్ద జబ్బు చేస్తే వైద్యం కోసం విదేశాలకు వెళ్లేవారు. కానీ ఇప్పుడు మన దేశం వైద్యరంగంలో ఎంతోపురోగతి సాధించడంతో పాటు, నిపుణులైన డాక్టర్లు అందుబాటులో ఉండటం, అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన అధునాతనమైన వైద్య పరికరాలు, సదుపాయాలు, ఇంగ్లీష్ మాట్లాడే స్టాఫ్ మన దగ్గర ఎక్కువగా ఉండటం, పైగా వైద్యానికి తక్కువ ఖర్చు అవుతుండటం వంటి ఇత్యాది కారణాలతో ఇప్పుడు మన దేశానికి వైద్యులు సైతం వైద్యం చేయించునేందుకు క్యూ కడుతుండటం ఎంతైన యావత్ మన భారతదేశ ప్రజానీకానికి గర్వకారణమైన విషయం. అలాగే విదేశాల నుంచి వచ్చే వారు ప్రధానంగా తుంటి మార్పిడి, ఎముక మజ్జ మార్పిడి, కంటి శస్త్రచికిత్సల కోసం ఏటా వేలాది మందికి పైగా విదేశీ రోగులు ముఖ్యంగా మొదటి ప్రాధాన్యతగా వున్న 'హెల్త్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా'గా పిలువబడే చెన్నైకి విచ్చేస్తుండటం, ఆ తర్వాత అత్యున్నత అర్హతలు కలిగిన వైద్య నిపుణులు, వైద్య పరిశోధన బృందాలకు బెంగుళూరు నిలయంగా మారడంతో పాటు అక్కడికి సైతం విదేశీయులు ఆహ్లాదకరమైన వైద్యం కోసం ప్రపంచంలోని ఎక్కడెక్కడ నుంచో ఈ నగరానికి విచ్చేస్తుండటాన్ని బట్టి ఈ రెండు నగరాలు ఎంతగా వైద్య రంగంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయో మనం ఇట్టే ఊహించవచ్చు. తెలుగు ప్రజల ప్రముఖ నగరం హైదరాబాద్ సైతం కీలక స్థానమే. ఎందుకంటే హైదరాబాద్‌కు సులువైన రవాణా సౌకర్యం ఉండటం, అదీగాక అన్ని రకాల అధునాతనమైన వైద్య సదుపాయాలు ఉండటం, వైద్యం అందించడంలో చెయ్యి తిరిగిన, ఆరితేరిన డాక్టర్లు ఉండటం, పైగా విదేశీ విద్యా




ర్థులు, పలు భాషలు మాట్లాడే ఫెసిలిటేటర్స్ కూడా ఎక్కువగా ఈ నగరంలో ఉండటంతో విదేశీయులు వైద్యం కోసం ఈ నగరానికి సైతం రావడానికి మొగ్గు చూపుతున్నారు. ఇంకా చెప్పుకుంటూపోతే కేరళ రాష్ట్రం విషయానికి వస్తే అలెప్పీ 'మెడికల్ టూరిజం హాట్ స్పాట్'గా గుర్తింపు పొందడం, ఆయుర్వేద చికిత్సల కోసం విదేశీ రోగులు ఈ నగరానికి రావడానికి ఆసక్తి చూపుతున్నారు. పైగా ఇక్కడి చికిత్స పచ్చని ప్రకృతి మధ్య రిసార్టు వంటి కాటేజెస్‌లో సాగుతుండటం వారిని ఎంతగానో ఆకట్టుకుంటున్నది. అలాగే తమిళనాడులోని చెన్నై తర్వాత వైద్యానికి ప్రసిద్ధి చెందింది కోయంబత్తూర్, ఇక్కడ వైద్య ఖర్చులు కూడా తక్కువగా ఉండటం, పైగా ఈ నగరంలో అల్లోపతితోపాటు సిద్ధ, ఆయుర్వేద, యునాని, హోమియోపతి, ఈ ఎన్‌టీ, వెల్‌నెస్ వంటి చికిత్సల కోసం విదేశీ రోగులు ఇక్కడకు వస్తున్నారు అంటే ఈ నగరం సైతం వైద్యరంగంలో ఎంతటి ప్రత్యేకతను, గుర్తింపును చాటుకుంటున్నాదో చెప్పవచ్చు. తర్వాత స్థానాల్లో ఉత్తర భారత్‌లోని ఢిల్లీ, ముంబాయి వంటి నగరాలు వున్నాయి. ఏదిఏమైనా భారతదేశంలో మెడికల్ టూరిజంలో మన దేశం వెలుగు వెలుగుతుండటంతో మనదేశంలోని యూనివర్సిటీల్లో చదువుకుంటున్న విదేశీ విద్యార్థులు సైతం దీనివల్ల జీవనోపాధి పొందుతున్నారు. ఎలాగంటే వైద్యం కోసం ఈ దేశానికి వచ్చే విదేశీయులకు వసతి, భోజన సౌకర్యాల నుంచి ఆసుపత్రుల చుట్టూ తిప్పటం, వైద్య పరీక్షలకు వెంట ఉండటం, ఆ విదేశీ పేషెంట్లకు,డాక్టర్లకు మధ్య మధ్యవర్తులుగా వ్యవహరించడం వంటి సేవలను అందిస్తూ దాని ద్వారా వచ్చే డబ్బు విదేశీ విద్యార్థుల ఖర్చులకు ఉపయోగపడటంతో అది వాళ్లకు ఓ గొప్ప ఉపాధి మార్గంగా మారడం గొప్ప పరిణామం. ఏమైనా ఈ మెడికల్ టూరిజం ఎంతో మందికి ఉపాధి నిస్తూ, సంపదను సృష్టిస్తూ, మన భారతదేశ ఆర్థికవ్యవస్థ వృద్ధికి తోడ్పడటమే కాకుండా వైద్యంలో ఉన్నత ప్రమాణాలు సాధించేలా చేస్తూ మన దేశ వైద్య సేవలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడం అనేది నిజంగా గొప్ప విశేషం. పైగా ఈ అద్భుతమైన పరిణామం మన భారతదేశ కీర్తి, ప్రతిష్టలను అంతర్జాతీయ స్థాయిలో విశ్వవ్యాప్తం చేస్తుంది. •

# దేశాభివృద్ధిలో దౌత్యవిధానం కీలకం



ఐ.ప్రసాద రావు

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దాదాపు ఆరు దశాబ్దాలుగా భారత్ చూపిన దౌత్యనీతికి ప్రపంచం అంతా ఆసక్తిగా అనుసరించింది. ముఖ్యంగా రెండవ ప్రపంచ యుద్ధానంతరం ద్విధ్రువ ప్రపంచంగా ప్రపంచ దేశాలు అన్నియు ఆనాడు ఉంటే, అమెరికా కూటమిలో, లేదా రష్యా కూటమిలో చేరడానికి సమాయత్తం అవుతున్న సమయంలో, అప్పుడే స్వాతంత్ర్యం పొందిన దేశాలను, తటస్థంగా ఉన్న దేశాలను ఏకం చేసి పైన పేర్కొన్న ఏ ఒక్క కూటమిలో చేరకుండా 'అలీన దేశాలు కూటమి ( నామ్)' ఏర్పాటు చేసిన ఘనత మనదేశం సాధించిన అద్భుతమైన అత్యున్నత దౌత్యనీతికి నిదర్శనంగా నిలుస్తోంది. అంతేకాకుండా 'సార్క్ దేశాల' కూటమి ఏర్పాటు చేసి ఆసియా దేశాలను ఐక్యవేదిక ద్వారా అనేక అంశాలపై గళం వినిపించింది. మనదేశం పెట్టుబడీదారి దేశాలు, నియంతృత్వ దేశాల పలు విషయాలపై నియంత్రణ సాధించింది. ముఖ్యంగా కాశ్మీర్ విషయంలో మూడోదేశం జోక్యానికి తావు లేకుండా చేసింది. అంతేకాకుండా, బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం విషయంలో కూడా చక్కటి పరిష్కారం చూపింది. అలాగే, భారత్ చైనా యుద్ధ సమయంలో 'పంచశీల' పద్ధతి ద్వారా పరిష్కారం చూపింది. అలాగే మూడు దశాబ్దాల క్రితం శ్రీలంకలో జాతుల మధ్య వైరుధ్యాలు ముఖ్యంగా ప్రభాకరన్ ఆధ్వర్యంలో జరిగిన ఎల్.టి.టి.ఈ పోరాటాన్ని అప్పటి ప్రధాని సరైన మార్గంలో పరిష్కారం చూపారు. తత్ ఫలితంగా తదుపరి తన ప్రాణాలను బలిదానం చేయవలసి వచ్చింది. అలాగే కాశ్మీర్ విషయంలో ఐక్యరాజ్యసమితి వేదికగా, మన దేశం అప్పటి లోక్‌సభ ప్రతిపక్ష నేత అటల్ బిహారీ వాజపేయి ద్వారా ఘాటుగా మన వాయిస్ వినిపించింది. మన ఇరుగు పొరుగు దేశాలతో ఉన్న వివిధ రకాల సమస్యలు మన దౌత్యవిధానం ద్వారా పరిష్కారం చేసుకున్న పరిస్థితి ఉంది. మరి ఇంత ఘనచరిత్ర ఉన్న మన దౌత్య విధానం ఇటీవల కొంచెం మసకబారుతున్న పరిస్థితి కనిపిస్తోంది అని పలువురు భావిస్తున్నారు.ఈ పరిస్థితిని సాధ్యమైనంత త్వరగా చక్కదిద్దేందుకు చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా 2014నుంచి కేంద్రంలో ఉన్న ప్రస్తుత ప్రభుత్వం 'అలీన విధానాన్ని' పక్కన పెట్టారు. దీనికితోడు, అమెరికా పక్షాన నిలబడుతున్నట్లు కనపడుతుంది. ముఖ్యంగా గత దశాబ్దాలుగా మనం 'పాలస్తీనా' పక్షాన నిలబడితే, ప్రస్తుతం అమెరికా అండదండలతో గత రెండు సంవత్సరా



లుగా పాలస్తీనా గాజాపై మానవత్వం లేకుండా విరుచుకు పడుతున్న ఇజ్రాయెల్‌పై మనం మోనంగా ఉండటం మన దౌత్య విధానంలో మార్పులు వచ్చినట్లు స్పష్టంగా కనిపిస్తుంది.'ఇది యుద్ధాల సమయం కాదు అని చెబుతున్నా,' ఎక్కడో స్పష్టత లోపం కనపడుతుంది. అదేవిధంగా, ఇటీవల బంగ్లాదేశ్‌లో అధికారం చేపట్టిన ప్రభుత్వం మనలను దూరం చేసుకుంటూ, చైనాతో స్నేహం కోసం ఆరాటం పడుతుంది. షేక్ హసీనా పదవీకాలంలో అక్కడ ఉన్న పరిస్థితులపై మనకు అవగాహనా లోపంఉన్నట్లు తెలుస్తోంది. అలాగే గతంలో మనతో కలిసి ఉన్న శ్రీలంక కూడా ఇటీవల కాలంలో చైనాతో సంబంధాలు పెంచుకుంటూ పోతూన్నారు. అంటే గతంలో మనద్వారా అనేక విధాలుగా లబ్ధిపొందిన మన ఇరుగుపొరుగు దేశాలు మనకు దూరంగా జరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో మన దౌత్య విధానంలో (లేదా) దౌత్యనీతిలో ఎక్కడో ఒకచోట 'గ్యాప్' ఏర్పడుతుంది. ఆలోపం విధానాల్లో ఉందా? లేదా రాజకీయ పరిపక్వత లేకుండా ఉన్న రాజకీయ నేతల్లోఉందా? త్వరితగతిన విశ్లేషణ చేసుకోవాలి. పరిష్కారం దిశగా అడుగులు వేయాలి.లేకపోతే వేమన చెప్పినట్లు 'ఇంటిలోని పోరు ఇంతింత కాదయ్యా' అన్నట్లు, మన ఇరుగు పొరుగు దేశాలతో వివిధ రకాల తలపోట్లు తలెత్తుతాయి. మనం చాలా విషయాల్లో అభివృద్ధి చెందుతున్నామని మనం పాలకులు చెబుతున్న మాటల్లో కొంతమేరకు వాస్తవం ఉన్నా, అదే సమయంలో మన చుట్టు పక్కల దేశాలు మనకు ఎందుకు దూరంగా జరుగుతున్నాయి అనే విషయాన్ని విశ్లేషణ చేసుకోవాలి. మనకు అత్యంత మిత్ర దేశం అయిన రష్యా కూడా ఇటీవల పాకిస్థాన్‌తో అనేక వేలకోట్ల రూపాయలతో ఒప్పందం చేసుకున్న సంగతి మరువరాదు.. అలాగే ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికా చేస్తున్నదాడుల విషయంలో కూడా ఇప్పటి వరకూ మనం నోరు మెదపకుండా ఉండటం కూడా సబబుగా లేదు అని చాలామంది రాజనీతిజ్ఞులు అభిప్రాయం వ్యక్తంచేశారు. ఇతర దేశాలతో మన పొరుగు దేశాలు వారివారి అభివృద్ధికి ఒప్పందాలు చేసుకోవడం తప్పుకాదు కానీ మనకు దూరంగా జరుగుతున్న పరిణామాలు పై మాత్రం మనం దౌత్య పరంగా ఆలోచన చేయవలసి ఆవశ్యకత ఉంది. మనదౌత్య విధానంలో ఉన్న చిన్నచిన్న గ్యాప్‌లను సరిచేసుకోవాలి. అందరితో స్నేహంగా ఉండేటట్లు చూసుకోవాలి. ప్రస్తుతం ఒక్క అమెరికా పక్షాన నిలబడుతున్నట్లు కనపడుతున్న పరిస్థితి నుంచి చాకచక్యంగా వ్యవహరించి బయటపడాలి. ఇప్పటికే కాశ్మీర్ విషయంలో ట్రంప్ పాత్ర లేదు అని చెప్పడం జరిగింది. అయితే ఇంకా అనేక విషయాల్లో స్పష్టతగా మన వైఖరి చెప్పవలసి ఉంది. అలాగే అవసరమైన సందర్భాల్లో మాజీ దౌత్యవేత్తల సలహాలు, ప్రతిపక్ష నాయకుల అభిప్రాయాలను తీసుకోవాలి. భవిష్యత్తులో భారత్ దౌత్యవిధానం, దౌత్యనీతి అందరూ మెచ్చే విధంగా, ఆదర్శంగా ఉండాలని ఆశిద్దాం. 2047 నాటికి మన దేశం 'వికసిత భారత్' గా అవతరించాలంటే అందరితో కలిసిమెలిసి ఉండేవిధంగాదౌత్య విజయం సాధించడం అతి ప్రాముఖ్యమైన విషయం అదే సమయంలో రాజ్యాంగ ఆశయాలను ఆచరణలో పెట్టాలి. •

# సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పటిష్ట బందోబస్తు

## బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించిన బాపట్ల జిల్లా ఎస్పీ

**బాపట్ల, జూన్23, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రి నారా లోకేశ్‌ని జిల్లా ఎస్పీ తుషార్ దూడి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలం గంగవరం రోడ్డులో డాక్టర్ డీవీఆర్ఎస్ సైనిక్



స్కూల్ ను ప్రారంభించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రి నారా లోకేశ్ సోమవారం బాపట్ల జిల్లాకు విచ్చేశారు. జిల్లా ఎస్పీ తుషార్ దూడి డాక్టర్ డీవీఆర్ఎస్ సైనిక్ స్కూల్ నందు మంత్రి నారా లోకేశ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజశారు. జిల్లా ఎస్పీ ముందస్తు ప్రణాళికతో ఎక్కడ ఏటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. నిఘా కోసం, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, సాధారణ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా డ్రోన్ కెమెరాలతో ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ అధికారులకు తగిన ఆదేశాలు జారి చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ తగిన పోలీస్ సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేసి మంత్రి జిల్లా పర్యటన ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకున్నారు. సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తమకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించిన పోలీస్ అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# పల్నాడు జిల్లా ఎస్పీ గ్రీవెన్స్‌కు 100 ఫిర్యాదులు

**నరసరావుపేట క్రైం, జూన్ 23 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. కుటుంబ, ఆర్థిక,




ఆస్థి, ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం తదితర సమస్యలకు సంబంధించి వంద ఫిర్యాదులు అందాయి. ఎస్పీ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తామన్నారు. మొదటి ప్రాధాన్యతను ఇచ్చి ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులకు ఆదేశాలిచ్చారు. శావల్యాపురం మండలానికి చెందిన చంద్రబాబు అనే వ్యక్తి వినుకొండలో ట్రాక్టర్‌ను కొనుగోలు చేశారని, కాగా ఆయన వద్ద నుండి సురేష్ ట్రాక్టర్ అవసరం ఉందని తీసుకెళ్ళి తిరిగి ఇవ్వడం లేదన్నారు. అయితే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. అదే విధంగా మండలంలోని పెట్లూరివారిపాలెం గ్రామానికి చెందిన కె.శ్రీనివాసరావు తనకు జరిగిన మోసాన్ని తెలియజేశారు. రాజుపాలెం మండలానికి చెందిన నాగమ్మ రుణ మోసాలను తెలియజేశారు. అనుపాలెం గ్రామానికి చెందిన నాగేశ్వరరావు ఇళ్ళ పట్టాలకు సంబంధించి జరిగిన మోసాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఫిర్యాదు దారులకు పోలీస్ సిబ్బంది సహకారం అందజేశారు.

## రూ.2.80లక్షలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ


**గుంటూరు తూర్పు, జూన్ 23 (ప్రభాతవార్త) :** కూటమి ప్రభుత్వ సుపరిపాలనలో అభివృద్ధి, సంక్షేమమే కాకుండా నిరుపేద కుటుంబాల ఆరోగ్యానికి కూడా భరోసాగా నిలుస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్



అహ్మద్ అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో రూ.2.80లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. నగరంలోని ఆనంద్‌పేట జంగిబజారుకు చెందిన పఠాన్ రఫీకి కొద్ది రోజుల క్రితం అనారోగ్యానికి గురవ్వడంతో ప్రైవేటు వైద్యశాలలో చికిత్స తీసుకున్నాడు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే నసీర్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు చేయించారు. అదే విధంగా ఆర్టీసి కాలనీకి చెందిన ఏమిరెడ్డి భారతి, 12వ వార్డుకు చెందిన సయ్యద్ షాబుద్దీన్ మూడేళ్ళ చిన్నారి జువేరియా అనారోగ్యానికి గురి కావడంతో వారి కుటుంబ సభ్యులు ప్రైవేటు వైద్యశాలలో చికిత్స చేయించుకున్నారు. ఏమిరెడ్డి భారతికి రూ.30వేలు, సయ్యద్ జువేరియా రూ.75వేలు చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు. ఈ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే నసీర్ అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచిన సిఎం చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే నసీర్‌కు రుణపడి ఉంటామన్నారు.

## అమరావతిలో కూటమి ప్రభుత్వం సంవత్సర వేడుకలలో లోకేష్‌తో కలసి పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, జూన్23, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తిచేసుకున్న సందర్భంగా అమరావతిలో సోమవారం సాయంత్రం వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో మాజీమంత్రి, స్దానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట యంపి లావు



శ్రీకృష్ణదేవరాయలతో కలసి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖా మంత్రి నారాలోకేష్‌ను కలసి మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ చంద్రబాబుగారికి, నాకు ప్రత్తిపాటి అంటే ప్రత్యేక అభిమానం ఉందని తెలిపారు. వైజాగ్‌లో నిర్వహించిన యోగా కార్యక్రమాన్ని ప్రత్తిపాటి వారంరోజులపాటు అక్కడే ఉండి ఏర్పాట్లను పరిశీలించి కార్యక్రమం విజయవంతం అయ్యేదానిలో ప్రత్తిపాటి చేసిన కృషిని లోకేష్ అభినందించారు. ప్రజా సమస్యలపట్ల ఎప్పటికప్పుడు ముందుండి ఆ సమస్యలను పరిష్కరిస్తున్న ప్రత్తిపాటి చిలకలూరిపేటకు నాయకుడిగా ఉండటం అక్కడి ప్రజలు చేసుకున్న అదృష్టమని లోకేష్ తెలియచేశారు.

## నకిలీ పురుగు మందుల ముఠా గుట్టు రట్టు

**విజయవాడ, జూన్ 23, ప్రభాతవార్త :** తీవ్రస్థాయిలో పెరుగుతున్న నకిలీ పురుగుమందుల ముఠాలో కీలక నిందితుల్లో ఒకరైన రాజేంద్ర చెచాని అలియాస్ రాజు చెచాని'ని మే 28న రాజస్థాన్‌లోని చిత్తోర్‌గఢ్ జిల్లా బస్సీ గ్రామంలోని అతని ఫామ్ హౌస్‌లో స్థానిక పోలీసుల సహాయంతో తెలంగాణ పోలీసులు అరెస్ట్ చేశారు. మహేశ్వరి సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ పేరుతో షాపు నడుపుతూ చట్టవిరుద్ధమైన నెట్‌వర్క్‌ను గత ఏడేళ్ళుగా నడిపిస్తున్నాడనే ఆరోపణలు ఉన్నాయి.

# అమరావతి వార్త

## ఘనంగా పల్నాటి దైవాలు తరలింపు



**పెదనందిపాడు జూన్ 23(ప్రభాతవార్త)** పల్నాటి వీరులు దైవాలు శుద్ధి కార్యక్రమంలో భాగంగా బాపట్ల సూర్యలంకలో శుద్ధి చేసిన అనంతరం తిరుగు ప్రయాణంలో పెదనందిపాడు వీర్లంకమ్మ దేవాలయంలో బస చేశారు. ఈ సందర్భంగా పల్నాటి పీఠాధిపతి విజయ్ కుమార్ ను ఆదివారం పెదనందిపాడు సంఘ పెద్దలు కాకుమాను బ్రహ్మం. పుసులూరు పోతురాజు. పుసులూరు రమేషు .కాకుమాను వెంకట్రావు. కాకుమానుఏడుకొండలు . తదితర సంఘ పెద్దలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మాట్లాడుతూ బాపట్ల జిల్లా ఇనగల్లు లో జరిగే కొలుపుల్లో పాల్గొన్న అనంతరం దైవాలను స్వస్థలమైన కారంపూడి తరలిస్తామన్నారు. అనంతరం సంఘ పెద్దలు సభ్యులు పీఠాధిపతి దైవాలను ఊరేగింపుతో ఇనగల్లు తరలించారు.

# సజావుగా ప్రారంభమైన పీసెట్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూన్23, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా బిపిఇడి, డిపిఇడి కోర్సుల్లో ప్రవేశాలకు విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న ఏపీపీసెట్ 2025 సోమవారం సజావుగా ప్రారంభమైందని పీసెట్ కన్వీనర్ ఆచార్య పిపిఎస్.పాల్‌కుమార్ తెలిపారు. పీసెట్



పరీక్షలను పీసెట్ చైర్మన్, ఏఎన్‌యు తాత్కాలిక వీసి ఆచార్య కె.గంగాధరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసి మాట్లాడుతూ నాగార్జున విశ్వవిద్యాలయంలో క్రీడల నిర్వహణకు ప్రత్యేక వసతులు, సౌకర్యాలు ఉన్నాయన్నారు. దాదాపు 17 సార్లు పీసెట్ నిర్వహించిన ఘనత వర్సిటీకి దక్కుతుందని పేర్కొన్నారు. అభ్యర్థులు మెరుగైన ప్రదర్శన చేసి మంచి ర్యాంకులు సాధించాలని సూచించారు. కన్వీనర్ పాల్‌కుమార్ మాట్లాడుతూ పీసెట్‌కు తొలిరోజు హాల్‌టికెట్ నెంబరు 20001 నుంచి 20530 నెంబరు వరకు అభ్యర్థులకు దేహదారుఢ్య, క్రీడా ప్రావీణ్య పరీక్షలు నిర్వహించినట్లు పాల్‌కుమార్ పేర్కొన్నారు. రన్నింగ్, లాంగ్‌జంప్, హైజంప్ వంటి అథ్లెటిక్స్‌తో పాటు కబడ్డీ, క్రికెట్, ఖోఖో, బ్యాడింటన్ వంటి



క్రీడల్లో కూడా అభ్యర్థుల ప్రదర్శన పరిశీలిస్తామన్నారు. తద్వారా వారి ప్రతిభను గుర్తించి ర్యాంకులు కేటాయించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు అన్ని మౌలిక వసతులు కల్పించినట్లు వివరించారు. పీసెట్‌ను పగడ్బందీగా నిర్వహించేందుకు రాష్ట్రంలోని పలు విశ్వవిద్యాలయాల నుంచి అబ్జర్వర్‌లు, వ్యాయామ విద్య కళాశాలల నుంచి టెస్టర్‌లు పర్యవేక్షిస్తున్నట్లు పాల్‌కుమార్ తెలిపారు.

**నేటి షెడ్యూల్ :** పీసెట్ 2025లో రెండ రోజు హాల్‌టికెట్ నెంబరు 20531 నుంచి 21060 నెంబరు వరకు గల అభ్యర్థులు హాజరుకావాలని పాల్‌కుమార్ తెలిపారు.

# నదిలో ప్రమాద బరితంగా నడక

**అమరావతి, జూన్ 23 ప్రభాతవార్త :** మండల పరిధిలోని దిడుగు గ్రామం నుంచి ఏటూరు వెళ్ళే నది ప్రదేశంలో పడవ ప్రయాణం ఆగిపోవడంతో



ప్రయాణికులు ప్రమాదభరితంగా నదిలో నడుచుకుంటూ వస్తున్నారు. గతంలో ఈ ప్రదేశంలో జెడ్పీ కి చెల్లించాల్సిన సొమ్ము చెల్లించకపోవడంతో విజిలెన్స్ అధికారులు పడవను సీజ్ చేశారు. అప్పటి నుంచి పడవ సౌకర్యం లేకపోవడంతో అటు నుంచి ఇటు నుంచి వెళ్ళేవారు నానా ఇబ్బందులు పడుతున్నారు. నదిలో నడక ప్రయాణం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానిక ప్రజలు అంటున్నారు. జెడ్పీ అధికారులు స్పందించి తక్షణమే దిడుగు పడవకి పాట పెట్టాలని స్థానిక ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

## ఈ రహదారిపై ప్రయాణం కన్నీటి పర్యంతం



**పొన్నూరు, జూన్ 23, ప్రభాతవార్త:** పూర్తిగా అన్నదాతలకు సౌకర్యం కలిగిన రహదారులు అధ్వాన్న స్థితికి చేరుకున్నాయి. నాలుగు గ్రామాల ప్రజల ప్రయాణ సౌకర్యానికి వీలుగా ఏర్పాటైన రహదారి గుంతల మయమై. ఆయా గ్రామ ప్రజలను కన్నీటి పర్యంతానికి గురిచేస్తున్నాయి. నండూరు కూడలిగా చిన ఇటికంపాడు, బోడిపాలెం, కోతివానిపాలెం గ్రామాలను దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేసిన ఈ రహదారి మూడున్నర కిలోమీటర్ల పొడవున ఉంటుంది. చందూరుపల్లి వద్ద జీబిసి రోడ్డుకు అనుసంధానమై నండూరుకు ఏర్పాటు చేసిన తారు రోడ్డు నేడు రూపురేఖలు మారిపోయింది. ఈ నాలుగు గ్రామాలు పూర్తి వ్యవసాయాధారితమై ఉన్నాయి. ఈ రహదారి వెంట ఒకవైపు పంట పొలాలు, మరోవైపు కొల్లిమర్ల మేజర్ డ్రెయిన్(తుంగభద్ర) విస్తరించి ఉన్నాయి. విపత్తుల సమయంలో కొద్దిపాటి వర్షాలకు కూడా ఈ డ్రెయిను ఎదురు తన్నుతుంది. కారణం సముద్రం ఆటుపోట్లకు కొల్లిమర్ల డ్రెయిను పులకనీటిని తీసుకెళ్లే సామర్థ్యాన్ని కోల్పోతుంది. ఆ సమయంలో నీరు ఈ రోడ్ల అంచులపైకి రావడం,



పొలాల మీద ఉత్పన్నమయ్యే ముంపునీరు డ్రెయిన్‌లోకి వెళ్ళలేకపోడం ఈ రహదారికి శాపంగా మారింది. ఈ ప్రాంత పులకనీటిని కొల్లిమర్ల డ్రెయిన్‌లోకి చేర్చే అనుబంధ కాల్వ కూడా దెబ్బతింది. అనుబంధ కాల్వమీద ఏర్పాటు చేసిన బ్రిడ్జి ప్రమాదభరితంగా మారింది. కనీసం బ్రిడ్జికి సైడు వాల్స్ కూడా లేని పరిస్థితుల్లో వ్యవసాయ ఉత్పత్తుల్ని సొంతవాహనాలను ఈ దారి గుండా తీసుకెళ్ళాంటే రైతులకు కన్నీళ్ళే తక్కువ. ఈ రహదారిని పూర్తిస్థాయిలో మెరుగు పరచాలని నాలుగు గ్రామాల రైతాంగం వేడుకొంటోంది. ఈ రోడ్డు నిర్మాణం పటిష్టంగా ఉండాలంటే కీ వాల్స్ ఏర్పాటు చేసి ఆ పైనే రహదారి నిర్మాణం జరపాలని ఈ ప్రాంత మేధావి వర్గం తెలియజేస్తున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు పలు ఫిర్యాదులు

**గుంటూరు తూర్పు, జూన్ 23 (ప్రభాతవార్త) :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే డయల్ యువర్ కార్యక్రమానికి పలు ఫిర్యాదులు అందినట్లు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. సోమవారం ఎస్పీ



కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఫిర్యాదు దారులు అర్జీలను ఎస్పీకి అందజేశారు. మహిళలు, వృద్దుల ఫిర్యాదుల పట్ల దృషి సారించి ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో తగిన న్యాయం చేయాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజలతో ఎస్పీ, ఇతర పోలీస్ అధికారులు ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలపై అక్కడిక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఏ.హనుమంతు, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి, సిసిఎస్ శివాజీ, పిజిఆర్ సిఐ బిలాలుద్దీన్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యువతపోరు నిరసనలో విద్యార్థులపై పోలీసుల లాఠీఛార్జి అమానుషం : మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

**నరసరావుపేట, జూన్ 23 ప్రభాతవార్త :** యువతపోరు నిరసన కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వచ్చిన విద్యార్థులపై పోలీసులు అమానుషంగా లాఠీఛార్జి చేయడం దారుణమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. పోలీసుల లాఠీఛార్జిపై జిల్లా ఎస్పీ



కార్యాలయంలో ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయకర్త పూనూరు గౌతమ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డిలతో కలిసి విలేకర్లతో వారు మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరిన విద్యార్థులపై దాడి చేయడం అత్యంత నీచమైన చర్య అన్నారు. నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి మోసం చేశారన్నారు. ప్రతి నిరుద్యోగికి రూ.3 వేలు నిరుద్యోగ భృతి తక్షణమే ఇవ్వాలన్నారు. రూ.4200 కోట్లు బకాయిలను పెట్టి కూటమి ప్రభుత్వం ఇంతవరకు చెల్లించలేదన్నారు. అమాయకులైన విద్యార్థులను వ్యూహం ప్రకారమే కొట్టి గాయపరచడం జరిగిందన్నారు. వివిధ ఆసుపత్రులలో వారు చికిత్స పొందుతున్నారన్నారు. పోలీసుల దాడిపై హ్యూమన్ రైట్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. పోలీసుల అనుమతి తీసుకొని ర్యాలీ జరిగిందన్నారు. ఇటువంటి పోలీసుల చర్యలను వైఎస్సార్‌సీపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

## యువత పోరుకు భారీ స్పందన

**మంగళగిరి, జూన్ 23, ప్రభాతవార్త :** పార్టీ గుంటూరు జిల్లా యువజన అధ్యక్షులు ఉత్తేజ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ దగ్గరికి యువకులు భారీ ర్యాలీ, అడ్డుకున్న పోలీసులు యువతకు ఇచ్చిన హామీలు అమలు చేయలేక... ఏంటి ఈ కుట్రలు?..సోమవారం గుంటూరు జిల్లా, మంగళగిరి నియోజకవర్గం వైసీపీ ఆఫీస్ నుంచి ర్యాలీగా విద్యార్థులు



నాయకులతో గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలోఇచ్చిన హామీ మేరకు విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన, విద్యాదీవెన కింద ఇవ్వాల్సిన బకాయిలు, మెడికల్ కాలేజ్‌లు ప్రైవేటీకరణపై, నిరుద్యోగ యువతకు రూ.3,000ల భృతి చెల్లించాలని వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా యువజన అధ్యక్షులు ఉత్తేజ్ రెడ్డి, మంగళగిరి సమన్వయకర్త దొంతు రెడ్డి వేమారెడ్డి, మంగళగిరి నియోజకవర్గ యువజన అధ్యక్షులు షేక్ గౌస్, మంగళగిరి నియోజకవర్గ విద్యార్థి విభాగ అధ్యక్షులు పూలగం సందీప్ రెడ్డి, మంగళగిరి నియోజకవర్గ రూరల్ యువజన అధ్యక్షులు కొండమడుగుల గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 66 ఫిర్యాదులు

**విజయవాడ క్రైం, జూన్ 23, ప్రభాతవార్త:** ఎన్టీఆర్ కమీషనరేట్ సిపి రాజశేఖరబాబు ఆదేశాల మేరకు ప్రతి సోమవంరం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికను సోమవారం డిసిపి ఏబిటిఎస్ ఉదయరాణి నిర్వహించారు. దివ్యాంగులు, వృద్ధుల వద్దకు ఆమె నేరుగా వెళ్ళి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకొని, వాటిని సత్వరంగా పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. సోమవారం భూ వివాదాలకు, ఆస్థి తగాదాలకు, నగదు లావాదేవీలకు సంబంధించి-37, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించి-09, చోరీలకు సంబంధించి-03, కొట్లాటలకు సంబంధించి-08, మహిళా సంబంధిత నేరాలకు సంబంధించి-1, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు, సంఘటనలకు సంబంధించి-9, మొత్తం 66 ఫిర్యాదులును స్వీకరించారు. కార్యక్రమంలో ఆమెతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులను పరిష్కరించడంలో సహకారాన్ని అందించారు.



# పాలకుల నిర్లక్ష్యం..బాధితులకు శాపం

## ఎకొండూరు మండలంలో ఆగని కిడ్నీ వ్యాధి మరణాలు

**ఎ కొండూరు, జూన్ 23, ప్రభాతవార్త :** ఎన్టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు హరిజన వాడకు చెందిన గద్దల లాలయ్య (67) అనే దళితుడు కిడ్నీ వ్యాధితో బాదపడుతూ సోమవారం ఉదయం విజయవాడలోని ఒక ప్రయివేటు ఆసుపత్రిలో కనుమూశాడు. మృతుడు లాలయ్య వ్యవసాయ కూలీగా పనిచేస్తుండేవాడు. ఈ కిడ్నీ మహమ్మారి జబ్బు సోకడంతో వైద్య కోసం రూ.5లక్షల వరకు ఖర్చు చేసినట్లు భార్య గద్దల కుమారి కంటతడిపెట్టుకుని భర్తను కాపాడుకోలేకపోయిన వైనాన్ని సిపిఎం నేతల ముందు వాపోయింది. కిడ్నీ జబ్బుతో మృతి చెందిన లాలయ్య కుటుంబాన్ని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పానెం ఆనందరావు, పార్టీ సీనియర్ నాయకుడు ఆళ్ల రామిరెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కిడ్నీ వ్యాధి మరణాల నివారణలో గత వైసిపి ప్రస్తుత టిడిపి ప్రభుత్వాల నిర్లక్ష్యం పూర్తిగా శాపంగా మారిందని ఈ ఏడాది కాలంలో సుమారు 10మంది వరకు మృత్యువాత పడ్డారని వీరు తెలిపారు. ఈ మండలంలో కిడ్నీ మహమ్మారి నివారణకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించి, కిడ్నీ డాక్టర్‌ను అందుబాటులో ఉంచాలని కృష్ణాజలాల పైప్‌లైన్ నిర్మాణ పనులను వేగవంతం చేసి ఇంటింటికి కుళాయి, పైప్‌లైన్ ద్వారా కృష్ణాజలాలు వెంటనే సరఫరా చేయాలని మృతుడు లాలయ్య కుటుంబాన్ని వెంటనే ఆదుకోవాలని పి.ఆనందరావు, అమ్మిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# రైతులు నష్టపోకూడదన్నదే ముఖ్యమంత్రి ఆలోచన : ప్రత్తిపాటి

**యడ్లపాడు, జూన్ 23, ప్రభాతవార్త :** మార్క్ ఫెడ్ కేంద్రాలకుతరలించే పొగాకు విషయంలో రైతులు నిర్దేశ ప్రమాణాలు తప్పక పాటించాలని, నాణ్యమైన సరకు తీసుకువస్తే మంచి ధర లభిస్తుందని మాజీ మంత్రి శాసన



సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. రైతులు నష్టపోకూడదనే సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధచూపి మార్క్ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోళ్లు చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామ సమీపంలోని స్పైసెస్ పార్కులోకి మార్క్ ఫెడ్ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని రైతులు, అధికారులతో కలసి సోమవారం ఆయన పరిశీలించారు. అమ్మకానికి వచ్చిన పొగాకు బేళ్ల పరిశీలించి అధికారులకు కీలక సూచనలు చేసి రైతులను ఉద్దేశించి మాట్లాడారు. గతంలో గ్రామాలలో రెండు వేల నుండి మూడు వేల వరకు కొనుగోలు చేసిన విషయాన్ని రైతులు గ్రహించాలన్నారు. గతంలో పొగాకు రైతుల సమస్యలపై అసెంబ్లీవేదికగా సీఎమ్ దృష్టికి తీసుకెళ్లానని, అప్పుడే ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. భవిష్యత్తులో నల్ల బర్లీ పొగాకు సాగు నిషేధించడమైందన్నారు. రైతులు ఇకపై పొగాకు సాగుచేపట్టాలంటే కంపెనీలతో సమస్యలు రాకుండా రాతపూర్వక ఒప్పందాలు చేసుకోవాలని సూచించారు. పల్నాడు జిల్లాలో పొగాకుసాగు అధికంగా చేపట్టారని, 13మండలాలు, 72గ్రామాల పరిధిలో 8912ఎకరాల్లో సాగుచేశారని తెలిపారు. జిల్లాలో చిలకలూరిపేట, యడ్లపాడు మండలాల్లో అధికంగా సాగుచేసారన్నారు. చిలకలూరిపేటలో మరో కొనుగోలు కేంద్రం ప్రారంభించేలా ప్రభుత్వంతో మాట్లాడతానన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తానని, కొనుగోళ్లలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఇప్పటికే వ్యవసాయమంత్రితో మాట్లాడినట్లు చెప్పారు. సీఎమ్ దృష్టికి కూడా సమస్యలు తీసుకెళ్లి, రైతులకు ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. రైతుల్ని కాపాడలేని ఏ వ్యవస్థ మనుగడ సాధించదన్నారు. కొన్ని కంపెనీలు నష్టపోయిన రైతులకు న్యాయం చేయాల్సిందేనని, గతంలోనే చెప్పానని ఆ కంపెనీ ప్రతినిధుల్ని ప్రశ్నించినట్లు తెలిపారు. ఆయనతోపాటు జనసేన ఇన్ఛార్జీ తోట రాజారమేష్, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, కామినేని సాయిబాబు, జువ్వాజి మదన్మోహన్, కందుల రమణ, శ్రీనివాసరెడ్డి, నాగపూర్ణచంద్రరావు, పి వెంకయ్య, మండల, గ్రామ స్థాయి నాయకులు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

## నేడు ఎన్ఆర్జిఎస్ సోషల్ అడిట్పై ప్రజావేదిక సమావేశం

**యడ్లపాడు, జూన్ 23, ప్రభాతవార్త :** మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మంగళవారం ఉదయం మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము సోషల్ అడిట్ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వి హేమలతాదేవి తెలిపారు. 2024న25 సంవత్సరంగాను 18గ్రామ పంచాయి తీలలో జరిగిన ఉపాధి హామీ పనులకు ఈ నెల ఒకటవ తేది నుండి 23వ తేది వరకు నిర్వహించిన సామాజిక తనిఖీ బృందము వారు అడిట్ చేయటం జరిగిందన్నారు. తదుపరి 24వ తేది కార్యాలయం వద్ద బహిరంగ సమావేశం నిర్వహించి సమీక్షచేయటం జరుగుతుందన్నారు. కావున కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పక హాజరు కావాలని కోరారు.

## సిపిఐ పట్టణ, మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**పెదకూరపాడు, జూన్ 23 ప్రభాతవార్త :** పెదకూరపాడు మండల సిపిఐ కార్యదర్శిగా పఠాన్ నాగుల్మీరా, పెదకూరపాడు పట్టణ సిపిఐ కార్యదర్శిగా నేలపాటి ఏసుబాబు, పెదకూరపాడు





మండల సిపిఐ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం నాగుల్మీరా ఏసుబాబు మాట్లాడుతూ ముందుగా జిల్లా పార్టీకి నియోజకవర్గ సిపిఐ పార్టీకి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బలోపేతానికి కృషి చేస్తానని, ప్రజల సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామన్నారు.

## వీనుల విందుగా మహతీ స్వరసుధ భక్తి సినీ సంగీత విభావరి

**గుంటూరు కల్చరల్, జూన్ 23, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై మహతీ స్వరసుధ వ్యవస్థాపకులు పత్రి నిర్మల ఆధ్వర్యంలో సంస్థ రజతోత్సవాల్లోని ఆరవ కార్యక్రమంలో గాయనీ గాయకులు రాజ్యలక్ష్మి,



హేమామాలిని, రమణీ, ముకుంద ప్రియ, మనస్విని, ప్రద్యుమ్న, హరికృష్ణ, వలి, వీర రాఘవ, కృష్ణ ప్రసాద్లు అలనాటి ఆణిముత్యాలను వీనుల విందుగా గానం చేసి ఆహుతులను అలరించారు. వీరికి కీబోర్డుపై కె.రవిబాబు, తబల ఎస్.వెంకట్, ప్యాడ్స్ టి.ఈశ్వర్, వాయిద్య సహకారాన్ని అందించారు. గౌరవాతిథులుగా చిలకలూరిపేట తాటికోల ఆనంద్, రమాదేవి, చైర్మన్ ఆతుకూరి వెంకటలక్ష్మి, ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆతుకూరి సుబ్బారావు, ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు లు పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాలను ప్రారంభించారు.

## అవగాహన..లో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**గుంటూరు కల్చరల్, జూన్ 23, ప్రభాతవార్త :** ఆలోచనల కాలుష్యానికి అడ్డుకట్టగా ఆరోగ్యానికి పెట్టని కోటగా ఉండే యోగా సాధనను పరిపూర్ణ జీవనవిధానంగా మార్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని అవగాహన ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న యోగా శిక్షకులు, యోగాభ్యాసకులు మాట్లాడుతూ అన్నారు. సంస్థ కార్యాలయంలో యోగాజ్ఞాన సంపద యువతకు అవసరం అన్న అంశంపై పాల్గొన్నవారు చర్చించారు. అనంతరం హాజరైన వారు అరగంట సేపు యోగాసనాల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో యోగా భ్యాసకులు ఇంజనీర్ సదాశివమ్ మాట్లాడుతూ యోగజ్ఞాన సంపద ఇవాళ ముఖ్యంగా యువతకు చాలా అవసరమన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలలో 50శాతం ఫీజు రాయితీ కల్పించాలి

**చిలకలూరిపేట, జూన్23, ప్రభాతవార్త:** కార్పోరేట్, ప్రైవేటు విద్యాసంస్థలలో జర్నలిస్టలకు సంబందించిన వారి పిల్లలకు ఆ పాఠశాలలలో చదువుకోవటానికి 50శాతం ఫీజు రాయితీ



కల్పించాలని ఇటీవల పల్నాడు జిల్లా డిఈఓ ఉత్తర్వులు జారీచేశారు. ఈ ఉత్తర్వులను అమలు చేయాలని జిల్లాలోని అన్ని మండలాల యంఈఓలకు కూడా సర్క్యులర్ పంపించడం జరిగింది. దీనిని అమలు చేయాలని కోరుతూ సోమవారం పలువురు జర్నలిస్ట్లు, ఏఐవైఎఫ్ నాయకులు స్దానిక తహసిల్దార్ షేక్ మహ్మద్ హుస్సేన్, స్దానిక మండల విద్యాశాఖాధికారి2ను కలసి వినతిపత్రం అందచేశారు. అదేవిధంగా కార్పోరేట్ ప్రైవేటు విద్యాసంస్దలలో నిబంధనలకు విరుద్దంగా ఫీజులు వసూలు చేస్తున్నారని వారు ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. కొన్ని ప్రైవేటు పాఠశాలలలో కనీస సౌకర్యాలు కూడా లేవని అన్నారు. నిబంధనలు పాటించని సంస్దలకు అనుమతులు రద్దుచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు బి శ్రీనునాయక్, ప్రైవేట్ టీచింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చెన్నకేశవుల రాంబాబు, ఏఐవైఎఫ్ నాయకులు వెంకటేష్, మల్లిఖార్జున్, రాంబాబునాయక్, వెంకటబుల్లోడు, నాగరాజు, గోపినాయక్, ప్రసాద్నాయక్, శీనునాయక్, శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## డిఎస్సీకు ముందు ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించాలి

### ఎస్టియు రాష్ట్ర ఆర్థిక సంఘ కార్యదర్శి కె కోటేశ్వరరావు

**చిలకలూరిపేట, జూన్23, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ నిర్వహించినందున ఆగస్టులోపు పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుల స్దానంలో ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం తరుపున ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు రాష్ట్ర ఎస్టియు ఆర్థిక సంఘ కార్యదర్శి కె కోటేశ్వరరావు తెలిపారు. పట్టణంలోని ఎస్టియు ప్రాంతీయ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మే నెలలో జరిగిన పదోన్నతులలో మేనెల వరకు అయిన ఖాళీలలో సీనియర్ ఉపాధ్యాయులకు 13 కల్పించాలని కానీ డిఎస్సీ నియామకానికి ముందు ఆగస్టు వరకు ఉన్న వేకెన్సీలు అన్నీ 18 కల్పించాలని కోరారు. లేనిచో సీనియర్ ఊపాధ్యాయులు డిఎస్సీ వారికంటే జూనియర్గా మారే అవకాశం ఉందని తెలిపారు. ఉపాధ్యాయ బదిలీలలో ఖాళీలు లేక కొంతమంది సీనియర్ ఉపాధ్యాయులు క్లస్టర్ వేకెన్సీలు కోరుకున్నారు కావున డిఎస్సీ నియమాకాలకు ముందు సీనియర్ ఉపాధ్యాయులకు పాఠశాలలో స్దానం కల్పించి, డిఎస్సీ ఉపాధ్యాయులను క్లస్టర్ వేకెన్సీలో నియమించాల్సిందిగా వారు కోరారు. అదేవిధంగా బదిలీ లేక ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకు శాంక్షన్ పోస్టులోనే చేరినందుకు జీతాలు ఎటువంటి నిలుపుదల లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. మే నెలలో



నిర్వహించిన పదోన్నతులు, బదిలీలు సజావుగా ఉపాధ్యాయులు కోరుకున్న విదంగా రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ నిర్వహించడం పట్ల ఎస్టియు హర్షం వ్యక్తం చేసింది. ఈ సమావేశంలో ఎస్టియు రాష్ట్ర డైరీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు, ఎస్టియు నాయకులు వినుకొండ అక్కయ్య, మేకల కోటేశ్వరరావు, వి జయప్రకాష్, ముగ్బుల్ భాషా, దుర్గాప్రసాద్, జి కోటేశ్వరరావు, సతీష్కుమార్, బొంతా రవి, షేక్ మస్తాన్వలి, మల్లేశ్వరరావు, మహిళా కన్వీనర్ యం శారదా తదితరులు పాల్గొన్నారు.

## భాజపా ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్


**చిలకలూరిపేట, జూన్23, ప్రభాతవార్త:** పట్టణం లోని బిజెపి కార్యాలయంలో సోమవారం శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ కార్యక్రమం



నిర్వహించారు. ఈ సందర్బంగా డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆలోచనలు మనకు స్ఫూర్తినిస్తాయని, గొప్ప దూరదృష్టి ఉన్న నాయకుడు, ఆర్థిక, విద్య, వైద్య, మహిళల సాధికారత, దేశభద్రత తదితర రంగాలలో ఆయన ఆలోచనలు నేటికి ఆదర్శనీయమని తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు పవన్కుమార్ గాంధి, బిజెపి నాయకులు గోరంట్ల పిచ్చయ్య, ఆదిమూలం గురుస్వామి, బంగారు నాగరాజు, నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షుడు పోట్రు పూర్ణచంద్రరావు, నాయకులు మల్లెల శివనాగేశ్వర రావు, కస్తూరి వెంకటేశ్వర్లు, మహేష్, బ్రహ్మానందం, శివకోటిరెడ్డి, ఉప్పాల భాస్కరరావు, శ్రీనివాసరావు, రాజ్యలక్ష్మీ పాల్గొన్నారు.

## పురుగుమందు సేవించి వ్యక్తి ఆత్మహత్య

**నాదెండ్ల, జూన్23, ప్రభాతవార్త:** మండలంలోని నాదెండ్ల గ్రామంలో సినిమాహాల్ సెంటర్ ప్రాంతానికి చెందిన ఉరుము వెంకటేశ్వర్లు(44) ఆదివారం వ్యవసాయభూమిలో పురుగుమందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నట్లు నాదెండ్ల ఎస్ఐ జి పుల్లారావు తెలిపారు. అయితే అతను ప్రస్తుతం నరసరావుపేట పట్టణంలో కూలిపని చేసుకుంటూ నివాసం ఉంటున్నాడు. వెంకటేశ్వర్లుకు ఒక కూతురు ఉన్నది. ఆమె నరసరావుపేట మండటం గోనెపూడిలో నివసిస్తుంది. ఉరుము వెంకటేశ్వర్లుకు నాదెండ్లలో 0.75సెంట్లు వ్యవసాయభూమి ఉన్నది.



గత రెండు సంవత్సరాలుగా ఆ భూమిని అతని బందువు నాగమల్లేశ్వరరావుకు కౌలుకు ఇస్తున్నాడు. ఆదివారం మధ్యాహ్నం నాదెండ్ల గ్రామంలో ఉంటున్న అతని అన్న శ్రీనివాసరావు ఇంటికి వెళ్లాడు. ఆ కుటుంబసభ్యులతో తన సమస్యలన్నింటిని చెప్పుకున్నాడు. అనంతరం నాదెండ్లలోని వ్యవసాయభూమికి వెళ్లి పురుగుమందు తాగిన తరువాత స్ధానికులు ఆతనిని నరసరావుపేట మహాత్మాగాంధి ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం ఉదయం వెంకటేశ్వర్లు మరణించాడని ఎస్ఐ తెలిపారు. నాదెండ్ల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మాచర్ల సర్వేయరు సాల్మన్రాజుకు ఘనసన్మానం

**మాచర్ల, జూన్ 23 ప్రభాతవార్త:** మాచర్ల మండల సర్వేయరుగా ఇటీవల నూతన బాధ్యతలు చేపట్టిన సాల్మన్రాజును తెలుగుదేశం పార్టీ నాయకులు, దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్, టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు మామిడి రవికుమార్, టీడీపీ జమ్మలమడక మాజీ ఎంపీటీసీ పరిమళ రాజారావులు మాచర్ల తహశీల్దారు కార్యాలయంలో సాల్మన్రాజును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

# నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించాలి

**బాపట్ల, జూన్23, ప్రభాతవార్త:** పిజిఆర్ఎస్ లో ఫిర్యాదు చేసిన ప్రతి అర్జీదారుని సమస్య పరిష్కారమైన తదుపరి లిఖితపూర్వకంగా తెలుగులోనే బదులు ఇవ్వాలని జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ అన్నారు. పి



జి ఆర్ ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ అధ్యక్షతన నిర్వహిం చారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు లిఖితపూర్వకంగా అధికారులకు వినతిపత్రాలను అందించారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ అభ్యర్థించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే పరిష్కరిస్తామని జిల్లా రెవెన్యూ అధికారి హామీ ఇచ్చారు. గడువులోగా అర్జీలు పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. పెండింగ్ లో లేకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిష్కరించిన తదుపరి వారికిచ్చే ధ్రువీకరణ పత్రం తెలుగులోనే ఉండాలన్నారు. 70 శాతం అర్జీలకు సక్రమంగా సమాధానం ఇవ్వడం లేదని ఆయన చెప్పారు. పీజీఆర్ఎస్ అర్జీలపై నిర్లక్ష్యం ఉండరాదన్నారు. అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన పలు సూచనలు చేశారు. పిజిఆర్ఎస్ అర్జీలపై ఆడిట్ నిర్వహించాలన్నారు. ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి గ్లోరియా, ఉప కలెక్టర్ లవన్న, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టంతో చదివితే సత్ఫలితాలు సాధించవచ్చు

### -విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కొలను మంగనాథరావు

**పొన్నూరు, జూన్ 23, ప్రభాతవార్త:** ఇష్టంతో చదివితే సత్ఫలితాలు సాధించవచ్చని విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కొలను మంగనాథరావు



అన్నారు. స్థానిక శ్రీరామా మునిసిపల్ ఉన్నత పాఠశాలలో 2025 మార్చి పదోతరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మంగనాథరావు మాట్లాడుతూ చదువు ద్వారానే అసమానతలు తొలగిపోతాయని, ప్రతి ఒక్కరూ ఇష్టంతో చదివి ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన చేస్తుందన్నారు. పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి ప్రభుత్వాలు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తుందన్నారు. పదో తరగతిలో పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన పి.జ్యోత్స్నశ్రీ, శ్రీలత, జి.వి.ప్రవీణ్లకు వరుసగా రూ.10వేలు, రూ.6వేలు, రూ.4వేలు అందజేశారు. ఈ నగదు పారితోషికాలను మంగనాథరావు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.జయకుమార్ మాట్లాడుతూ మంగనాథరావు పాఠశాలలో సుదీర్ఘకాలం పనిచేసి, ఎందరో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించారన్నారు. పాఠశాల మీద ఉన్న మమకారంతో, విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు పారితోషికాలను ఇవ్వడం అభినందనీయ మన్నారు. పాఠశాల తరపున మంగనాథరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధానోపాధ్యాయుడు కాకుమాను లాజర్బాబు, ఉపాధ్యాయులు సిహెచ్ నాగశ్రీనివాసరావు, ఎం.వి.గౌతమ్, వి.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే నెల 13న అల్లసాని పెద్దన చేసిన రసాభాసపై చర్చ

**పొన్నూరు, జూన్ 23, ప్రభాతవార్త:** మాసం మాసం మానసోల్లాసం సాహితీ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో వచ్చే నెల 13న అల్లసాని పెద్దన చేసిన రసాభాసపై చర్చ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రేపల్లె శ్రీ శృంగేరి శంకర మఠం లో సాయంత్రం 6.30గంటలకు ప్రఖ్యాత హనుమదుపాసకులు అన్నదానం చిదంబర శాస్త్రి ప్రసంగిస్తారనితెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగు భాషాభిమానులు, సాహితీప్రియులు, సాహిత్యాభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంస్థ నిర్వాహకులు కోరారు.

## పిజిఆర్ఎస్కు 9ఫిర్యాదులు

### -తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్

**పొన్నూరు, జూన్ 23, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్)కు తొమ్మిది అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ తెలిపారు. వీటిలో రెవెన్యూకు సంబంధించి-5, ఇరిగేషన్కు సంబంధించి-1, సర్వేకి సంబంధించి మూడు అర్జీలు అందినట్లు తెలిపారు. పిజిఆర్ఎస్కు వచ్చిన అర్జీలను ఆయా శాఖలకు పరిష్కారం నిమిత్తం పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ ఆలేటి మాధవి, మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మొగదాటి శ్రీనివాస్, ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## వేడుకగా అక్కిరెడ్డి జన్మదిన వేడుకలు

**మాచర్ల, జూన్ 23 ప్రభాతవార్త:** మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, యూత్ ఐకాన్ జూలకంటి అక్కిరెడ్డి



జన్మదిన వేడుకలు ఆదివారం రాత్రి పొద్దేపోయే వరకు నియోజకవర్గ వ్యాప్తంగా ఎంతో ఘనంగా జరిగాయి. ముందుగా సాగర్ చెక్పోస్టు వద్ద నుంచి భారీ వాహన శ్రేణితో తాళ్లపల్లి, స్థానిక రింగురోడ్డు, పార్కు సెంటర్ వరకు అభిమానులు ర్యాలీ నిర్వహించారు. అక్కిరెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. పెద్దసంఖ్యలో వచ్చిన కూటమి నాయకులు, కార్యకర్తల సమక్షంలో భారీ కేకు కట్ చేశారు. అనంతరం నెహ్రూనగర్ రెండోలైన్, జీవీ గ్రాండ్ వద్ద అక్కిరెడ్డి చేతుల మీదుగా మిత్రులు, శ్రేయోభిలాషులు భారీ కేకులు కట్ చేయించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాచర్ల పట్టణంలో అడుగడుగునా జయధ్వానాలతో, భారీ బాణాసంచా కాల్చి అక్కిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిఎపారు. ఈ సందర్భంగా తన జన్మదిన వేడుకలు నిర్వహించి, శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు, మిత్రులకు, శ్రేయోభిలాషలకు అక్కిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## రాజకీయ నాయకులతో కలిసి వెలుగు సిసి ఫిర్యాదు

**కర్లపాలెం, జూన్23, ప్రభాతవార్త:** కర్లపాలెం మండల వెలుగు కార్యాలయంలో అంతర్గత కుమ్ములాటలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ఇటీవల చోటు చేసుకున్న పలు సంఘటనలు ఆధిపత్య పోరుకు దారిచూపాయి. సీసీ అండతో




ఒక యానిమేటర్ మరొక యానిమేటర్ పై దాడి చేసింది అనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో బాపట్లలో జిల్లా కలెక్టర్ కు కర్లపాలెం సీసీ సోమేశ్వరి బీజేపీ నాయకులతో కలిసి ఫిర్యాదు చేసింది. వాస్తవంగా ఒక ప్రభుత్వ ఉద్యోగి రాజకీయ నాయకులతో కలిసి ఫిర్యాదు చేయటం ఇంతవరకు ఎక్కడా జరగలేదు. ఒకవేళ ఆమెకు జరిగిన అన్యాయానికి ఫిర్యాదు చేయాలంటే ఆ శాఖ పీడి లేదా కలెక్టర్కు నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. ఇలా రాజకీయ నాయకులతో కలిసి ఫిర్యాదు చేయడం పట్ల ప్రభుత్వ ఉద్యోగులే ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. తనను ఏపీఎం శ్రీనివాసరెడ్డి వేదిస్తున్నారని వెలుగు శాఖలో ఎన్నో అక్రమాలు జరిగాయని వాటిని నిగ్గు తేల్చాలని ఆమె ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అసలు ఆమె వచ్చిన దగ్గరనుంచి ఎంతో అవినీతి చేసిందని ఇటీవల జరిగిన పలు సంఘటనల ద్వారా అది బయటపడుతూ ఉండటంతో ఎక్కడ ఆమె చేసిన అవినీతి బయట పడుతుందో అని మరలా తిరిగి ఆమె జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిందని పలువురు వెలుగు ఉద్యోగుల ఆరోపిస్తున్నారు. దీనిపై ఇప్పటికైనా ఉన్నతాధికారుల దృష్టి సారించి వెలుగు శాఖలో నెలకొన్న పరిస్థితులను సక్కదిద్దాలని కోరుతున్నారు.

## డ్వాక్రా గ్రూప్ సభ్యులను మోసం చేసిన యానిమేటర్పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు ఫిర్యాదు

**నరసరావుపేట టౌన్, జూన్ 23 ప్రభాతవార్త :** రాజుపాలెం మండలం ఇనిమెట్ల గ్రామంలో నాగమ్మ అనే డ్వాక్రా గ్రూపు సభ్యులు వద్ద యానిమేటర్ మస్తాన్వలికి రూ.8.40 లక్షలు ఇచ్చి మోసం చేయడం జరిగిందని అతనిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. వివరాలను ఎమ్మార్పీయస్ అధ్యక్షులు మీరయ్య తెలియజేశారు. మోసం చేసిన మస్తాన్వలిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. డ్వాక్రా గ్రూపు సభ్యులు తమ ఇబ్బందులను బ్యాంక్ అధికారులకు, పోలీసులకు తెలియజేశారని, వారికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## యువత పోరుకు భారీగా తరలిన వైకాపా క్యాడర్


**కర్లపాలెం, జూన్23, ప్రభాతవార్త:** బాపట్ల వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన యువత పోరు నిరసన కార్యక్రమానికి కర్లపాలెం మండలం



నుంచి యువకుల భారీగా తరలి వెళ్లారు మండల కన్వీనర్ ఎల్లావుల ఏడుకొండలు యువజన కన్వీనర్ చిక్కాల సాగర్ ఆధ్వర్యంలో రాష్ట్ర యువజన కార్యదర్శి జయభారత రెడ్డి ర్యాలీలో పాల్గొనగా మండల పరిధి నుంచి వైసిపి యువకులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు ఈ సందర్భంగా చిక్కాల సాగర్ మాట్లాడుతూ నిరుద్యోగ భృతి ఇస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చి దానిని పూర్తిగా విస్మరించారన్నారు ఈ నిరసన ద్వారా అయినా ముఖ్యమంత్రి కళ్ళు తెరవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు బెనర్జీ నాగరాజు రెడ్డి పేరాల వెంకట సురేష్ సర్పంచులు నాని శ్రీనివాస్ రెడ్డి ఆల రవి నాదెండ్ల భాను ప్రసాద్ మార్పు రత్నం ఇమ్రాన్ షంషేర్ తదితరులు పాల్గొన్నారు

## పురస్కార గ్రహీతకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అభినందన

**నరసరావుపేట, జూన్ 23 ప్రభాతవార్త :** పట్టణానికి చెందిన వలిశెట్టి నరసింహారావును ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్బాబు సోమవారం స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ నరసింహారావు తన వ్యాపార వ్యవహారాలను చూసుకుంటూ తెలుగుదేశంపార్టీకి సేవలందిస్తూ ముందుకు వెళ్తున్నారని తెలిపారు. అదే విధంగా సమాజ సేవా కార్యక్రమాలలోనూ ఆయన ఎల్లప్పుడు ముందుంటారని, తనకు తోచిన విధంగా సహకారం అందించడం సంతోషమన్నారు. ఆయన సేవలను గుర్తించి హైదరాబాద్లో విశ్వ ఆర్ట్ కళాక్షేత్ర ఫౌండేషన్ నంది పురస్కార అవార్డును అందజేయడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్బాబు తెలియజేశారు.

## కూచిపూడి నృత్యంలో జాతీయస్థాయి ప్రతిభను చాటిన స్టెమ్ స్కూల్ విద్యార్థులు

**గుంటూరు విద్య, జూన్ 23, ప్రభాతవార్త :** స్థానిక విద్యానగర్లోని స్టెమ్ స్కూల్ విద్యార్థినులు జాతీయస్థాయిలో జరిగిన కూచిపూడి నృత్య పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను చూపి జాతీయస్థాయిలో సత్తాచాటారని స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ రెవ.ఫాదర్ భరత్రెడ్డి పేర్కొన్నారు. భారతదేశంలోని అతిపెద్ద కూచిపూడి నృత్యప్రదర్శనలో 4218మంది పాల్గొనగా, అందులో స్టెమ్ స్కూల్ విద్యార్థులైన సిహెచ్ సంజన, సిహెచ్ జస్మిత లు అత్యుత్తమ ప్రతిభను చాటారని ఆయన పేర్కొన్నారు. గిన్నిస్ వరల్డ్ రికార్డు భాగస్వామ్యంలో ప్రతిభ చాటిన స్టెమ్ స్కూల్ విద్యార్థులను ఈ సందర్భంగా స్కూల్ వైస్ ప్రిన్సిపల్ అనుపమ సిస్టర్స్ అభినందనలు తెలిపారు. పిల్లలకు చదువుతో పాటు శారీరక, మానసిక దృఢత్వానికి క్రీడా సాంస్కృతిక పోటీలు ఎంతగానో దోహదపడతాయని ఈ సందర్భంగా భరత్రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల జరిగిన టైక్వాండో పోటీల్లో రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు బంగారు పతకాలను కైవశం చేసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.



## విద్యుత్తు చట్ట సంస్కరణ ప్రైవేటీకరణను ఆపాలి : సిపిఎం డిమాండ్

**తాడేపల్లి, జూన్ 23, ప్రభాతవార్త :** విద్యుత్ చట్ట సంస్కరణ బిల్లు పార్లమెంట్లో ఆమోదం కాకపోయినా, విద్యుత్ చట్ట సంస్కరణలు పేరుతో ప్రజలపై భారాలు వేసే విధానాన్ని ఉపసంహరించుకోవాలని, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎంటిఎంసీ పరిధిలోని గుండిమెడ గ్రామంలో సోమవారం సాయంత్రం సీపీఎం శ్రేణులు స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు మాట్లాడుతూ నిరంకుశ వైఖరితో నరేంద్రమోడీ ప్రభుత్వం విద్యుత్ చట్ట సంస్కరణలు చేస్తుందని విమర్శించారు. చట్ట సంస్కరణల పేరుతో వ్యవసాయరంగాన్ని దెబ్బతీసే విధంగా రైతులపై భారాలు వేసే విధంగా స్మార్ట్ మీటర్లు పెట్టే ప్రక్రియను ఆపాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం తాడేపల్లి మండల నాయకులు దోకిపర్తి రాజేంద్రబాబు, ఎన్.విజయరాజు, ఎన్ చిన్న, గుండిమెడ ఏసురత్నం, జెట్టి దేవదాసు, పల్లె శివయ్య, గుండిమెడ నాగేష్, దొరబాబు, ఎం.కృష్ణ, జి.నాగేశ్వరరావు, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

# జంటహత్య కేసును చేదించిన పోలీసులు

**తెనాలి, జూన్ 23 (ప్రభాతవార్త) :** సంచలనం రేకెత్తించిన జంట హత్యల కేసును పోలీసులు చేదించారు. పరిమి రోడ్డులో ఒంటరిగా ఉంటున్న వృద్ధ మహిళలు రాజేశ్వరి, అంజమ్మలను అత్యంత



దారుణంగా హత్య చేసిన కేసులో కీలక సూత్రధారి మారీసుపేటకు చెందిన ఇన్సూరెన్స్ ఏజెంట్, పెరవలి కుసుమకుమారిగా పోలీసులు నిర్ధారించారు. ఆటో డ్రైవర్ గోపి మరో మైనర్ బాలుడుతో కలిసి పక్కా ప్రణాళికతోనే ఆమె ఈ ఘాతుకానికి పాల్పడినట్లు డిఎస్పీ బి.జనార్ధనరావు తెలిపారు. త్రీటౌన్ పోలీస్ స్టేషన్లో సోమవారం డిఎస్పీ మాట్లాడుతూ నిందితుల వివరాలను తెలియజేశారు. డొంకలో అప్పుడు కంపెనిపై భాగంలో ఉంటున్న వియ్యపురాళ్ళయిన రాజేశ్వరి, అంజమ్మల ఒంటిపై ఉన్న బంగారం, నగదు కోసమే నిందితులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు డిఎస్పీ జనార్ధనరావు తెలిపారు. కీలక సూత్రధారి కుసుమకు గతంలో ఇదే తరహాలో జరిగిన మరో హత్య కేసులో సంబంధం ఉన్నట్లు చెప్పారు. జంట హత్యల కేసు విచారిస్తుండగా గతంలో చేసిన మరో హత్య ఉదంతం వెలుగులోకి వచ్చినట్లు చెప్పారు. అరెస్టు చేసిన త్రీటౌన్ సిఐ రమేష్‌బాబుతో పాటు సిబ్బందిని డిఎస్పీ బి.జనార్ధనరావు అభినందించారు.

# ఇండియన్ రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్‌గా ఎం.ఆర్.శేషగిరిరావు

**నరసరావుపేట టౌన్, జూన్ 23 (ప్రభాతవార్త) :** ఇండియన్ రెడ్ క్రాస్ పల్నాడు జిల్లా ఛైర్మన్‌గా ఎం.ఆర్.శేషగిరిరావు ఎంపికయ్యారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. జిల్లా రెవిన్యూ




అధికారి మురళీ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఆంధ్ర పరిశీలకులు రామచంద్రరాజు కార్యక్రమానికి హాజరయ్యారు. మాజీ చైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి గత మూడు సంవత్సరాలుగా రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లాలో నిర్వహించినటువంటి సేవా కార్యక్రమాలు, ఫైనాన్షియల్ రిపోర్టును సమర్పించారు. ఛైర్మన్ గా ఎం.ఆర్.శేషగిరిరావు, వైస్ ఛైర్మన్ గా కె.ఎం.ఎ.వి.శ్రీనివాసగుప్తా, కోశాధికారిగా డాక్టర్ నంద్యాల రాంప్రసాద్‌రెడ్డి, డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి, బత్తుల మురళీ, డాక్టర్ స్వజన, భుజంగరావు, విన్సెంట్‌పాల్, మేనేజింగ్ కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు. డిఆర్‌ఓ మురళీ వారిచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో 2022 నుండి 2025 వరకు సేవలందించిన డాక్టర్ కంజుల జగన్‌మోహన్ రెడ్డి, కమిటీ సభ్యులకు సన్మానం చేశారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు కోరుకుంటున్నారు : మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట, జూన్ 23 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన అచ్చి శివకోటి మర్యాదపూర్వకంగా డాక్టర్ గోపిరెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు వారిరువురిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సిఎం స్థానంలో చంద్రబాబునాయుడు ఉన్నప్పటికీ ప్రజలు జగన్‌ను ఆరాధిస్తున్నారని తెలిపారు. జగన్‌ను ఓడించి పొరపాటు చేశామనే భావన ప్రజల్లో ఉందన్నారు. రాబోయే రోజుల్లో వైఎస్సార్‌సీపీ తిరిగి విజయం సాధిస్తుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

**మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డిని కలిసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెల్దాఫ్లోరెన్స్ ...**

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ



అంగన్‌వాడీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెల్దాఫ్లోరెన్స్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో వైఎస్సార్‌సీపీ బలోపేతానికి, విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుజాతపాల్, మల్లెల అనీల, విజయలక్ష్మి, ఉమా, పార్టీ నాయకులు ఉన్నారు.

# షర్మిల పర్యటన జయప్రదం చేయండి

## -కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు సాంబశివుడు పిలుపు

**తెనాలి, జూన్ 23 (ప్రభాతవార్త) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి బుధవారం గుంటూరులోని జిల్లా పార్టీ కార్యాలయానికి వస్తున్న సందర్భంగా కాంగ్రెస్ వాదులందరూ పెద్ద ఎత్తున పాల్గొని తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ చందు సాంబశివుడు విజ్ఞప్తి చేశారు. సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావటానికి, పార్టీ బలోపేతానికి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి రాష్ట్ర వ్యాప్త పర్యటనలో భాగంగా ఈనెల 25న గుంటూరులోని జిల్లా కా ంగ్రెస్ కార్యాలయంలో కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నారని, ఈ సమావేశంలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, అలాగే కార్యకర్తల సమస్యలు క్షేత్రస్థాయిలో నూతన నాయకత్వాన్ని ప్రోత్సహించటం, ఇతర పార్టీల్లోకి వెళ్ళిన నాయకులు, కార్యకర్తలను ఆహ్వానించటం లాంటి చర్యల గురించి ఆ సమావేశంలో చర్చించటం జరుగుతుందని డాక్టర్ చందు సాంబశివుడు తెలిపారు. పట్టణ మరియు రూరల్, కొల్లిపర, మండలాల నుండి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పొన్నూరు నాగసూర్య శశిధర్, ఉపాధ్యక్షులు గుర్రపు ద్వారకా శ్రీనివాస్, మండల కాం గ్రెస్ అధ్యక్షులు కర్లపూడి బుల్లియ్య, పెనుగొండ శివకుమార్, భీమా రమేష్, స్టీవెన్‌బాబు, అయ్యప్ప, కె.కోటేశ్వరరావు, సుబ్బారావు, కార్తీక్, వీరాస్వామి, కృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వరి విత్తనాలను సబ్సిడీపై రైతులకు అందించాలి

**కొల్లూరు, జూన్ 23 (ప్రభాతవార్త) :** మండల కేంద్రమైన కొల్లూరులోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సోమవారం మండల వ్యవసాయశాఖ అధికారి వి.నరేంద్రబాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ కొల్లూరు మండల పరిధిలో రైతు సేవ కేంద్ర సిబ్బందికి రివ్యూ నిర్వహించి రైతు సేవ కేంద్రంకు వచ్చిన వరి విత్తనాలను సబ్సిడీపై రైతులకు అందించాలని తెలియజేశారు.



అదే విధంగా రైతు సేవ కేంద్రం పరిధిలో రైతులకు అందుబాటులో ఉండి, రైతులకు సలహా సూచనలు ఇవ్వాలని కోరారు. మండల హార్టికల్చర్ అధికారి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ ఫామ్ ఆయిల్ రైతులు వారి అప్లికేషన్లను హెచ్ఓ ఆఫీస్ నందు అందించాలని, అరటి వేసిన రైతులు టిష్యూ కల్చర్‌కి అనుసంధానం కావాలని వాటి ప్రాముఖ్యతను రైతు సేవా సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ విస్తరణ అధికారులు, విఏఏలు, విహెచ్ఎలు, ఎంపీఈవోలు, పీవోస్ తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

## -ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శివసాంబిరెడ్డి

**కొల్లిపర, జూన్ 23 ప్రభాతవార్త:** కౌలు రైతుల సమాచారాన్ని తీసుకుని గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు



శివసాంబిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రం కొల్లిపర తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సిద్ధార్ధకు రైతు సమస్యలపై రైతు సంఘం నాయకులు వినతి పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులతో పాటు కౌలు రైతులకు కూడా పెట్టుబడి సాయం రూ.20 వేలు ఇప్పించాలన్నారు. వినతిపత్రం అందించిన వారిలో కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి కోటా చంద్రశేఖర్, బీజేపీ మండలపార్టీ అధ్యక్షుడు మండ్రు మురళి తదితరులు పాల్గొన్నారు.

# మురుగునీటిని తొలగించి బ్లీచింగ్ చల్లించాలి : ఎంపీడీఓ విజయలక్ష్మీ

కొల్లిపర, జూన్ 23 ప్రభాతవార్త: కాల్వల్లో ఉన్న మురుగునీటిని తొలగించి బ్లీచింగ్ చల్లించి దోమల మందును పిచికారీ చేయించాలని ఎంపీడీఓ విజయలక్ష్మీ అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బంది.. పంచాయతీ కార్యదర్శులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మీ



మాట్లాడుతూ గ్రామాల్లో చెత్తా..చెదారం పేరుకుపోకుండా చూచుకోవాలన్నారు. సమావేశంలో ఈవోపిఆర్‌డి భార్గవ్, పరిపాలనాధికారి ప్రతాపరెడ్డి, సీనియర్ అసిస్టెంటు శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు

**కొల్లిపర, జూన్ 23 ప్రభాతవార్త:** దేశ సమైఖ్యత..సమగ్రతల కోసం ప్రాణాలర్పించిన నిస్వార్ధ దేశ భక్తుడు..జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ బలిదాన దివస్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం కొల్లిపర భారతీయ జనతాపార్టీ



తరపున ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్య క్షుడు మండ్రు మురళీ, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మునగాల కృష్ణమూర్తి, పార్టీ నాయకులు డి.వి.ఎస్ అశ్వనీకుమార్, వరికూటి రామకృష్ణ, సిహెచ్.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తల నియామకానికి దరఖాస్తు చేసుకోవాలి

**రాజుపాలెం, జూన్ 23 ప్రభాతవార్త :** ఆశా కార్యకర్తల నియామకానికి దరఖాస్తు చేసుకోవాలని డాక్టర్ రవితేజ నాయక్ సోమవారం కోరారు. మండలంలోని రెడ్డిగూడెం-1, మొక్కపాడు-1 ఆశా కార్యకర్త పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అర్హులైన వారు ఈ నెల 27వతేదీ లోగా ఆరోగ్య కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వైద్యాధికారి రవితేజనాయక్ మాట్లాడుతూ ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకునేవారు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. అర్హులు దరఖాస్తు పాటు గ్రామ ఆరోగ్య, పారిశుద్ధ్య కమిటీ సమావేశం నిర్వహించిన తీర్మానం కాపీని జతపరచాలని డాక్టర్ రవితేజ నాయక్ కోరారు.

# ఏ ఐ స్టూడెంట్ గైడ్ పుస్తకావిష్కరణ

**పెదనందిపాడు జూన్ 23. (ప్రభాతవార్త) :** పెదనందిపాడు కాలేజీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్



కళాశాల ఎమ్.సి.ఎ శాఖాధిపతి. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ . డాక్టర్ జి.వీర రాఘవయ్య విద్యార్థుల కొరకు వ్రాసిన "ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్:ఎ స్టూడెంట్స్ గైడ్"అనే పుస్తకాన్ని కళాశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో అతిదులు పెదనందిపాడు తహసిల్దార్ హేనా ప్రియ. కళాశాల పాలకవర్గ విశ్రాంత విజిలెన్స్ ఏ ఎస్ పి.పి. కాళహస్తి సత్యనారాయణ. డిప్యూటీ తహసిల్దార్ షేక్ కరిముల్లా. ఎన్. సి. సి ఆఫీసర్ డాక్టర్ పాతూరి శ్రీనివాస్ లు ఆవిష్కరించారు అనంతరం. రచయిత ను అభినందించారు. ఈ సందర్భముగ పుస్తక రచయిత డా జి.వీర రాఘవయ్య మాట్లాడుతూ ఎ.ఐ అనేది శాస్త్రీయ పరిశోధనకు ఇచ్చిన పేరు అని, ఈ రోజు ప్రపంచమంతా ఎ.ఐ గురించి మాట్లాడుతున్నది అని, ఎఐ ద్వారా మానవ మేధస్సుకు అందని ఎన్నో నూతన ఆవిష్కారణలు జరుగుచున్నవి అన్నారు. ముఖ్యముగా ఎఐ విద్యార్థులందరి కోర్సులలో ఒక ముఖ్యమైన సబ్జెక్టు అయినది అని, అలాగే తన పిహెచ్.డి. వర్క్ కూడా ఎఐ లో పూర్తి చేశాను అని తెలియజేస్తూ ఈ పుస్తకంలో ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ లోని ముఖ్యంశాలను విద్యార్థులకు ఒక దిక్సూచిగా పొందు పరిచినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు .

# ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ రుణాలు

**అమరావతి, జూన్ 23, ప్రభాతవార్త :** ఆర్థిక సంవత్సరం 2025లో ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ వినియోగదారుల దీర్ఘకాలిక పొదుపు ప్రణాళికకు ఎలాంటి అంతరాయం కలిగించకుండా జీవితభీమా దీర్ఘకాలిక ఉత్పత్తి పాలసీ వ్యవధిలో నగదు సవాళ్లను ఎదుర్కొనకుండా పాలసీ సరెండర్ విలువలో 80శాతం వరకు రుణాన్ని 42,700 మందికి పంపిణీ చేసింది.

# నేటితరం యువతకు డా॥నాయుడమ్మ ఆదర్శం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూన్23, ప్రభాతవార్త:** సుప్రసిద్ధ శాస్త్రవేత్తగా ప్రజల మన్ననలు పొందిన పద్మశ్రీ డా॥ యలవర్తి నాయుడమ్మ నేటి తరం యువతకు ఆదర్శంగా నిలుస్తారని పలువురు వక్తలు పేర్కొన్నారు. వర్సిటీలో డా॥ యలవర్తి నాయుడమ్మ సైన్స్ అండ్ టెక్నాలజీ




ఫౌండేషన్ ఆధ్వర్యంలో 40వ వర్ధంతి కార్యక్రమం సోమవారం వర్సిటీలో జరిగింది. ఈ కార్యక్రమానికి డా॥ యలవర్తి నాయుడమ్మ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫౌండేషన్ అధ్యక్షులు యడ్లపాటి రఘునాథబాబు సభాధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామంలో జన్మించి నేటితరం శాస్త్రజ్ఞులకు ఆదర్శప్రాయునిగా నిలిచారని పేర్కొన్నారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న పొన్నూరు ఎంఎల్ఏ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ డా॥ నాయుడమ్మ లోని ఆకుంఠిత దీక్ష, పట్టుదలను విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు. తాత్కాలిక వీసి ఆచార్య కె.గంగాధరరావు మాట్లాడుతూ స్వయంకృషితో ఎదిగిన వారిలో నాయుడమ్మ ముందువరుసలో నిలుస్తారని పేర్కొన్నారు. సిఎస్ఐఆర్, సిఎల్ఐఆర్ ఛీఫ్ సైంటిస్ట్ డా॥స్వర్ణ వి.కాంత్, కుమార్ పంప్స్ అధినేత కొత్తా సుబ్రహ్మణ్యం, అరవింద్, డా॥ యలవర్తి నాయుడమ్మ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫౌండేషన్ సెక్రటరి యలవర్తి పవన్‌కుమార్ వందన సమర్పణ చేశారు. ముందుగా డా॥నాయుడమ్మ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన పేరుతో ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది.

# భాజపా కార్యాలయంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు

గుంటూరు విద్య, జూన్ 23, ప్రభాతవార్త : బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరపతిరావు ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల



మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య వక్తగా పార్లమెంట్ సంయోజక్ భీమినేని చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశ సమైక్యత, సమగ్రతల కోసం ప్రాణాలర్పించిన నిస్వార్థ దేశభక్తులు, జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. అఖండ భారత్ కోసం ప్రాణాలర్పించిన మహోన్నత నాయకుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ భారతీయ జనసంఘ్ స్థాపన ద్వారా భారతీయ జనతాపార్టీకి సైద్ధాంతిక పునాదిని వేసింది ముఖర్జీ గారే. అఖండ భారత్‌కోసం ఆయన చేసిన చారిత్రాత్మక పోరాటం దేశచరిత్రలో గొప్పగా నిలిచిపోతుంది. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ కాశ్మీర్ విషయంలో నెహ్రూ ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాలను ఎండ కడుటూ పెద్దపోరాటాన్ని తీశారని దాని ఫలితమే కాశ్మీర్ కోసం వారు ప్రాణత్యాగాన్ని చేయాల్సి వచ్చిందన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ కాశ్మీర్ విషయంలో ఆర్టికల్ చేసి వికసిత్ భారత్ సాకారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమం అనంతరం జిల్లా కార్యాలయం ఆవరణలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ కి గుర్తుగా మొక్కలు నాటడం జరిగింది. కార్యక్రమంలో మాజీ శాసనసభ సభ్యులు దారా సాంబయ్య, బిజెపి రాష్ట్ర హెడ్‌క్వార్టర్ ఇన్‌చార్జీ మకుటం శివ, పల్నాడు జిల్లా ఇన్‌చార్జీ కొక్కెర శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర పబ్లిసిటి అండ్ లిటరేచర్ డిపార్ట్‌మెంట్ ప్రముఖ్ పాలపాటి రవికుమార్, సీనియర్ నాయకులు నేరెళ్ళ మాధవరావు, ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల నాగేంద్ర యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చరక కుమార్ గౌడ్, కార్యక్రమ కోకన్వీనర్స్ మార్తా నరేంద్ర, తోట శ్రీనివాసరావు, నారాయణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మంత్రి సుగుణ, జిల్లా కార్యదర్శి దానబోయిన శివయ్య, ఎస్సీ మోర్చా అధ్యక్షులు దారా అంబేద్కర్, రాష్ట్ర మీడియా సెల్ కో-కన్వీనర్ వెలగలేటి గంగాధర్, మండల అధ్యక్షులు తంగా లక్ష్మణరావు, వక్కలగడ్డ తిరుమలరావు, మల్లాల లక్ష్మణ్ గౌడ్ నాయకులు అప్పిశెట్టి రంగారావు, ఈమని మాధవరెడ్డి, తానుచింతల అనిల్, దేసు సత్యనారాయణ, షేక్ సాంబశివరావు, భజరంగ్ రామకృష్ణ, కృష్ణ చైతన్య, రాజు, స్టాలిన్, యశ్వంత్, నాగేశ్వరరావు, సిద్దే సురేష్, రాజా, అజయ్ కృష్ణ, బాబ్జి, రమణ, తుపాకుల చంద్రశేఖర్, తిరుపతి రాయుడు, పలకలూరి శ్రీనివాస్, ఇండ్ల శ్రీధర్, రామచంద్రరావు, విమలాదేవి, శారద, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

# వార్డుల్లో ఎమ్మెల్యే నసీర్ విస్తృత పర్యటన

**గుంటూరు తూర్పు, జూన్ 23 (ప్రభాతవార్త) :** వానొస్తే ఎక్కడ తలదాచుకోవాలో తెలియడం లేదు...ఎండకు, వానకు ఈ కొద్దిగా ఉన్న బొంగు కర్రలే కిందే తలదాచుకుంటున్నాం. తింటానికి తిండి సరిగాలేనోళ్ళం. ఇల్లు కట్టుకునే స్థోమత లేక ఈ కూలిపోయిన ఇంటిలోనే కాలం వెళ్ళదీస్తున్నామయ్యా..మీరే ఆదుకోవాలి అంటూ గుంటూరు నగరంలోని రామిరెడ్డితోట ఒకటో అడ్డరోడ్డుకు చెందిన బాజీ ఎమ్మెల్యే నసీర్ వద్ద మొరపెట్టుకున్నారు. వార్డుల పర్యటనల్లో భాగంగా సోమవారం ఉదయం ఎమ్మెల్యే నసీర్ స్థానిక నాయకులు, అధికారులతో కలిసి రామిరెడ్డితోట ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా బాజీ ఇల్లు కేవలం బొంగు కర్రలతో ఉండటంతో అక్కడకు వెళ్ళి కుటుంబ సభ్యులను పలకరించారు. దీంతో ఆ కుటుంబ సభ్యులు తమకు నిలువ నీడ



లేదని, మీరే ఆదుకోవాలని ఆవేదనతో ఎమ్మెల్యే నసీర్‌కు తెలిపారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అధికారులను పిలిచి బాజీ కుటుంబానికి ఇల్లు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధైర్యపడొద్దని, నీడ కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో అర్హులందరికీ పక్కా ఇళ్ళు నిర్మిస్తామని స్పష్టం చేశారు. అనంతరం రామిరెడ్డి తోటలోని ప్రజలతో మాట్లాడారు. స్థానిక సమస్యలపై వారి నుంచి వివరాలు సేకరించారు. శానిటేషన్, రోడ్లకు సంబంధించి సమస్యలను ఎక్కువ తెలియజేయడంతో వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రాంతాల్లో ప్రతిరోజూ పర్యటిస్తున్నామని ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నామని తెలిపారు. వార్డుల్లో మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు ప్రజలు సహకారం అందించాలని కోరారు.

# ఘనంగా జూలకంటి అక్కిరెడ్డి జన్మదిన వేడుకలు

విజయపురిసౌత్, జూన్ 23 ప్రభాతవార్త: మాచర్ల నియోజకవర్గ టీడీపీ యువ నాయకుడు జూలకంటి అక్కిరెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం విజయపురిసౌత్‌లో టీడీపీ, జనసేన నేతల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హైదరాబాదు నుంచి మాచర్ల వెళుతూ నాగార్జునసాగర్ సరిహద్దుకు అక్కిరెడ్డి చేరుకోగానే అభిమానులు బాణాసంచా కాలుస్తూ సంబరాలు జరిపారు. అనంతరం అక్కిరెడ్డి కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా కూటమి నేతలు అక్కిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుంటూరువాసులకు ట్రాఫిక్ కష్టాలు లేకుండా చేసే బాధ్యత అధికారులదే

**గుంటూరు కల్చరల్, జూన్ 23, ప్రభాతవార్త :** శంకరవిలాస్ బ్రిడ్జి పనులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో అధికారులు విధిస్తున్న నిబంధనలు చేస్తున్న కట్టడులవల్ల గుంటూరువాసులు పడబోతున్న ట్రాఫిక్ కష్టాలకు అధికారులే బాధ్యత వహించాలని అవగాహన సంస్థ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న టాక్స్ పేయర్స్, సీనియర్ సిటిజన్స్ విజ్ఞప్తి చేశారు. సంస్థ కార్యాలయంలో గుంటూరువాసులకు ట్రాఫిక్ కష్టాలు ప్రారంభం కానున్నాయా అన్న అంశంపై పాల్గొన్నవారు చర్చించారు. సమావేశంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ శంకరవిలాస్ బ్రిడ్జిని పడగొట్టి కొత్త బ్రిడ్జి కట్టే విషయమై గత




6నెలలుగా జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతుందన్నారు. రాజ్యాంగ చర్చా వేదిక కన్వీనర్ అవధానుల హరి మాట్లాడుతూ కొత్తగా అమలుచేయనున్న ట్రాఫిక్ మళ్ళింపు ప్రకటనలతో అందరూ ఆందోళన చెందుతున్నారన్నారు. కనీసం ప్రజాప్రతినిధులు, అధికారులు చర్చకు అవకాశం లేకుండా చేసిన ఈ మళ్ళింపు ప్రకటన వల్ల చాలా ఇబ్బందులు ఎదురవుతాయని కనీసం రెండుసార్లు పునరాలోచించి మార్పులు చేయాలన్నారు. సమావేశంలో విద్యావేత్త సింగరయ్య, టాక్స్ పేయర్స్ నాయకులు మురళీకృష్ణ, చంద్రశేఖర్, తదితరులు ప్రసంగించారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## -గురజాల డీఎస్పీ జగదీష్

**గురజాల, జూన్ 23 ప్రభాతవార్త:** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని గురజాల డీఎస్పీ జగదీష్ అన్నారు. సోమవారం పట్టణంలోని చల్లగుండ్ల గార్డెన్స్‌లో కళాశాలల విద్యార్థులతో సమావేశమై



పలు సూచనలు చేశారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దగ్గరైతే జీవితం నాశనమ వుతుందన్నారు. విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని, సోదరభావంతో కలిసికట్టుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌హెచ్‌వో భాస్కర్, ఎస్ఐలు అనంతకృష్ణ, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ఫార్మశీ కళాశాల్లో ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**గుంటూరు విద్య, జూన్ 23, ప్రభాతవార్త :** స్థానిక అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ ల తరపున 11వ అంతర్జాతీయయోగా దినోత్సవ వేడుకలు ఘనంగా



జరిగినట్లు ప్రిన్సిపాల్ ఎం.వి.నాగభూషణం తెలిపారు. సమావేశానికి కళాశాల పాలకమండలి ఛైర్మన్ జూపూడి రంగరాజు అధ్యక్షత వహించి 2014డిసెంబర్‌లో యుఎన్‌ఓ సమావేశంలో మన ప్రధాని నరేంద్రమోడీ ప్రతిపాదనను అంగీకరించి నందున ప్రతి ఏడాది జూన్ 21వ తేదిన ప్రపంచ వ్యాప్తంగా యోగా దినోత్సవాన్ని జరుపుకుంటు న్నారని తెలియజేశారు. విజయవాడ సిరిస్ ఫార్మా అధినేత సుబ్బరాజు, ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్ తమ షుగర్ పరిశ్రమల్లో సిబ్బందితో ప్రతిరోజు ఉదయం అరగంట యోగా చేయించినం దున వారి పరిశ్రమలో ఉత్పత్తి రెండింతలు అయినట్లు తెలియజేశారు .ముఖ్యఅతిథిగా విచ్చేసిన యోగాచార్యులు ఆర్.ఏ.అప్పారావు మాట్లాడుతూ యోగాఅనేది ఒక సనాతన ధర్మమని యోగా చేయడం వలన శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆనందాన్ని పెంపొందిం చవచ్చన్నారు. యోగసనాలు చక్కగా ప్రదర్శించిన నలుగురు విద్యార్థులకు నగదు బహుమతిని అందజేశారు. అనంతరం ముఖ్యఅతిధి ఆర్.ఎ.అప్పా రావును కళాశాల యాజమాన్యం దుశ్శాలువా, పుష్పగుచ్ఛంతోఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదన రావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.ప్రత్యూష, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ పి.సీతా రామయ్య, జె.శివజ్యోతి, ఎన్‌సిసి ఏఎన్ఓ, సిహెచ్ అజిత్ బాబు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీపీఐ మండల కార్యదర్శిగా సైదా

**కారంపూడి, జూన్ 23 ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ మండల మహాసభ సోమవారం మండల కేంద్రమైన కారంపూడిలోని సీపీఐ ఆదినారాయణ కాలనీలో సోమవారం జరిగింది. సమావేశానికి పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో వివిధ అంశాలపై పలువురు వక్తలు ప్రసంగించారు. అనంతరం మండల పార్టీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పార్టీ కార్యదర్శిగా షేక్ సైదాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో షేక్ హుస్సేన్, కాసా రాంబాబు, మేకపోతు చినకోటిరెడ్డి, సూరె హనుమంతరావు, కూరాకుల వెంకటశివయ్య, కోటిరెడ్డి, ఏకే నాగమణి, ఇందూరి శ్రీను తదితర కార్యకర్తలు



# దివ్య రుమటాలజి సెంటర్‌లో లుపస్ వ్యాధికి ఆధునిక వైద్య చికిత్స

**నరసరావుపేట, జూన్ 23 ప్రభాతవార్త :** పట్టణంలోని దివ్య రుమటాలజి సెంటర్‌లోలో లుపస్ వ్యాధికి ఆధునిక వైద్య చికిత్స అందిస్తున్నట్లు డాక్టర్ యనమదల దివ్య సోమవారం తెలియజేశారు. స్థానిక వైద్యశాలలో వారు మాట్లాడుతూ లూపస్ వ్యాధిని నిర్లక్ష్యం చేయవద్దన్నారు. సీతాకోకచిలుక దద్దుర్లు రాతవడం, దవడ వాపు, కళ్ళు మంటలు, నోరు పొడిబారడం, తరచూ నోట్లో అల్సర్లు రావడం, శరీరంపై యర్రటి ర్యాషెస్ వంటివి లక్షణాలుగా తెలియజేశారు. ఇటువంటి లక్షణాలు కనిపిస్తే తక్షణమే వైద్యులను సంప్రదించాలన్నారు. దీంతో పాటు ఈ వ్యాధికి సంబంధించి జుట్టు రాలడం,



తలనొప్పి, అధిక జ్వరం, గుండె సమస్యలు, గుండె కడరాల నొప్పి, పొత్తికడుపు నొప్పి, రక్తహీనత, కండరాలలో, జాయింట్‌లలో నొప్పి వంటి వాటిని గుర్తించి వైద్యులను సంప్రదించాలని డాక్టర్ యనమదల దివ్య తెలియజేశారు.

# బంధన్ బ్యాంకు కొత్త శాఖలు

**విజయవాడ, జూన్ 23, ప్రభాతవార్త :** బంధన్ బ్యాంక్ ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా అయిదు శాఖలను ప్రారంభించినట్లు వెల్లడించింది. అలాగే జార్ఖండ్‌లో 7, ఒడిసాలో 3, బీహార్‌లో 3 శాఖలు చొప్పున 4 రాష్ట్రాల్లో మొత్తం 18 శాఖలను బంధన్ బ్యాంక్ ఎండి అండ్ సిఈవో ఎంఆర్ పార్థప్రతిమ్‌సేన్ గుప్తా, ఈడి అండ్ సిబివో ఎంఆర్ రాజీందర్ కుమార్ బబ్బర్, ఈడి అండ్ సివోవో ఎంఆర్ రతన్ కుమార్ కేశ్ బ్రాంచీలను ప్రారంబించారు. అలాగే శ్రీకాకుళంలో నరసన్నపేట శాఖ, టెక్కలి శాఖ, కాకినాడలో పెద్దాపురం శాఖ, తూర్పు గోదావరి దేవరపల్లి శాఖ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమలో రామచంద్రాపురం శాఖలు రాష్ట్రంలోని సెమీ అర్బన్ ప్రాంతాల్లో సేవలు అందించేందుకు తోడ్పడనున్నాయని ప్రకటించారు.

# విద్యార్థులు,యువకులే టార్గెట్‌గా గంజాయి, డ్రగ్ కార్యకలాపాలు

## హైడ్రో గంజాయి, ఎండిఎంఏ డ్రగ్ విక్రయిదారుల ముఠా అరెస్టు

**మంగళగిరి, జూన్ 23, ప్రభాతవార్త :** గంజాయి విక్రయించిన సేవించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని గ్రామీణ సిఐ వై శ్రీనివాసరావు, ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ లు హెచ్చరించారు. సోమవారం మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్లో హైడ్రో గంజాయి, ఎండిఎంఏ డ్రగ్‌కి సంబంధించిన వివరాలను వెల్లడించారు. కేసులో ముద్దాయిలైన బొనిగే జాన్ సామ్యూల్ విశాఖపట్నంలోని అక్కయ్య పాలెం పోర్టు స్టేడియం సమీపంలో నివసిస్తున్నాడని వారు తెలిపారు. కర్ణాటక రాష్ట్రం ఉడిపిలోని మణిపాల్ అకాడమీలో బిఎస్సి చదువుతూ గంజాయి కి అలవాటు పడి ఉడిపిలో నివసిస్తున్నటువంటి రెండవ నిందితుడైన దేవరాజ్ అనే వ్యక్తి గంజాయి ఎండిఎంఏ ప్యాకెట్లు జాన్ సామ్యేల్ కి అమ్ముతూ ఉండేవాడని వారు తెలిపారు. ఎండిఎంఏ ప్యాకెట్లు దేవరాజ్ కూడా తాగేవాడని వారు చెప్పారు.ఒక గ్రాము 3,000 చొప్పున అమ్మేవాడని వారు తెలిపారు. ఈనెల 21వ తేదీన హైడ్రో గంజాయి కోసం బెంగళూరు, నుండి ఉడిపి వెళ్లి, అక్కడ ఉన్నటువంటి దేవరాజ్ ను కలిసి 50వేల రూపాయలకి హైడ్రో గంజాయి ఎండిఎం ఏ మూడు ప్యాకెట్లను కొనుగోలు చేశాడని వారు తెలిపారు. ప్యాకెట్లు కొనుగోలు చేసిన తర్వాత స్నేహితుల రూములో నివాసముండి, ఈ నెల 22వ తేదీ ఉదయం అక్కయ్యపాలెం వెళ్లేందుకు బస్ టికెట్ బుక్ చేసుకున్నాడని అన్నారు. మంగళగిరి గ్రామీణ పోలీసులకు రాబడిన విశ్వసనీయమైన సమాచారం మేరకు గ్రామీణ సిఐ,ఎస్ఐలు, పోలీసు సిబ్బంది కాజ టోల్ ప్లాజా వద్దకు చేరుకొని ట్రావెల్ బస్సు ను ఆపి తనిఖీలు చేయగా నిందితుడి వద్ద నుండి దాదాపుగా 41.5 గ్రాముల బరువైన హైడ్రో గంజాయి, ఎండిఎంఏ ప్యాకెట్లు, అతని చరవాణి స్వాధీనం చేసుకొని అదుపులోకి తీసుకున్నట్లు మంగళగిరి గ్రామీణ సిఐవై శ్రీనివాసరావు, ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ లు తెలిపారు. రెండవ నిందితుడైన దేవరాజును అదుపులోనికి తీసుకోవాల్సి ఉందని వారు అన్నారు. గంజాయి విక్రయించిన సేవించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.



### త్వరలోనే కాకుమాను,పెదనందిపాడులో

# పొగాకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తాం




**పెదనందిపాడు జూన్ 23 (ప్రభాతవార్త)** ఇప్పటివరకు నాలుగు పొగాకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని మరొక వారంలో దాదాపు 15 పైగా పొగాకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించానే లక్ష్యంతో ప్రభుత్వం ఉందని పర్చూరు శాసనసభ్యులు ఏలూరు సాంబశివరావు ప్రత్తిపాడు శాసనసభ్యులు బి రామాంజనేయులు అన్నారు. పెదనందిపాడు మార్కెట్ యార్డు లోని గోడౌన్ లను వారు పరిశీలించారు. వాస్తవానికి పొగాకు కొనుగోలు తమకు సంబంధం లేకపోయిన ప్పటికీ రైతుల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులు వద్ద ఉన్న పొగాకును చివర వరకు కొనుగోలు చేసి నష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని లక్ష్యంతో ఉన్నారని శాసనసభ్యులు పేర్కొన్నారు. వారి వెంట పలువురు తెలుగుదేశం నాయకులు పొగాకు పండించిన రైతులు ఉన్నారు.



## పార్టీలో క్రమశిక్షణ కలిగిన సమర్థవంతమైన నాయకుడు జవ్వాది

**మంగళగిరి,జూన్ 23,ప్రభాతవార్త :** పదవులను సమర్థవంతంగా నిర్వహిస్తూ మార్కెట్‌యార్డు చైర మ్‌న్ జవ్వాది కిరణ్‌చంద్ పదవులకే వన్నె తీసుకొస్తున్నారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బిసి సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ అన్నారు. పెదవడ్లపూడి గ్రామ టిడిపి కార్యాలయంలో సోమవారం నూతనంగా యార్డు చైర్మన్‌గా నియ మితులైన జవ్వాదిని సుందరరావు యాదవ్,దేశం తమ్ముళ్ళు ఘనంగా సత్కరించారు. అనంతరం యాదవ్ మాట్లాడుతూ కిరణ్ చంద్ రూరల్ తెలుగు యువత అధ్యక్షునిగా రెండుసార్లు,తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా పదవులను సమర్థవంతంగా నిర్వహించి ఆయా పదవులకు వన్నె తెచ్చే విధంగా పనిచేశారన్నారు. గ్రామంలో మంత్రి లోకేష్ స్ఫూర్తితో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి పేద ప్రజల మన్ననలు పొందారన్నారు. యార్డు చైర్మన్‌గా రైతులకు మేలు జరిగే విధంగా పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మత్రి యేసుబాబు,చింకా కోటేశ్వరరావు,దానబోయిన రామారావు,శంకరరావు,రుద్రు శ్రీను,కాకర్ల గంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## సరస్వతీ శిశుమందిర్ పాఠశాల కమిటీ నూతన అధ్యక్షునిగా డాక్టర్ అనిరుధ్‌ఫణిభార్గవ్

**నరసరావుపేట, జూన్ 23 ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాల కమిటీ నూతన అధ్యక్షునిగా డాక్టర్ అనిరుధ్‌ఫణిభార్గవ్ సోమవారం నియమితులయ్యారు. పాఠశాలలో 2025-2028 కాలానికి నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా డాక్టర్ అనిరుధ్‌ఫణిభార్గవ్‌తో పాటు ఉపాధ్యక్షునిగా కె.ఎన్.కె.వి. రామారావు, కార్యదర్శిగా కొత్త సీతా రామాంజనేయులు, సహ కార్యదర్శిగా చీరెళ్ళ వరప్రసాద్, కోశాధికారిగా ఎన్.వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. అదే విధంగా సభ్యులుగా కాకుమాను వెంకటేశ్వర్లు, వేముల పాండు రంగారావు, కనమర్లపూడి శారదా ప్రమాణ స్వీకారం చేశారు. చిరుమామిళ్ళ రాము ముఖ్యఅతిథిగా హాజరై నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షులు డాక్టర్ అనిరుధ్‌ఫణిభార్గవ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.



### ప్రజా సమస్యలను వేగంగా సమర్థవంతంగా పరిష్కరించడమే

## నగరపాలక సంస్థ ప్రధాన లక్ష్యం : ఇన్‌ఛార్జి కమీషనర్ డి.చంద్రశేఖర్

**విజయవాడ కార్పొరేషన్,జూన్ 23,ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను వేగంగా సమర్థవంతంగా పరిష్కరించడమే నగరపాలక సంస్థ ప్రధాన లక్ష్యమని ఇన్‌ఛార్జి మున్సిపల్ కమీషనర్ డి.చంద్రశేఖర్ పేర్కొన్నారు. ప్రతి సోమవారం



నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఈ సోమవారం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తీసుకొచ్చిన ఫిర్యాదులను తాము స్వయంగా వచ్చి పరిశీలించి శాశ్వతమైన పరిష్కారాన్ని తీసుకొచ్చే విధంగా చూస్తామన్నారు. ఈ సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పట్టణ ప్రణాళికా శాఖకు సంబంధించి-2, ఇంజనీరింగ్-8,రెవిన్యూ-3,వైద్య,ఆరోగ్యం-1,హార్టికల్చర్-1,ఎస్టేట్-1,మొత్తం 16 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్,చీఫ్ ఇంజనీరింగ్ ఆర్ శ్రీనాథ్‌రెడ్డి,సూపరింటెండింగ్ ఇంజనీర్లు పి.సత్యకుమారి,పి.సత్యన్నారాయణ,డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి,వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.సోమశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీని నమ్ముకున్న వారికి అన్యాయం జరగదని నిరూపించిన సీఎం చంద్రబాబు

### -గురజాల నియోజకవర్గ పరిశీలకునిగా పంగులూరి అంజయ్య

**కారంపూడి, జూన్ 23 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న వారికి ఎన్నటికీ అన్యాయం చేయదని, పార్టీ విడువదని మరోసారి నిరూపించారు పార్టీ అధినేత సీఎం చంద్రబాబు. కారంపూడి మండలంలోని చింతపల్లి గ్రామానికి



చెందిన పంగులూరి అంజయ్య పార్టీలో తన ప్రస్తానాన్ని సామాన్య కార్యకర్తగా ప్రారంభించి, మండల పార్టీ అధ్యక్షునిగా, జిల్లా పార్టీ ఉపాధ్యక్షునిగా, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడిగా, ఇప్పుడు రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తున్న అంజయ్యకు పార్టీ ఇచ్చిన మరో బహుమానం గురజాల నియోజకవర్గ పరిశీలకుడు. ఇలా సామాన్య కార్యకర్త నుంచి ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ అంచలంచెలుగా ఎ దిగిన అంజయ్యను ఇలా అనేక పదవులను ఇస్తూ పార్టీలో ఉన్నత శిఖరాలకు చేర్చింది తెలుగుదేశం పార్టీ. తనకు పార్టీ ఏ పదవి ఇచ్చినా ఆ పదవులకు వన్నెతెస్తూ నాయకులను, అధినాయకులను, తనకు అప్పగించిన పనులు సక్రమంగా నిర్వహించడం ద్వారా ఆకర్షిస్తూ, ఈ రోజు నియోజకవర్గ పరిశీలకుడుగా నియమించగలిగే స్థాయికి ఎదిగిన అంజయ్యకు మండల ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి, బలమైన నాయకుడు స్థానిక శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావుతో కలిసి పనిచేసే భాగ్యాన్ని నాకు కల్పించినందుకు సీఎం చంద్రబాబుకు, లోకేష్ అన్నకు కృతజ్ఞతలు తెలిపారు. వారి నమ్మకాన్ని నేను పోగొట్టుకోకుండా గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు యరపతినేని శ్రీనివాసరావు సహాయ సహకారాలతో కమిటీలను నియమించు కుంటూ పార్టీని బలోపేత చేయడానికి కృషి చేస్తానని చెప్పారు. గురజాల నియోజకవర్గ పరిశీలకుడిగా నియమితులైన పంగులూరు అంజయ్యకి తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి పంగులూరు పుల్లయ్య, టీడీపీ పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి గోళ్ల సురేష్‌యాదవ్, కటికల బాలకృష్ణ, పల్నాడు జిల్లా బీసీ సెల్ అధికార స్పోక్స్‌పర్సన్ గోరంట్ల నాగేశ్వరరావు, పట్టణ టీడీపీ అధ్యక్షులు బొమ్మిన శేషగిరిరావు, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు కోటంరెడ్డి నాగలక్ష్మి, మాచర్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బూసా రామాంజనేయులు, మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఉన్నం లక్ష్మీ నారాయణ, చప్పిడి రాము, మునుగోటి సత్యం, పలిశెట్టి రాఘవ, ఆర్యవైశ్య నాయకులు ఎస్వీఆర్ కృష్ణ, మస్తాన్ జానీ, జనసేన నాయకులు కేసానుపల్లి కృష్ణ, బీజేపీ మాచర్ల నియోజకవర్గ నాయకులు శెట్టి హనుమంతరావు, కూటమి నాయకులు, టీడీపీ కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

## మహాపూర్ణాహుతి విశేష పూజలతో ముగిసిన మృత్తికా బృందావన 44వ వార్షికోత్సవం

**గుంటూరు కల్చరల్,జూన్ 23,ప్రభాతవార్త :** స్థానిక బ్రాడీపేట 4/19లోని జగద్గురు శ్రీ



రాఘవేంద్రస్వామి బృందావనంలో ఉడిపి శ్రీకృష్ణమఠం భావి పర్యాయ పీఠాధిపతులు శ్రీవేద వర్ధన తీర్థులు,శ్రీ గురురాజ సేవా సమితి వారి ఆధ్వర్యంలో జగద్గురు శ్రీ రాఘవేంద్రస్వామి వారి మృత్తికా బృందావన 44వ వార్షికోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తొలుత పవన హోమం,పూర్ణాహుతి అనంతరం పంచామృతాభిషేకం,కలశాభిషేకం వేదమంత్రాలతో నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. శ్రీవేదం వర్ధన తీర్థులు వారి పీఠానికి అత్యంత భక్తిశ్రద్ధలతో అనేక విశేష హారతులు,శంఖారావంతో,ప్రత్యేక ఘంటారావంతో పూజలు నిర్వహించి తీర్థం అందించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. రాత్రి రంగపూజ, పల్లకీసేవ,రథసేవ,ఉయ్యాలసేవతో మృత్తికా బృందావన వార్షికోత్సవం పరిసమాప్తమైంది.

## స్టేట్ గ్రీవెన్స్ సెల్ జనరల్ సెక్రటరీగా నరెడ్ల వీరారెడ్డి నియామకంపై హర్షం

**ఎ కొండూరు, జూన్ 23, ప్రభాతవార్త :** వైసిపి సీనియర్ నాయకుడు ప్రజా నాయకుడు నరెడ్ల వీరారెడ్డిని వైసిపి స్టేట్ గ్రీవెన్స్ సెల్ జనరల్ సెక్రటరీగా వైసిపి హై కమాండ్ నియమించడం పట్ల తిరువూరు నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సుదీర్ఘ రాజకీయం అనుభవం ఉన్న వీరారెడ్డి స్వర్గీయ దివంగత నేత మాజీ సిఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డితో పాటు వారి తనయుడు మాజీ సిఎం జగనన్నతో సంబంధాలు ఉన్నాయని ఈ సందర్భంగా వీరారెడ్డి తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలో వైసిపి తిరిగి విజయపథంవైపు నడిపిస్తానని వీరారెడ్డి తెలిపారు. ఈ కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు రైతులు విద్యార్థులు నిరుద్యోగులు యువతీ యువకులు తీవ్రంగా నష్టపోతున్నారని సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం మోసపూర్తి వాగ్దానాలతో గద్దెనెక్కి తీరా ప్రజలను వంచించారని ఈ కూటమి ప్రభుత్వ మోసపూరిత విధానాలను ప్రజలు గమనిస్తున్నారని అలాగే రైతులకు ఈ ఖరీఫ్ సీజన్‌లో ఎరువులు విత్తనాలు పురుగుమందులు సరఫరా చేయడంతో పూర్తిగా విఫలం చెందారని బ్లాక్ మార్కెట్ వల్ల రైతు తీవ్రంగా నష్టపోతున్నారని వీరారెడ్డి ఆరోపించారు.



విద్యుత్ చార్జీలు పెంచమని స్మార్ట్ మీటర్లు పెట్టి ట్రూ అప్ చార్జీల మోత ప్రజలపై రైతులపై భారం మోపి వారికి తీరని నష్టం కలిగిస్తున్నారని వీరారెడ్డి కూటమి ప్రజా వ్యతిరేక, రైతు వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా విమర్శించారు. సుపరిపాలన అంటూ కూటమి ప్రభుత్వంలో రాజధాని నిర్మాణం పేరుతో కోట్లాది రూపాయలు దోచుకుంటుందని వీరారెడ్డి విమర్శించారు. కార్యక్రమంలో పలువురు పాల్గొని వీరారెడ్డిని శాలువలతో ఘనంగా సత్కరించారు.

## హార్మోన్ల సమతుల్యతతోనే ఆరోగ్యం

**గుంటూరు కల్చరల్,జూన్ 23,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్యసభలో కిమ్స్ శిఖర హాస్పటల్ వైద్యులు ప్రముఖ ఎండోక్రైనాలజిస్ట్ జి.ఉమామహేశ్వరరావు ప్రధానవక్తగా పాల్గొని మాట్లాడుతూ శరీరంలో ఏ అనారోగ్య సమస్యలకు కారణం హార్మోన్ల సమతుల్యత దెబ్బతినడమే అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చాలామంది శారీరక వ్యాయమం లేక అధిక మొత్తం ఆహారం తీసుకుంటూ స్వచ్ఛమైన వాతావరణంలో జీవించక అనేక అనారోగ్య సమస్యలకు గురవుతున్నారన్నారు. షుగర్ వ్యాధికి గురైన వారిలో వివిధ రకాల చర్మవ్యాధులు, సంసారానికి సంబంధించిన సమస్యలు మరియు ఫంగల్ ఇన్‌ఫెక్షన్‌లు ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉంటాయన్నారు. థైరాయిడ్ సమస్యకు గురైనవారు వెంటనే డాక్టర్‌ను సంప్రదించి క్రమం తప్పకుండా మందులు వాడుకుంటూ డాక్టర్ సూచన ప్రకారం తగు పరీక్షలు చేయించుకుంటూ థైరాక్సిన్ హార్మోన్‌ను బ్యాలెన్స్‌గా ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. ఆరోగ్యసభానంతరం సంస్థ సభ్యులు అడిగిన అనారోగ్య సమస్యలకు సంబంధించిన ప్రశ్నలకు తగు సలహాలు,సూచనలు ఇవ్వగా అవగాహన సభ్యులు డాక్టర్‌ను ఘనంగా సత్కరించారు. ఈ ఆరోగ్యసభకు టివి సాయిరామ్ కోఆర్డినేటర్‌గా వ్యవహరించగా,గాయత్రి బ్యాంక్ మేనేజర్ టి.సుబ్బారావు,వేమన ట్రస్ట్ అధ్యక్షుడు చల్లా అంజిరెడ్డి,హ్యూమన్ రాడికలిస్ట్ కె.చంద్రశేఖరరావులు పాల్గొని ప్రసంగించారు.




## ఉపాధిహామీ పనుల్లో గ్రామీణ ప్రాంతాలకు మహర్దశ

**ఎ కొండూరు, జూన్ 23, ప్రభాతవార్త :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్‌ఆర్‌ఈజిఎస్) పనుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదల జీవనస్థితిగతులు మెరుగుపడటంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రహదారులు సిసిరోడ్లుగా నిర్మాణం జరగడం వల్ల గ్రామీణ ప్రాంత ప్రజల మహర్దశ మారిందని ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి మాజీ ఎంపిపి వాసం మునియ్య తెలిపారు. మండల కేంద్రమైన ఎ కొండూరు ఎంపిడివో కార్యాలయం వద్ద సోమవారం జరిగిన జాతీయ మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమంలో చీఫ్‌గెస్ట్‌గా పాల్గొని గడ్డి కృష్ణారెడ్డి రాష్ట్ర మాదిగ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ మాజీ ఎంపిపి వాసం మునియ్య పాల్గొని మాట్లాడారు. కృష్ణారెడ్డి మునియ్య ఈ పథకం పనుల విషయంలో కూలీలకు నిబంధనలను సడలించి ఆదుకోవాలని కోరారు. మండలంలో 202425 ఆర్థిక సంవత్సరానికి రూ.20కోట్ల సిసి రోడ్లు ఇంకా ఇతర అభివృద్ధి పనులు జరిగాయని పిడి ఎ రాము తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపిడివో బి.శ్రీనివాసరావు, ఎస్ఆర్‌పి నాగరాజు, ఎంపిడి పార్థసారధి, ఎ కొండూరు ఎపివోలు జి.అనురాధ, జె.రామారావు తదితరులు పాల్గొన్నారు.



## మహిళల సమస్యల పరిష్కారానికై ఐక్యంగా పోరాటం చేయాలి : ఐద్వా జిల్లా కార్యదర్శి అరుణ

**పెదనందిపాడు జూన్23. (ప్రభాతవార్త) :** మహిళల సమస్యలపై మహిళలంతా ఐక్యంగా పోరాటం చేయాలని ఐద్వా గుంటూరు జిల్లా కార్యదర్శి ఎల్ అరుణ పిలుపునిచ్చారు. సోమవారం పెదనందిపాడు



లోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఐద్వా మండల విస్తృతస్థాయి సమావేశంలో అరుణ పాల్గొని ప్రసంగించారు. మహిళలపై దాడులు పెరిగి పోయాయని ప్రేమ పేరుతో మోసాలు, సామూహిక అత్యాచారాలు, గొంతు కోసి చంపడం, గృహహింస లాంటివి అధికంగా జరుగుతున్నాయని చెప్పారు. దీనికి ముఖ్య కారణం మద్యం అని అన్నారు .ప్రభుత్వం మద్యంపై కోట్లాది రూపాయలు ఆర్జిస్తుందని అన్నారు. టీవీ సీరియల్స్ సమాజాన్ని చెడగొడు తున్నాయని చెప్పారు. ఉదయం నుండి రాత్రి నిద్రపోయే వరకు మహిళలు టి.వి.కి అంటుక ుపోయి బానిసలయ్యార న్నారు. ఆ సీరియల్స్ లో క్రూరత్వం ,కుట్రలు కుతంత్రాలు, అశ్లీలం అధికంగా చూపిస్తున్నారని అన్నారు. ఇంటర్ నెట్ లో అశ్లీల చిత్రాలు, ఫొటోలు చొప్పించడం ద్వారా యువకులు అవి చూసి చెడిపోతున్నారని, అత్యాచారాలకు పాల్పడుతున్నారని, వాటిని తక్షణమే తొలగించాలని అన్నారు. మహిళలు నేటి సమాజంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని పౌష్టిక ఆహారం లేక జబ్బుల బారిన పడుతున్నారని, అనారోగ్యంతో జీవితం కొనసాగిస్తున్నారని అన్నారు. మహిళలపై ఇంటా, బయట వేధింపులు అధికమయ్యాయని, పని ప్రదేశంలో శ్రామిక మహిళలను యజమానులు వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నింటి, కొనలేని పరిస్థితుల్లో, కుటుంబాన్ని నడపడం మహిళలకు కష్టంగా ఉందని అన్నారు. మహిళలు సమాజంలో సగభాగంగా ఉన్నారని అన్నారు .మహిళల సమస్యలు పరిష్కారం కావాలంటే సంఘం ఏర్పాటు చేసుకొని, ఐక్యంగా పోరాటం చేయడం ఒకటే మార్గమని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విజ్ఞాన కేంద్రం కన్వీనర్ దొప్పల పూడి రమేష్ బాబు, ఫణిదపు భువనేశ్వరి, కొర్రపాటి లక్ష్మి ,పర్వీన్, సలీం ,పార్వతి, వెరోనికా శ్రావణి, దివ్య తదితరులు పాల్గొన్నారు.


## జయహోవాకర్స్ క్లబ్ చీరల పంపిణీ

**విజయవాడ, జూన్ 23, ప్రభాతవార్త :** వరల్డ్ విడో డే సందర్భంగా అయోధ్యనగర్‌లో పదిమంది వితంతువులకు విజయవాడ జయహో వాకర్స్ క్లబ్ వారు చీరలు పంపిణీ చేసినట్లు క్లబ్ ప్రెసిడెంట్ కొల్లా జయశ్రీ తెలిపారు. అలాగే ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమాలు ఫాదర్స్‌డే రోజున మజ్జిగ పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సెక్రటరీ సిహెచ్ రమాదేవి, సాయిచందు పాల్గొన్నారు.



## నిర్దేశిత గడువులోగా అర్జీలను పరిష్కరించాలి

**గుంటూరు తూర్పు, జూన్ 23 (ప్రభాతవార్త) :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపట్టే డయల్ కార్యక్రమంలో ప్రజలు ఇస్తున్న అర్జీలు రీ ఓపెన్ కాకుండా ప్రజలు సంతృప్తి చెందేలా నిర్దేశిత గడువులోగా శాశ్వత పరిష్కారానికి చర్యలు



తీసుకోవాలని అదనపు కమీషనర్ చల్లా ఓబులేసు స్పష్టం చేశారు. నగర కమీషన్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ కమీషనర్ ఛాంబర్‌లో డయల్ యువర్ కమీషనర్ కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్‌ను అదనపు కమీషనర్ నిర్వహించారు. కమీషనర్ తొలుత డయల్ యువర్ కమీషనర్ ద్వారా ప్రజల నుండి అందించిన 23ఫిర్యాదులు తీసుకుని అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తోణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలలిగిన వేరు వేరుగా లిస్టు తయారు చేయాలన్నారు. డయల్ యువర్ కమీషనర్‌కి అందిన అర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్ళాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమీషనర్ ఛాంబర్‌కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్ ద్వారా పట్టణ ప్రణాళిక విభాగం 19, ఇంజనీరింగ్ విభాగం 11, రెవెన్యూ విభాగం 12, ప్రజారోగ్య విభాగం 3 మొత్తం 47ఫిర్యాదులు అందాయన్నారు. పిజిఆర్ఎస్‌లో ప్రజల నుండి అందిన అర్జీలను విభాగాల వారీగా విభజించి సంబంధిత విభాగాధిపతులకి పంపి సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్లు డి.శ్రీనివాస రావు, సిహెచ్ శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, సిపి రాంబాబు, మేనేజర్ బాలాజీబాష పాల్గొన్నారు.

## గోపినేనిపాలెంలో ఉచిత కళ్లజోళ్ల పంపిణి

**వత్సవాయి, జూన్ 23, ప్రభాతవార్త :** గోపినేనిపాలెం గ్రామంలో జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య



శిబిరం నిర్వహణలో భాగంగా ఫౌండేషన్ చైర్మన్ దశరథ జనార్ధన్ 60వంద మందికి ఉచితంగా కంటి పరీక్షలు చేయించి, ఉచిత కళ్లజోళ్లను పంపిణీ చేయడం జరిగింది. ఆక్రమంలో ఆయన మాట్లాడుతూ సర్వేంద్రియానామ్ నయనం ప్రధానం మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జగయ్యపేట నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో ఉచిత నేత్ర వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి కంటి లోపాలు ఉండి అవసరమైనవారికి ఉచిత కళ్లజోళ్లు అందచేశామని శుక్లాలు వున్నవారికి ఆపరేషన్లు చేయిస్తామని ఇప్పటివరకు 10 గ్రామాల్లో శిబిరాలు ఏర్పాటు చేసి 2000 మందికి పైగా పరీక్షలు చేసి 760 మందికి కళ్ళజోళ్లు అందచేశామని, ఇప్పటివరకు నూట నలభై మందికి ఆపరేషన్లు చేయించామని, మిగిలిన వారికి విజయవాడ శంకర నేత్రాలయంలో ఉచిత ఆపరేషన్లు చేయిస్తామని, ఈ అవకాశాన్ని కంటిలోపాలు ఉన్న ప్రజలందరూ వారి గ్రామాల్లో ఏర్పాటు చేసే ఉచిత కంటి శిబిరాలను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో వత్సవాయి మండల పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, జగ్గయ్యపేట మండల పార్టీ అధ్యక్షులు ఫౌండేషన్ కో ఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు, పట్టణ పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు గ్రామ పార్టీ అధ్యక్షులు కామినేని కిషోర్, గుంజుపల్లి వీరబాబు, పొన్నం పెంటయ్య, అలసకాని నవీన్, నేలవెల్లి కోటేశ్వరరావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో వాసం మునియ్య

**ఎ కొండూరు, జూన్ 23, ప్రభాతవార్త :** ప్రభుత్వం వెలగపూడి రాష్ట్ర సచివాలయం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎపి స్టేట్ మాదిగ వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్, ఎ కొండూరు మాజీ ఎంపిపి వాసం మునియ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటి విద్యామంత్రి నారాలోకేష్ బాబును విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావును కూడా వాసం మునియ్య కలిశారు.



## విజయవాడలో రివర్ తొలి అడుగు

**విజయవాడ, జూన్ 23, ప్రభాతవార్త :** విజయవాడలో ఎన్‌టిఆర్ యూనివర్శిటీకి సమీపంలో ఎలక్ట్రిక్ స్కూటర్ల తయారీదారు రివర్ ఏపిలో తిరుపతి, విశాఖపట్నం తరువాత 3వ స్టోర్ మరియు విజయవాడలో తొలిస్టోర్ ప్రారంభించింది. రివర్ స్టోర్ వినియోగదారులకు ఇండి, ఉపకరణాలు మరియు వస్తువులతో సహా అన్ని ఆఫర్ల గురించి ప్రత్యక్ష వీక్షణను అందిస్తుంది. అలాగే తన ఉనికిని విస్తరింపచేస్తూ ఇతర రాష్ట్రాల్లో 27 స్టోర్లను నిర్వహిస్తోంది.

## అన్ని మండలాలలో నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**గుంటూరు తూర్పు, జూన్ 23 (ప్రభాతవార్త) :** నల్లబర్లీ పొగాకు పంట ఉన్న అన్ని మండలాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్‌లో జరిగిన గ్రీవెన్స్ నందు కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెదనందిపాడు నియోజకవర్గంలో షుమారు 11వేల ఎకరాలు నల్లబర్లీ పొగాకు సాగు చేస్తున్నారు. పంట చేతికొచ్చి 3నెలలు దాటినా రైతుల వద్ద పొగాకు కొనుగోలు చేయలేదన్నారు. వివిధ రైతు, ఇతర ప్రజా సంఘాలు దశల వారీగా ఆందోళన చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం మార్కుఫెడ్ ద్వారా నల్లబర్లీ పొగాకు కొనుగోలు చేస్తామని చెప్పారు. నేటికి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేదన్నారు. అధికారులు ఆయా మండలాలలో పొగాకు భద్రపర్చడానికి అవకాశాలు లేవని గుంటూరులో కొనుగోలు కేంద్రం పెడతామని చెప్పారు. దూరం నుండి పొగాకు తీసుకురావడం వ్యయప్రయాసలతో కూడుకున్నదని, వెంటనే ప్రభుత్వం స్పందించి పొగాకు పంట ఉన్న అన్ని మండలాలలో కొనుగోలు కేంద్రాలు పెట్టాలన్నారు. రైతుల వద్ద ఉన్న పొగాకు మొత్తాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

24-6Pg5.qxd:24-6Pg5.qxd 01/01/01 7:43 AM Page 1





# లక్ష్యాలకు చేరువలో ఉన్నాం

## ఇరాన్ అణుకేంద్రాలకు తీవ్రనష్టం కలిగించాం

## ఇజ్రాయెల్ అధ్యక్షుడు నెతన్యాహు

**టెల్ అవీవ్,జూన్ 23:** ఇరాన్ విషయంలో తాము నిర్దేశించుకున్న లక్ష్యాలకు అత్యంత చేరువలో ఉన్నామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రకటించారు. ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమానికి, అణు కేంద్రాలకు గణనీయమైన నష్టం కలిగించామని ఆయన తెలిపారు. అయితే, లక్ష్యాలు పూర్తిగా నెరవేరే వరకు తమ సైనిక చర్యలను ఆపేది లేదని స్పష్టం చేశారు. ఇరాన్‌లోని కీలక అణు కేంద్రాలపై అమెరికా దాడులు జరిపిన నేపథ్యంలో నెతన్యాహు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇరాన్‌లోని ఫోర్డో అణు కేంద్రానికి అమెరికా దాడుల వల్ల చాలా తీవ్రమైన నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు. ఇరాన్ అణు కార్యక్రమం నుంచి ముప్పును తొలగిస్తున్నామని, వారిని వెనక్కి పంపిస్తున్నామని నెతన్యాహు పేర్కొన్నారు. లక్ష్యాలను సాధించడానికి అవసరమైన దానికంటే ఎక్కువగా మా చర్యలను కొనసాగించము. అలాగని చాలా త్వరగా ముగించము కూడా. లక్ష్యాలు నెరవేరి నప్పుడు, ఆపరేషన్ పూర్తవుతుంది. పోరాటం ఆగిపోతుందని నెతన్యాహు స్పష్టం చేశారు. సుదీర్ఘ పోరులోకి ఇరాన్‌ను లాగడానికి తాము సిద్ధంగా లేమని విలేకరులతో ఆయన అన్నారు. ఇజ్రాయెల్‌ను పూర్తిగా తుడిచిపెట్టాలనేదే ఇరాన్ పాలకుల ఉద్దేశం. ఈ విషయంలో నాకు ఎటువంటి సందేహం లేదు. అందుకే మా ఉనికికి ఉన్న రెండు ప్రధాన ముప్పులను తొలగించడానికి ఈ ఆపరేషన్ చేపట్టాం. ఈ లక్ష్యాలను సాధించే దిశగా మేం అంచెలంచెలుగా ముందుకు సాగుతున్నాం. వాటిని పూర్తి చేయడానికి మేం చాలా, చాలా దగ్గరలో ఉన్నామని నెతన్యాహు వివరించారు. ఇరాన్ వద్ద ఉన్న 400 కిలోల 60 శాతం శుద్ధి చేసిన యురేనియం ఎక్కడుందన్న ప్రశ్నకు, నెతన్యాహు తమ వద్ద ఈ విషయమై ఆసక్తికరమైన నిఘా సమాచారం ఉందని తెలిపారు. కానీ వివరాలు చెప్పడానికి నిరాకరించారు. మేం దాన్ని చాలా నిశితంగా గమనిస్తున్నాం. అది అణు కార్యక్రమంలో ఒక ముఖ్యమైన భాగం అని నేను మీకు చెప్పగలను. దానిపై మా వద్ద ఆసక్తికరమైన సమాచారం ఉంది. దాన్ని మీతో పంచుకోనందుకు నన్ను క్షమించండని ఆయన అన్నారు.

ఇరాన్ అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ చర్యల సమయం గురించి నెతన్యాహు మాట్లాడుతూ 2024 సెప్టెంబర్‌లో హిజ్బుల్లా నాయకుడు హసన్ నస్రల్లా హత్య తర్వాత టెహ్రాన్ అణు ఆయుధీకరణ వైపు వేగంగా వెళుతుండటంతో ఇజ్రాయెల్ చర్యలు తీసుకోవలసి వచ్చిందని అన్నారు. 2023 అక్టోబర్ 7న దక్షిణ ఇజ్రాయెల్‌లో హమాస్ ఉగ్రవాదుల దాడి తర్వాత లెబనాన్ ఉగ్రవాద సంస్థ హిజ్బుల్లా ఇజ్రాయెల్ ఉత్తర సరిహద్దులోని కమ్యూనిటీలు, సైనిక స్థావరాలపై దాడులు ప్రారంభించింది. దీంతో ఏడాదికి పైగా సాగిన ఘర్షణల్లో దక్షిణ లెబనాన్‌లో కొన్ని నెలల పాటు జరిగిన పూర్తిస్థాయి యుద్ధంలో ఒకప్పుడు టెహ్రాన్ బలమైన పరోక్ష శక్తిగా ఉన్న హిజ్బుల్లా తీవ్రంగా బలహీనపడింది.

నెలకు 300 బాలిస్టిక్ క్షిపణులను నిర్మించాలన్న ఇరాన్ ప్రణాళికలు కూడా నిర్వీర్యం చేసామన్నారు. గత 10 రోజుల్లో ఇస్లామిక్ రిపబ్లిక్‌లోని సగానికి పైగా బాలిస్టిక్ క్షిపణి ప్రయోగ కేంద్రాలను నిర్వీర్యం చేసినట్లు ఆయన చెప్పారు. ఈ ముప్పు తీవ్రత గురించి తాను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో తన ఆందోళనలను పంచుకున్నానని, ఆయన దీనిని అర్థం చేసుకున్నారని నెతన్యాహు తెలిపారు. మేం చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఆయనకు చెప్పాను. ఆయన దాన్ని చాలా బాగా అర్థం చేసుకున్నారు. కీలక సమయంలో ఆయన సరైన పని చేస్తారని నాకు తెలుసని నెతన్యాహు అన్నారు.



### ఇజ్రాయెల్ విద్యుత్ కేంద్రాలపై

# ఇరాన్ క్షిపణి దాడులు

## అంధకారంలో పలు ప్రాంతాలు

**టెహ్రాన్, జూన్ 23:** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరుకున్నాయి. ఇరాన్‌లోని బాలిస్టిక్ క్షిపణి స్థావరాలపై దాడులు చేసి ఇజ్రాయెల్ ధ్వంసం చేసింది. మరోవైపు తాజాగా ఇరాన్ క్షిపణులతో ఇజ్రాయెల్‌పై విరుచుకుపడింది. ఇరాన్ 15 బాలిస్టిక్ క్షిపణులతో పలు ప్రాంతాల్లో దాడులకు ఐడిఎఫ్ వెల్లడించింది. 40 నిమిషాలపాటు ఈ దాడులకు పాల్పడినట్లు తెలిపింది. పలు ప్రాంతాల్లో సైరన్లు మోగుతున్నట్లు వెల్లడించింది. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించింది. తాజా ఇరాన్ దాడుల్లో ఎవరూ గాయపడినట్లు సమాచారం లేదని అయితే పలుచోట్ల మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయని పేర్కొంది.

ఇజ్రాయెల్‌లోని విద్యుత్ కేంద్రాలు లక్ష్యంగా ఇరాన్ క్షిపణి దాడులకు దిగినట్లు ఇజ్రాయెల్ పేర్కొంది. దక్షిణ ఇజ్రాయెల్‌లోని వ్యూహాత్మక విద్యుత్ కేంద్రాలై ఇరాన్ దాడులకు పాల్పడినట్లు ఇజ్రాయెల్ ఎలక్ట్రిక్ కార్పొరేషన్ తెలిపింది. ఈ కారణంగా పలు ప్రాంతాలు అంధకారంలోకి వెళ్లాయని పేర్కొంది. 'ఆ ప్రాంతాల్లో వీలైనంత త్వరగా విద్యుత్ సరఫరా పునరుద్ధరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. మరమ్మతులు చేపడుతున్నాం. అయితే భద్రత కారణాల రీత్యా సెక్యూరిటీ ఫోర్సెస్‌తో సమన్వయం చేసుకుంటూ ఈ పనులు చేపడుతున్నాం' అని ఎలక్ట్రిక్ కార్పొరేషన్ వెల్లడించింది.

ఇరాన్ దాడుల నేపథ్యంలో సైరన్లు మోగుతున్న ప్రాంతాల్లో ప్రజలంతా బాంబు షెల్టర్ కేంద్రాల్లోనే ఉండాలని ఇజ్రాయెల్ అధికారులు సూచించారు. మరోవైపు ఇరాన్‌లోని బాలిస్టిక్ స్థావరాలే లక్ష్యంగా తాజాగా దాడులు చేసినట్లు ఐడిఎఫ్ పేర్కొంది. ఇజ్రాయెల్ వాయుసేన సోమవారం ఉదయం కెర్మాన్‌షా ప్రాంతంలో 15యుద్ధ విమానాలతో ఇరానియన్ బాలిస్టిక్ క్షిపణి ప్రయోగ స్థావరాలను ధ్వంసం చేసినట్లు వెల్లడించింది.



### రష్యా మాట్లాడే వారు 20 లక్షల మంది ఉన్నారు : అధ్యక్షుడు పుతిన్

**మాస్కో,జూన్ 23:** ఇజ్రాయెల్, అమెరికా దాడులతో అల్లాడుతోంది. అయినా మిత్ర దేశం రష్యా ఎందుకు మిన్నకుండిపోతోందని అంతర్జాతీయ మీడియా రష్యా అధ్యక్షుడి ముందు ప్రస్తావించింది. రష్యా స్నేహధర్మంపై సందేహాలు మొదలయ్యాయని చెప్పుకొచ్చారు. సెయింట్ పీటర్స్ బర్గ్ అంతర్జాతీయ ఎకనామిక్ ఫోరంలో ఎదురైన ఈ ప్రశ్నకు పుతిన్ సవివరంగా బదులిచ్చారు. మాజీ సోవియట్ యూనియన్, రష్యా ఫెడరేషన్‌కు చెందిన సుమారు 2 మిలియన్ల మంది ఇజ్రాయెల్‌లో ఉంటున్నారు. ఈ విషయాన్ని అందరూ గమనించాలి. దీంతో, అదో రష్యన్ దేశంగా కనిపిస్తోంది. అందుకే తటస్థంగా ఉండాల్సి వస్తోంది. అదే సమయంలో మేము రష్యా చరిత్రను కూడా పరిగణనలోకి తీసుకుంటామని అన్నారు. రష్యా స్నేహ ధర్మాన్ని ప్రశ్నిస్తున్న వారి సందేహాలను కూడా ఆయన తోసి పుచ్చారు. వీళ్లందరూ రష్యాను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అరబ్ దేశాలతో పాటు ఇస్లామిక్ దేశాలతో కూడా తమకు మంచి సంబంధాలు ఉన్నాయని అన్నారు. రష్యా జనాభాలో 15 శాతం మంది ముస్లింలేనని కూడా తెలిపారు. ఇస్లామిక్ దేశాల సహకార కూటమిలో కూడా తాము పరిశీలక దేశంగా ఉన్న విషయాన్ని ప్రస్తావించారు. ఇరాన్ అణుస్థావరాలపై అమెరికా దాడులను రష్యా తీవ్రంగా ఖండించింది. ఇది బాధ్యతారాహిత్యం, అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమేనని మండిపడింది. పరిస్థితిని ప్రమాదకరంగా దిగజారుస్తూ ప్రాంతీయ స్థిరత్వం, భద్రతలను దెబ్బతీస్తున్నారని మండిపడింది. ఇరాన్‌కు అణ్వాయుధాలు సరఫరా చేసేందుకు పలు దేశాలు సిద్ధంగా ఉన్నాయని రష్యా మాజీ అధ్యక్షుడు డిమిత్రీ మెద్వెదేవ్ కూడా హెచ్చరించారు. ట్రంప్ చర్యల కారణంగా అమెరికా మరో యుద్ధంలో ఇరుక్కుపోయే ప్రమాదం ఉందని అన్నారు. ఇరాన్, రష్యా మధ్య ఎంతో కాలంగా గట్టి దౌత్య సంబంధాలు ఉన్నాయి. అయితే, ఇప్పటివరకూ రష్యా ఇరాన్‌కు ఎలాంటి ఆయుధాలు సరఫరా చేయలేదు.

# ఇరాన్‌కు అణ్వాయుధాలు ఇచ్చేందుకు చాలా దేశాలు రెడీ

### రష్యా మాజీ అధ్యక్షుడు డిమిత్రి మెద్వెదేవ్

**మాస్కో,జూన్ 23:** ఇరాన్‌కు అణ్వాయుధాలు ఇచ్చేందుకు చాలా దేశాలు రెడీగా ఉన్నాయని రష్యా మాజీ అధ్యక్షుడు డిమిత్రి మెద్వెదేవ్ సంచలన వ్యాఖ్యలు చేసారు.ఇరాన్ ప్రజలు ఇప్పుడు నిరంతర ముప్పు భయంలో ఉన్నారని, దేశంలోని అనేక చోట్ల పేలుళ్లు జరుగుతున్నాయని చెప్పారు. దాడుల వల్ల రాజకీయంగా ఇరాన్ బలపడుతుందన్నారు. ఇరాన్ రాజకీయ వ్యవస్థకు ఇబ్బందేమీ లేదని చెప్పారు. ఇరాన్‌లోని ఫోర్డో, నాటాంజ్, ఇస్ఫహాన్ అణు కేంద్రాలపై ఆదివారం తెల్లవారుజామున అమెరికా బీ2 బాంబర్లపై దాడి చేయడంపై రష్యా మాజీ అధ్యక్షుడు, రష్యా భద్రతా మండలి డిప్యూటీ చైర్మన్ డిమిత్రి మెద్వెదేవ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శాంతిని ప్రకటిస్తూ అధికారంలోకి వచ్చిన ట్రంప్ అమెరికాను మధ్యప్రాచ్యాన్ని యుద్ధంలోకి నెట్టేస్తున్నారని మండిపడ్డారు. ఇరాన్‌పై దాడిలో అక్కడ పెద్దగా నష్టమేమీ జరగలేదని, అమెరికా సైనిక లక్ష్యం విఫలమైందని చెప్పారు. ఇరాన్‌లోని న్యూక్లియర్ ఫ్యూయల్ సైకిల్‌కు చెందిన క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు ఎలాంటి నష్టం జరిగినట్టు కనిపించడం లేదు. డ్యామేజ్ చాలా స్వల్పంగానే ఉంది. అణు పదార్థాల సుసంపన్నత, భవిష్యత్తులో అణ్వాయుధాల తయారీ కొనసాగుతుందని ఇప్పుడు మనం బహిరంగంగా చెప్పగలనని మెద్వెదేవ్ పేర్కొన్నారు. ఇరాన్‌కు నేరుగా తమ న్యూక్లియర్ వార్‌హెడ్‌లను సరఫరా చేసేందుకు అనేక దేశాలు సిద్ధంగా ఉన్నాయని మెద్వెదేవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఆ దేశాల పేర్లను ఆయన చెప్పలేదు. ఇరాన్ ప్రజలు ఇప్పుడు నిరంతర ముప్పు భయంలో ఉన్నారని, దేశంలోని అనేక చోట్ల పేలుళ్లు జరుగుతున్నాయని చెప్పారు. దాడుల వల్ల రాజకీయంగా ఇరాన్ బలపడుతుందన్నారు. ఇరాన్ రాజకీయ వ్యవస్థకు ఇబ్బందేమీ లేదని, మరింత బలపడే అవకాశం కూడా ఉందని చెప్పారు. ఇంతకు ముందు పాలనా వ్యవస్థతో విభేదించిన వారితో సహా ప్రజలు దేశ ఆధ్యాత్మిక నాయకత్వం వైపు మొగ్గుచూపనున్నారని అన్నారు. కాగా, ఇరాన్ అణుస్థావరాలపై అమెరికా దాడుల నేపథ్యంలో తాను మాస్కో వెళ్తున్నట్టు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి ప్రకటించారు. రష్యా అధ్యక్షుడు వ్లాడిమిర్ పుతిన్‌తో ఉన్నత స్థాయి సమావేశం జరుపనున్నట్టు చెప్పారు. ఇస్తాం బుల్‌లో ఓఐసీ సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన అరాగ్చి పుతిన్‌ను కలుస్తామని తెలిపారు. ఇరాక్‌కు రష్యా మిత్రుడని, తాము ఒకరితో ఒకరు ఎప్పుడూ సంప్రదించుకుంటూనే ఉంటామని చెప్పారు. పుతిన్‌తో సీరియస్ చర్చలు జరపనున్నట్టు చెప్పారు.

# తప్పక ప్రతీకారం తీర్చుకుంటాం..

### ఐక్యరాజ్యసమితిలో ఇరాన్ రాయబారి




**న్యూయార్క్,జూన్ 23:** అమెరికా, ఇజ్రాయెల్ ఇటీవల చేపట్టిన వైమానిక దాడులపై ఇరాన్ రాయబారి అమీర్ సయీద్ ఇరావానీ తీవ్రంగా స్పందించారు. అమెరికాపై తగిన సమయంలో స్పందిస్తామని పేర్కొన్నారు. న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అత్యవసర సమావేశంలో ఆయన అమెరికాపై ధ్వజమెత్తారు. అలాగే ఈ సమావేశంలో రష్యా, ఇరాన్ ప్రతినిధులు కూడా స్పందించారు. తమకు పూర్తి రక్షణ హక్కు ఉంది. అమెరికా, ఇజ్రాయెల్ చేసిన దాడులపై ఇరాన్ తగిన విధంగా స్పందిస్తుంది. ఆ స్పందన ఎప్పుడు, ఎలా, ఏ స్థాయిలో ఉంటుందో ఇరాన్ సైనిక బలగాలే నిర్ణయించేది. మరోవైపు దౌత్యాన్ని ఇజ్రాయెల్ ధ్వంసం చేసింది. ఇజ్రాయెల్ ఉద్దేశపూర్వకంగా దౌత్య మార్గాన్ని నాశనం చేసింది. తాము సమాధానానికి సిద్ధంగా ఉన్నట్టు ఇజ్రాయెల్ నటించినా, అది అంతర్జాతీయ సమాజాన్ని మభ్యపెట్టే ప్రయత్నమే అవుతుందని ఆయన అన్నారు. పాశ్చాత్య దేశాలపై కూడా ఇరావానీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పాశ్చాత్య దేశాలు ఇరాన్ చర్చల తిరిగి రావాలని అంటున్నాయని, అసలు తాము చర్చల నుంచి బయటకు వెళ్లలేదన్నారు. తమ మా విదేశాంగ మంత్రి ఇప్పటికే స్పష్టం చేశారని గుర్తు చేశారు. చర్చలు జరుగుతున్న వారంలోనే అమెరికా ఈ దాడులు చేసిందని, వాటిని చూసి ఏం నేర్చుకోవాలని ఆయన అడిగారు. ఇలాంటి చర్యలు అత్యంత రాజకీయ ఉద్దేశ్యాలతో చేసినవని, అంతర్జాతీయ నిబంధనలకు విరుద్ధమైనవని అన్నారు. ఇరాన్‌లో పౌరుల ప్రాణనష్టానికి, ముఖ్యంగా మహిళలు, పిల్లలు మృతి చెందటానికి, అత్యవసర సదుపాయాల వినాశనానికి అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, ఇజ్రాయెల్ పూర్తిగా బాధ్యత వహించాలని ఘాటుగా స్పందించారు. ఈ సమయంలో భద్రతా మండలి తగిన చర్యలు తీసుకోకపోతే అంతర్జాతీయ శాంతి భద్రతను కాపాడే బాధ్యతను, విశ్వసనీయతను శాశ్వతంగా కోల్పోతుందని ఇరావానీ స్పష్టం చేశారు. ఇరాన్‌పై అమెరికా జరిపిన వైమానిక దాడులపై అత్యవసర సమావేశంలో రష్యా ఐక్యరాజ్యసమితి రాయబారి వాసిలీ నెబెంజియా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరాన్ అణు కేంద్రాలపై అమెరికా వైమానిక దాడులపై ఇజ్రాయెల్ ఐక్యరాజ్యసమితి శాశ్వత ప్రతినిధి డ్యానీ డానాన్ కొనియాడారు. ఈ దాడులను ఆయన మానవాళికి ఉన్న అతిపెద్ద ముప్పును తొలగించే కీలక చర్యగా అభివర్ణించారు. అయినా దాన్ని కొన్ని దేశాలు దాన్ని తప్పుపడుతున్నా యని భద్రతా మండలి సభ్యులను ప్రశ్నించారు. ఇరాన్ పౌర వినియోగానికి మించిన స్థాయిలో యూరేనియం ఎన్ని టైమ్స్ శుద్ధి చేస్తే మీరు మోనంగా అంటారని అడిగారు. ఖిఇజ్రాయెల్‌ను నాశనం చేయాలన్న వారి ఆలోచలన గురించి మీరు ఎందుకు స్పందించలేకపోయారని నిల దీశారు. ఇరాన్ చర్చల ముసుగులో రహస్యంగా రాకెట్లు నిర్మించడంలో యూరేనియం శుద్ధిలో పురోగమించిందన్నారు. వారికి అన్ని అవకాశాలు ఇచ్చామన్నారు.కానీ వారు మారకపోతే, మార్చాల్సిన అవసరమే వచ్చిందని స్పష్టం చేశారు.




### ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం వేళ..

# టెహ్రాన్‌లో భారతీయ ఇంజినీర్ అదృశ్యం

**న్యూఢిల్లీ, జూన్ 23:** పశ్చిమాసియాలో ఉద్రిక్తలు నానాటికీ పెరుగుతున్నాయి. అటు అమెరికా, ఇటు ఇజ్రాయెల్ దాడులతో ఇరాన్‌లో పరి స్థితులు భయానకంగా ఉన్నాయి. ఈ ఉద్రిక్తతల వేళ భారత్‌కు చెందిన ఓ ఇంజినీర్ ఇరాన్‌లో అదృశ్యమయ్యారు. దీనితో తమకు సాయం చేయాలని అతడి కుటుంబం కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. బీహార్‌లోని సివాన్ ప్రాంతానికి చెందిన సిరాజ్ అలీ అన్సారీ (25) ఓ ప్రైవేట్ కంపెనీలో క్వాలిటీ కంట్రోల్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. కొన్నిరోజుల క్రితం అతడితోపాటు మరో 30-35మంది సదరు కంపెనీ నెల రోజుల వర్క్ వీసాపై ఇరాన్‌లో అరాక్ ప్రాంతంలో ఓ ప్లాంట్ నిర్మాణం కోసం పంపించింది. దీంతో సిరాజ్ ఈ నెల9న సౌదీ అరేబియా మీదుగా ఇరాన్ చేరుకున్నాడు. ఆ తర్వాత కొన్ని రోజులకే ఇరాన్‌పై ఇజ్రాయెల్ 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో దాడులు చేపట్టింది.

వీరు ఉన్న అరాక్ ప్రాంతంలోనూ ఇజ్రాయెల్ క్షిపణి దాడులు చేసింది. దీంతో సిరాజ్‌తోపాటు మిగతా వారిని ఓ రిఫైనరీ ప్లాంట్ టౌన్‌షిప్‌కు తరలించారు. అయితే ఆ తర్వాత నుంచి తమ కుమారుడి ఆచూకీ తెలియరావడంలేదని సిరాజ్ తండ్రి హజ్రత్ అలీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 17న అతడితో చివరిసారిగా మాట్లాడానని, ఆ తర్వాత నుంచి ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తోందని తెలిపారు. తాను ఉంటున్న ప్రాంతానికి కేవలం కిలోమీటరు దూరంలోనే పేలుడు సంభవించినట్లు సిరాజ్ తమతో చివరిసారిగా చెప్పినట్లు అతడి తండ్రి మీడియాకు వివరించారు. తమ కుమారుడి ఆచూకీ కోసం జిల్లా యంత్రాంగాన్ని ఆశ్రయించామని అన్నారు. అతడి ఆచూకీ గుర్తించి క్షేమంగా స్వదేశానికి తీసుకొచ్చేందుకు సాయం చేయాలని కేంద్ర విదేశాంగ శాఖను అభ్యర్థించారు. ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతలతో పశ్చిమాసియా రగులుతోన్న సంగతి తెలిసిందే. దీంతో ఇరాన్‌లో చిక్కుకున్న భారతీయుల కోసం భారత్ 'ఆపరే షన్ సింధు' కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా ఆదివారం సాయంత్రం మరో 285 మందిని స్వదేశానికి తీసుకొచ్చింది. అలా ఇప్పటివరకు ఇరాన్‌నుంచి 1,713 మంది భారతీయులను క్షేమంగా స్వదేశానికి తరలించింది.

## ఇజ్రాయెల్‌కు గూఢచర్యం చేస్తున్నారని.. ఇరాన్‌లో వరుస ఉరిశిక్షలు!



**టెహ్రాన్, జూన్ 23:** ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధం తీవ్ర స్థాయికి చేరుకుంది. భీకర దాడులతో ఇరుపక్షాలు విరుచుకుపడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్‌కు గూఢచర్యం చేస్తున్న ఓ వ్యక్తికి ఇరాన్ ఉరిశిక్షను అమలుచేసింది. ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ సర్వీస్ మొస్సాద్‌కు కీలక సమాచారం అందించిన ఘటనలో మొహమ్మద్ అమీన్ అనే వ్యక్తిని సోమవారం ఉరి తీసినట్లు ఇరాన్ న్యాయవ్యవస్థ పేర్కొంది. ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించిన తర్వాత.. సమాచారం లీక్ చేస్తున్న కారణాలతో ఇరాన్ ఇలా ఉరి తీయం ఇది మూడోసారి. మొస్సాద్ సహకారంతో మొహమ్మద్ అమీన్ ఓ సైబర్ నెట్‌వర్క్‌ను నడుపుతున్నాడని.. ఇరాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మీడియా ఆపరేషన్స్ చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు అతడు పొరుగు దేశంలో ఇజ్రాయెల్ ఏజెంట్లతో భేటీ అయినట్లు ఆరోపించారు. ఇస్లామిక్ రిపబ్లిక్ సాయుధ దళాలకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో ప్రచారం చేయడం అతడికి అప్పగించిన పని అని పేర్కొన్నారు. ఇలాంటి గూఢచర్య ఆరోపణలతోనే గతవారం మాజిద్ మోసయేబి, ఇస్మాయిల్ ఫక్రీ అనే వ్యక్తులను ఇరాన్ ఉరి తీసింది. ఈ ఘటనలపై ప్రపంచ మానవ హక్కుల సంఘాలు, పలు సంస్థలు తీవ్రంగా స్పందిస్తున్నాయి. ఇరాన్ న్యాయ ప్రక్రియలో పారదర్శకతను ప్రశ్నిస్తూ తీవ్ర విమర్శలు చేశాయి. ఎలాంటి ఆధారాలు చూపకుండా బహిరంగ విచారణలు చేపట్టకుండా ఉరి శిక్షలను అమలు చేస్తున్నారని మండిపడ్డాయి. ఇక ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరుకున్నాయి. తాజాగా ఇరాన్‌లోని బాలిస్టిక్ క్షిపణి స్థావరాలై దాడు చేసి ఇజ్రాయెల్ ధ్వంసం చేసింది. మరోవైపు ఇరాన్ క్షిపణులతో ఇజ్రాయెల్‌పై విరుచుకుపడింది. ఇరాన్ 15 బాలిస్టిక్ క్షిపణులతో పలు ప్రాంతాల్లో దాడులకు దిగినట్లు ఐడిఎఫ్ వెల్లడించింది.



## సిరియా చర్చిలో ఆత్మాహుతి దాడి: 24మంది మృతి

**డమాస్కస్:** సిరియా రాజధాని డమాస్కస్ శివారులో ఉన్న ఓ చర్చిలో ఆత్మాహుతి (Suicide Bombing) దాడి జరిగింది. ద్వెయిల్ ప్రాంతంలోని మార్ ఎలియాస్ చర్చిలో ఈ ఘటన చోటుచేసుకున్నది. కిక్కిరిసిన చర్చిలో జనం ప్రార్థనలు చేస్తుండగా ఓ వ్యక్తి తనను తాను పేల్చుకున్నాడు. దీంతో ఇప్పటివరకు 22 మంది చనిపోయారు.మరో 63 మంది గాయపడ్డారు. చనిపోయినవారిలో చిన్నారులు కూడా ఉన్నారు. ఈ దాడికి సంబంధించి ఏ ఉగ్రసంస్థ బాధ్యులమని ప్రకటించుకోలేదు. Damascus 1 చర్చిలో జనం మధ్యకు చేరుకున్న ఓ వ్యక్తి తొలుత తుపాకీతో కాల్పులు జరిపి, అనంతరం తనను తాను పేల్చుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపినట్లు సిరియా అంతర్గత మంత్రిత్వ శాఖ వెల్లడించింది.దుండగుడు చర్చిలో గ్రెనేడ్ విసిరినట్లు చర్చి బిషప్ తెలిపారు. దాడికి పాల్పడినవ్యక్తిని తాను చూశానని, అతనితోపాటు మరో ఇద్దరు కూడా ఉన్నారని ప్రత్యక్ష సాక్షి పేర్కొన్నారు. ఈ దాడిని సిరియా సమాచార మంత్రిత్వశాఖ మంత్రి హమ్జా మొస్తాఫా ఖండించారు.దీనిని పిరికిపంద దాడిగా అభివర్ణించారు. కాగా,చర్చిల్లో దాడులు జరగడం సిరియాలో

# హనీమూన్ మర్డర్‌కేసులో ప్రాపర్టీ డీలర్

### రఘువంశీ హత్యలో కొత్త ట్విస్ట్



షిల్లాంగ్,జూన్ 23: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మేఘాలయ హనీమూన్ హత్య కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. భర్త రాజా రఘువంశీని హత్య చేసిన కేసులో ప్రధాన నిందితురాలైన సోనమ్ రఘువంశీ, ఆమె అనుచరులు ఇండోర్‌లోని ఒక ఫ్లాట్‌లో తలదాచుకున్న విషయం తెలిసిందే. అయితే, ఇప్పుడు ఆ ఫ్లాట్ యజమాని లోకేంద్ర తోమర్‌పై మేఘాలయ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దృష్టి సారించింది. హత్యకు సంబంధించిన కీలక సాక్ష్యాధారాలను లోకేంద్ర తోమర్ మాయం చేశాడని పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసు వర్గాల సమాచారం ప్రకారం, సోనమ్ రఘువంశీ ఇండోర్‌లోని హీరాబాగ్ ప్రాంతంలో ఉన్న ఫ్లాట్ నుంచి వెళ్లేటప్పుడు ఒక బ్యాగ్‌ను అక్కడే వదిలేసింది. ఆ బ్యాగ్‌లో ఒక నాటు తుపాకీ, ఆమె ఫోన్, రాజాకు చెందిన కొన్ని నగలు, సుమారు ఐదు లక్షల రూపాయల నగదు ఉన్నాయని భావిస్తున్నారు. ఈ బ్యాగ్‌ను ఫ్లాట్ యజమాని, ఒక నిర్మాణ రంగ సంస్థ అధినేత అయిన లోకేంద్ర తీసుకెళ్లాడని సిట్ అనుమానిస్తోంది. ఈ కేసులో అరెస్టయిన ప్రాపర్టీ డీలర్ సిలోమ్ జేమ్స్‌ను విచారిస్తున్న సమయంలో లోకేంద్ర పేరు వెలుగులోకి వచ్చింది. హత్య నిందితులకు ఫ్లాట్‌ను అద్దెకు ఇప్పించింది ఈ సిలోమ్ జేమ్స్. సోనమ్ పోలీసులకు లొంగిపోయిన కాసేపటికి ఫ్లాట్ నుంచి ఆమె బ్యాగ్‌ను తీసేయమని లోకేంద్ర తనను అడిగాడని సిలోమ్ జేమ్స్ పోలీసులకు చెప్పాడు. అయితే, తాను తీయకపోవడంతో ఫ్లాట్ యజమానే స్వయంగా ఆ బ్యాగ్‌ను తీసుకెళ్లాడని జేమ్స్ తెలిపాడు. అంతేకాకుండా, తన ఫ్లాట్ సమీపంలోని ఒక కారు షోరూమ్ సీసీటీవీ ఫుటేజ్‌ను సంపాదించడానికికూడా తోమర్ ప్రయత్నించాడని పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం లోకేంద్ర తోమర్ పరారీలో ఉన్నాడని, అతని ఫోన్ స్విచ్ ఆఫ్ అయిందని తెలిసింది. ఇండోర్ లో అతని కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు.

# సీటివ్వలేదని ప్రయాణికుడిపై బిజెపి ఎమ్మెల్యే దాడి



**న్యూఢిల్లీ,జూన్ 23:** వందే భారత్ రైలులో ఓ ఎమ్మెల్యే ప్రయాణికుడిపై దౌర్జన్యానికి పాల్పడ్డాడు. సీటు మార్చుకోలేదన్న కోపంతో తన అనుచరులతో కొట్టించాడు. ఎమ్మెల్యే అనుచరుల దాడిలో ఆ ప్రయాణికుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన ఢిల్లీ భోపాల్ వందే భారత్ రైలులో ఆలస్యంగా వెలుగుచూసింది. సంఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే ఉత్తర ప్రదేశ్, ఝాన్సీ ఎమ్మెల్యే రాజీవ్ సింగ్ తన భార్య, కొడుకుతో కలిసి ఢిల్లీభోపాల్ వందే భారత్ రైలు ఎక్కాడు. అయితే, ఆ ఎమ్మెల్యేకు కంపార్ట్ మెంట్ చివరన సీటు కేటాయించబడింది. ఆయన భార్య, కొడుకు కంపార్ట్‌మెంట్ ముందు భాగంలో సీట్లు కేటాయించబడ్డాయి.

భార్య, కొడుకు దగ్గర కూర్చోవాలని ఎమ్మెల్యే అనుకున్నాడు. వారి పక్క సీటులో ఉన్న వ్యక్తిని సీటు మారమని అడిగాడు. ఇందుకు అతడు ఒప్పుకోలేదు. దీంతో ఎమ్మెల్యే ఆగ్రహానికి గురయ్యాడు. తన అనుచరులకు విషయం చెప్పాడు. రైలు ఝాన్సీకి రాగానే ఎమ్మెల్యే అనుచరులు కంపార్ట్‌మెంట్‌లోకి వచ్చారు. సీటు మార్పుకు ఒప్పుకోని వ్యక్తితో గొడవ పెట్టుకున్నారు. తర్వాత విచక్షణా రహితంగా అతడిపై దాడి చేసి కొట్టారు. ఆ వ్యక్తిని చెప్పులతో కూడా కొట్టడం గమనార్హం. ఎమ్మెల్యే అనుచరుల దాడిలో ఆ వ్యక్తి ముక్కుకు దెబ్బ తగిలింది. రక్తం బొటబొటా కారింది. ఆ రక్తంతో చొక్కా మొత్తం తడిసిపోయింది. ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే దాడి తర్వాత ఎమ్మెల్యేనే బాధితుడిపై రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎమ్మెల్యే తన కంప్లైంట్‌లో నేను నా భార్య, కొడుకుతో రైలులో ప్రయాణిస్తూ ఉన్నాను. అతడు నా భార్యతో తప్పుగా ప్రవర్తించాడని పేర్కొన్నాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సీటు విషయంలోనే గొడవ జరిగినట్లు గుర్తించారు. సీసీటీవీ ఆధారంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రస్తుతం సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

### సంపన్నులపై ఐదుశాతం ఆదాయపుపన్ను

# 2028నుంచి అమలుకు ఓమన్ నిర్ణయం

**మస్కట్,జూన్ 23:** ఒమన్ దేశం ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాల కోసం అన్వేషిస్తోంది. అందులో భాగంగా ఆదాయంపై పన్ను వేయాలనుకుంటోంది. ఇన్‌కమ్ ట్యాక్స్‌ను 2028 నుంచి అమల్లోకి తీసుకురావాలని చూస్తోంది. అయితే అధిక సంపాదన ఉన్న వారి నుంచి మాత్రమే ఒమన్ పన్ను వసూలు చేయాలని భావిస్తోంది. ఏడాదికి 42 వేల రియాల్స్ అంటే 1.09లక్ష డాలర్లు కంటే ఎక్కువ సంపాదించే వారిపై 5శాతం చొప్పున పన్ను వేయాలని ఒమన్ యోచిస్తోంది.

దాంతో పన్ను పరిధిలోకి వచ్చే వారి సంఖ్య 1 శాతంగా ఉండవచ్చునని అంచనా వేస్తోంది. ఇనకమ్ ట్యాక్స్ అమల్లోకి వస్తే ఆదాయంపై పన్ను వేస్తున్న తొలి గల్ఫ్ దేశంగా ఒమన్ నిలువనుంది.అయితే ఈ ఏడాది సౌదీ అరేబియా, బహ్రెయిన్ దేశాలు ద్రవ్యలోటు ఎదుర్కొనే అవకాశం ఉందన్న అంచనాలు వెలువడుతున్నాయి. అంతర్జాతీయంగా శిలాజ ఇంధనాలకు డిమాండ్ తగ్గుతున్నందున దీర్ఘ కాలంలో ఆదాయపు పన్ను లాంటి సంస్కరణలు తీసుకురావాల్సిన అవశ్యకత ఉంటుందని ఐఎంఎఫ్ పేర్కొంటోంది. ఈ నేపథ్యంలో చమురుపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని ఒమన్ భావిస్తోంది. తద్వారా వచ్చే ఆదాయాన్ని సంక్షేమానికి వెచ్చించాలను కుంటున్నట్లు ఒమన్ ఆర్థికమంత్రి బిన్ మహ్మద్ అల్ సఖ్రి స్పష్టంచేసారు. జీసీసీలోని ఇతర దేశాలకు ఒమన్ తీసుకున్న నిర్ణయం ఆదర్శంకావొచ్చని ఆర్థికవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం గల్ఫ్ దేశాల్లో ఆదాయంపై పన్ను ఉండదన్న కారణంతోనే ఇతర దేశాల్లోని సంపన్నవర్గాలకు చెందిన వారు అక్కడ నివాసాలు ఏర్పరచుకుంటున్నారన్నది వాస్తవమే.

24-6Pg6exHMNWJQE.qxd:24-6Pg6exHMNWJQE.qxd 01/01/01 9:15 AM Page 1



# జులై 6నుండి కపిలేశ్వరుని పవిత్రోత్సవాలు

**తిరుమల,జూన్ 23ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలో ప్రముఖశైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో జులై 6వతేదీ నుండి 9వరకు మూడురోజులు పవిత్రోత్సవాలు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. ఇందుకు జులై 6వతేదీ ఆదివారం సాయంత్రం అంకురార్పణ జరుగుతుంది. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు ,ఉత్సవాలు,సేవల్లో తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. వీటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఉత్సవాల్లో జులై 7వతేదీ సోమవారం మొదటిరోజు ఉదయం కపిలేశ్వరుని ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం, సాయంత్రం కలశపూజ, హోమం, పవిత్ర ప్రతిష్ట చేపడతారు. రెండవరోజు 8వతేదీ ఉదయం గ్రంది పవిత్ర సమర్పణ, సాయంత్రం యాగశాలపూజ, హోమం చేపడతారు. చివరిరోజు జులై 9న బుధవారం ఉదయం మహాపూర్ణాహుతి, కలశోద్వాసన, పవిత్ర సమర్పణ నిర్వహిస్తారు. సాయంత్రం 6గంటలకు పంచమూర్తులైన కపిలేశ్వరస్వామి, కామాక్షి అమ్మ,విఘ్నేశ్వరస్వామి, సుబ్రమణ్య స్వామి, చండికేశ్వరస్వామి ఊరేగింపుగా ఆలయ పురవీధుల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు.



అనంతపురం నగర వీధిలో ర్యాలీ నిర్వహిస్తున్న కమ్యునిస్టు పార్టీ కార్యకర్తలు, నాయకులు

# బిజెపితో దేశానికి పొంచి ఉన్న ప్రమాదం

- బిజెపి పాలనలో పెరిగిన పేదరికం, నిరుద్యోగం, అవినీతి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

**అనంతపురం, జూన్ 23 ప్రభాతవార్త బ్యూరో** ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో లౌకిక వాదానికి, అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విఘాతం, కలిగించే విధానాలను అనుసరిస్తోందని దీనివల్ల దేశానికి ప్రమాదకరమని, ఈ విధానాలకు వ్యతిరేకంగా కలిసికట్టుగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. సోమవారం అనంతపురంలో సిపిఐ నగర కార్యదర్శి ఎన్.శ్రీరాములు అధ్యక్షతన జరిగిన నగర మహాసభలలో రామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుల, మతాల మధ్య ఘర్షణ సృష్టించి రాజకీయ లబ్ది పొందడానికి కుట్రలు, కుతంత్రాలు చేస్తుందని ఆయన ఆరోపించారు. బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఒక్క మంచి పని కూడా చెప్పుకోవడానికి ఏమీ లేదని అన్నారు. అసత్యపు ప్రచారాలతో అధికారంలోకి వచ్చి దేశ ప్రజలను నిలువునా మోసం చేసిందన్నారు. తాము అధికా రంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా మని ఇచ్చిన హామీ ని అమలు చేయ డంలో విఫల మైందన్నారు. రైతు లను కార్మి కులను అన్ని వర్గాల ప్రజ లను మోసం చేసిం దన్నారు. ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా భారతదేశంలో 14.60 కోట్ల మంది ప్రజలు ఇప్పటికీ పేదరికంలో మగ్గుతున్నారని అంతేకాకుండా విచ్చలవిడిగా అవినీతి, నిరుద్యోగం పెరిగిందన్నారు. దేశంలో ఒక శాతం ఉన్న సంపన్న వర్గాల వారికి దోచిపెట్టడానికి మోడీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఒక శాతం కోటీశ్వరుల చేతిలోనే 40 శాతం దేశ సంపద ఉందని మోడీ ప్రభుత్వంలో వారు మరింత కోటీశ్వరులుగా పెరిగారని తెలిపారు. బిజెపి విధానాలను ప్రశ్నించే వారిపై నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల దేశంలో అన్ని మతాలు, కులాలు వారు ప్రశాంతమైన జీవితాన్ని కొనసాగిస్తున్నారని అయితే బిజెపి ప్రభుత్వం మాత్రం భారత రాజ్యాంగాన్ని తొలగించి దేశంలోనే ప్రజల యొక్క ఐక్యతను చెడు కొట్టడానికి చర్యలు చేపడు తుందన్నారు. ప్రజలందరూ కూడా దీనిని ఐక్యతతో వ్యతిరేకించాలన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దుర్మార్గంగా వ్యవహరిస్తూ ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదిగారని ట్రంపు విధానాలను కూడా వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలో శాంతి నెలకునాలంటే కమ్యూనిస్టు పార్టీలు అధికారంలోకి రావలసిన అవసరం ఉందన్నారు. భారతదేశ స్వతంత్ర పోరాటంలో సిపిఐ అగ్రభాగాన నిలిచిందని స్వతంత్రం కోసం సిపిఐకి చెందిన ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేశారని ఎంతోమంది అగ్ర నాయకులు జైలుకు కూడా వెళ్లారని తెలిపారు. భారతదేశంలో వంద సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అనిప్రజల హక్కుల కోసం అలుపెరుగని పోరాటాలను నిర్వహించిందన్నారు.

# సిఎం కప్ పోటీలతో గ్రామస్థాయి క్రీడాకారుల ప్రతిభను వెలికితీస్తాం

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** సిఎం కప్ పోటీలు నిర్వహించి గ్రామస్థాయి క్రీడాకారుల ప్రతిభను వెలికితీస్తామని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ప్రముఖ కోచ్‌లను నియ మిస్తామని చెప్పారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఒలింపిక్ డే వేడుకలు నిర్వహించారు. 14 ప్రాంతాల నుంచి ఒలింపిక్ రన్ ద్వారా విద్యార్థులు ఇక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొత్తగా తీసుకురానున్న క్రీడా పాలసీలో అన్ని రకాల క్రీడాకా రులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందిస్తామని పేర్కొన్నారు.'క్రీడా రంగానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బడ్జెట్లో అధిక మొత్తం కేటాయించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువస్తున్న క్రీడా పాలసీకి త్వరలో రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపనుంది. నైపుణ్యమున్న యువతను బయటకు తీసుకొచ్చి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొస్తామన్నారు.ఇటీవల ఉత్తరాఖండ్‌లో జరిగిన 38వ జాతీయ క్రీడలలో పాల్గొని తెలంగాణ రాష్ట్రానికి పతకాలు సాధించిన క్రీడా కారులకు నగదు రూ.84 లక్షలనగదు పురస్కారాన్ని అందజేశారు.

**త్వరలోనే రాష్ట్రంలో స్పోర్ట్స్ పాలసీ: జయేశ్ రంజన్**

ఒలింపిక్స్‌లో మన ప్రతిభను కనబరచడానికి కృషి చేయాలని ఐటీ,క్రీడల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ పిలుపు నిచ్చారు. ప్రపంచ వ్యాపనతంగా చాలా దేశాలు ఒలింపిక్స్‌లో తమ సత్తా చాటుతున్నా యన్నారు. క్రీడారంగంలో దేశం దూసుకు పోతోందని రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు జితేందర్‌రెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి క్రీడా రంగంపై ఆసక్తిగా ఉన్నారని పేర్కొన్నారు.

**పతకాలు సాధిం చిన వారికి ఉద్యోగాలు: శివా సేనారెడ్డి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా క్రీడా పాలసీని తీసుకు వస్తోందని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి అన్నారు. దీని తర్వాత క్రీడాకారులకు మంచి ప్రోత్సాహకాలు ఉంటాయని చెప్పారు. పతకాలు సాధించిన క్రీడాకారులకు ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఒలింపిక్ పతక విజేత దీప్తి జివాంజీ, ఐజి స్పోర్ట్స్ అండ్ వెల్ఫేర్ ఎం.రమేష్, డబుల్ ఒలంపియన్ మంజిత్, అర్జున అవార్డు గ్రహీతలు మిగతా దడ్ వే అనుప్‌కుమార్ యామ, ఇంటర్నేషనల్ అథ్లెట్ నందిని ఆగసర, మహిళా క్రికెటర్ గొంగిడి త్రిష వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.




# ఒక్క ప్లాట్ రూ.33 కోట్లు..

**గచ్చిబౌలిలో రికార్డు స్థాయి ధర పలుకుతున్న భూమి**

**హౌసింగ్ బోర్డు స్థలాలకు డిమాండ్**

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** రాజధాని పరిసరప్రాంతాల్లోని హౌజింగ్ బోర్డుకు చెందిన భూముల బహిరంగ వేలంలో మరోసారి రికార్డు స్థాయి ధరలు పలికాయి. గచ్చిబౌలి ప్రాంతం లోని ఒక కమర్షియల్ ప్లాట్‌ను ఏకంగా రూ.33 కోట్లకు కొనుగోలు చేయడానికి ముందుకు రాగా,మరో చోట రూ. 13.51 కోట్లు పలికింది. రెండు ఎంఐజి ప్లాట్లను కూడా సుమారు 4.50 కోట్లకు పైగా వెచ్చించి బహిరంగ వేలంలో దక్కించుకోడానికి పోటీపడ్డారు.అలాగే చింతల్ ప్రాంతంలోని ప్లాట్లను కూడా కోట్లాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేశారు.మొత్తం 11 ప్లాట్లను వేలం వేయగా రూ.65.02 కోట్ల మేర ఆదాయం వచ్చిందని హౌజింగ్ బోర్డు వైస్ చైర్మన్, హౌజింగ్ కమిషనర్ వి.పి.గౌతం తెలిపారు.నగరంలోని చింతల్, గచ్చిబౌలి, నిజాంపేట తదితర ప్రాంతాల్లో వివిధ రకాలైన ప్లాట్లకు సోమవారం నాడు హౌజింగ్ బోర్డు అధికారులు బహిరంగ వేలం నిర్వహించారు. చింతల్ ప్రాంతంలో 266 చదరపు గజాల విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ ప్లాట్లు,గచ్చిబౌలి ప్రాంతంలో కమర్షియల్ ప్లాట్లు, నిజాంపేటలో 413 చదరపు గజాల ప్లాట్లు వీటిలో ఉన్నాయి.కూకట్ పల్లి కెపిహెచ్ బి కాలనీ కమ్యూనిటీ హాల్ లో నిర్వంచిన ఈ స్థలాల వేలం పాటలో 55 మంది పాల్గొన్నారని హౌజింగ్ కమిషనర్ పేర్కొన్నారు.గచ్చిబౌలి ప్రాంతంలో 3271 చదరపు గజాల భూములు, చింతల్ ప్రాంతంలో 799.98 చదరపు గజాలు, నిజాంపేటలో 1653 చదరపు అడుగుల విస్తీర్ణంలో వేలం వేయగా రూ.65.02 కోట్లు బోర్డుకు ఆదాయంగా వచ్చింది. గచ్చిబౌలి హౌజింగ్ బోర్డు కాలనీలో ఉన్న 1487 గజాల కమర్షియల్ ల్యాండ్ ను గజానికి రూ.2.22 లక్షలు చొప్పున సుమారు రూ.33 కోట్లకు కొనుగోలు చేశారు.ఈ భూములకు చదరపుగజానికి 1.20 లక్షలను ఆఫ్‌సెట్ ధరగా నిర్ధారించగా వేలం పాటలో అది 2.22 లక్షలు పలికింది.అట్లాగే ఇదే ప్రాంతంలోని 1200 గజాల పాఠశాలభూములకు ఆఫ్ సెట్ ధర చదరపు గజానికి 80 వేలుగా నిర్ధారించగా, వేలంలో ఆ భూములకు రూ. 1.12 లక్షలకు కొనుగోలు చేశారు. అలాగే ఇక్కడి రెండు ఎంఐజి ప్లాట్లు చదరపు గజం రూ.1.86 లక్షలు, రూ.1.32 లక్షల ధరలు పలికాయి. ఒక్క గచ్చిబౌలి ప్రాంతానికి సంబంధించిన భూముల ద్వారానే రూ.55 కోట్ల 56 లక్షల 84 వేలు ఆదాయం హౌజింగ్ బోర్డుకు సమకూరింది. కుత్బు ల్లాపూర్ మండలంలోని చింతల్ ప్రాంతంలోని హౌజింగ్ బోర్డు ఎంఐజి ప్లాట్లు కూడా అత్యధిక ధరలతో బహిరంగ వేలంలో అమ్ముడు పోయాయి.ఈ ప్రాంతంలో మొత్తం10ప్లాట్లను వేలం వేయగా,వీటిలో ప్లాట్ నెం.113,114,115ల ద్వారానే సుమారు రూ. 8.11 కోట్లమేర ఆదాయంవచ్చింది. నిజాం పేట బాచుపల్లిలోని 4 ప్లాట్లను సుమారు రూ.70 లక్షలకు వేలం పాటలో కొనుగోలు చేశారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కొనసాగుతున్న బాధితుల వాంగ్మూలం నమోదు

**సిట్ ఎదుట హాజరైన కాంగ్రెస్ నేత సుధీర్‌రెడ్డి**

**బిజెపి ఎంపి ఈటలకు పోలీసుల నోటీసులు**

**నేడు విచారణకు హాజరు**

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో బాధితుల వాంగ్మూలం నమోదు కొనసాగుతోంది. జుబ్లీహిల్స్ ఎసి పి కార్యాలయంలో జరుగుతున్న వాంగ్మూలం నమోదుకు సోమవారం నాడు వరంగల్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేత బిళ్ల సుధీర్ రెడ్డి నాటి ఫోన్ ట్యాపింగ్‌పై వాంగ్మూలం ఇచ్చారు. అప్పట్లో ఫోన్ ట్యాపింగ్ వల్ల తాను ఎదుర్కొన్న కష్టాలను ఆయన పోలీసులకు వివరించారు. తనతో పాటు అప్పట్లో చాలా మంది కాం గ్రెస్ నేతలు, ఇతరుల ఫోన్‌లను ట్యాపింగ్‌కు గురయ్యిందని ఆయన తెలిపారు. ఈ కేసుపై సమగ్రంగా విచారణ జరపాలని, దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన సిట్ అధికా రులను కోరారు. ఈ కేసులో వున్న వారు ఎంతటి వారైనా వదల కూడదని ఆయన కోరారు. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసులో బిజెపి ఎం పి ఈటల రాజేందర్‌కు సిట్ అధికారులు సోమవారం నాడు నోటీసులు జారీ చేశారు. ఈ కేసులో మంగళవారం నాడు తమ ఎదుట విచారణకు హాజరై వాంగూమ్లం ఇవ్వాలని వారు కోరారు. ఇంకోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి సిఎం రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ నేత సింగిరె డ్డి హరివర్ధన్ రెడ్డి ఫోన్‌లు సైతం అప్పట్లో ట్యాప్ అయినట్లు సిట్ అధికారులు గుర్తించారు. దీనిపై వారికి సిట్ అధికారులు నోటీసులు ఇచ్చి వాంగ్మూలం నమో దు చేయాలని నిర్ణయించారు.

# మహారాష్ట్రలో దారుణం.. నీట్‌లో ర్యాంకు రాలేదని కూతురును కొట్టి చంపిన తండ్రి

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** వైద్యవిద్య ప్రవేశపరీక్ష నీట్‌లో తక్కువ మార్కులు తెచ్చుకుందనే కోపంతో ఓ కిరాతక తండ్రి తన కుమార్తెను దుడ్డు కర్రతో చావబాది దారుణంగా హత్య చేసిన ఘటన మమారాష్ట్రలో వెలుగు చూసింది. వివరాలు ఇలావున్నాయి.

సాంగ్లీ జిల్లాకు చెందిన ధోండీరాం ఖోసలేలో ఒక పాఠశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నాడు. ధోండీరాం కూతురు ఇటీవల నీట్ పరీక్ష రాయగా ర్యాంకు రాలేదు.

దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ధోండీరాం ఆదివారం కూతురును దుడ్డు కర్రతో చావబాదాడు. ఈ దెబ్బలకు తాళలేక ఆ బాలిక తీవ్రంగా గాయపడి ఇంట్లోనే స్పృహ కోల్పోయింది.

అయితే కుమార్తెను ఆసుపత్రికి కూడా తీసుకు వెళ్లకుండా అక్కడే పడవేసిన ధోండీరాం పాఠశాలకు వెళ్లిపోయాడు. కొన్ని గంటల తరువాత అతను ఇంటికి తిరిగివచ్చి చూడగా అచేతనంగా ఉన్న కుమార్తెను ఆసుపత్రికి తీసుకు వెళ్లగా అప్పటికే బాలిక మరణించినట్లు వైద్యులు ప్రకటించారు. ఈ కేసులో ధోండీరాంను పోలీసులు అరెస్టు చేశారు.

# అమెరికాకు సొంతగడ్డపైనే మిన్నంటిన నిరసనలు

**ఇజ్రాయెల్‌కు మద్దతు నిలిపివేయాలంటూ నినాదాలు**

**న్యూయార్క్, జూన్ 23:** ఇరాన్‌పై యుద్ధానికి దిగిన అమెరికాకు సొంత దేశంలోనే నిరసనలు మిన్నంటాయి. ఇజ్రాయెల్‌కు మద్దతివ్వడం ఆపండి అంటూ ప్లకార్డులుధరించిన నిరసన కారులు ఆందోళనలుచేపట్టారు. శ్వేత సౌధం ముందే డొనాల్డ్ ట్రంప్‌కు వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. ఇక ఇరాన్‌పై యుద్ధం వద్దు. ఇజ్రాయెల్‌కు మద్దఉ ఇవ్వడం ఆపివేయండి గాజాలో నరమేధం ఆగిపోవాల్సిందే అని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నుద్దేశించి పలువురు ఇరాన్‌జెండాలను చేతబూని నినాదాలు చేసారు. అలాగేమరికొందరు ఇరాన్‌కు మద్దతుగా రోడ్లపైకి వచ్చి పాటలు పాడుతూ తమ నిరసనగళం విప్పారు. ప్రస్తుతం యుద్ధ వ్యతిరేక నినాదాలతో అమెరికా ప్రధాన నగరాలు బోస్టన్, చికాగో, న్యూయార్క్‌టైమ్ స్క్వేర్‌దగ్గర హ్యాండ్స్ఆఫ్ ఇరాన్ స్లోగన్లు ఉన్న బ్యానర్లను ప్రదర్శిస్తూ కొందరు నిరసన చేపట్టారు. వైట్‌హౌస్‌వద్ద ఉన్న నిరసనల్లో పశ్చిమాసియా ఉద్రిక్తతల్లో అమెరికా జోక్యం చేసుకోవద్దంటూ నినాదాలుచేయడం గమనార్హం.




టెహ్రాన్‌పై అమెరికాకు చెందిన బీ-2 బాంబర్లు దాడులుజరిపి సోమవారం ఉదయం వెనక్కి వచ్చేసాయి. ఆపరేషన్ మిడ్‌నైట్ హామర్ పేరుతో 25 నిమిషాల్లోనే ఇరాన్ అణుకేంద్రాలైన ఫోర్డో, ఇస్ఫాహాన్; నటాం జ్‌లపై దాడులు చేసామని అమెరికా ప్రకటించింది. ఈ క్రమంలోనే అమెరికాలో యుద్ధ వ్యతిరేక నిరసనలు తీవ్రం అయ్యాయి. మరోవైపు ఆందోళనల నేపథ్యంలో అక్కడిభద్రతా బలగాలు అలర్ట్ అయ్యాయి. దౌత్య కార్యాలయాలతోపాటు మతపరమైన కేంద్రాలదగ్గర భద్రతను కట్టుదిట్టం చేసారు. ఇప్పటికే పలువురు ఆందోళన కారుల్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# ఎంపి రఘునందన్‌రావుకు బెదరింపు కాల్

**పోలీసు ఉన్నత అధికారులకు ఎంపి ఫిర్యాదు**

**సంగారెడ్డి బ్యూరో, జూన్ 23, ప్రభాతవార్త:** బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావుని చంపేస్తామని పీపుల్స్ వార్ మావోయిస్టుల పేరుతో ఫోన్ బెదిరింపు కాల్ రావడం సోమవారం సంగారెడ్డి జిల్లాలో తీవ్ర చర్చనీయాంశమైంది.. సోమవారం సాయంత్రం లోగా చంపుతామంటూ ఎంపీని హెచ్చరించారు. తాను మధ్యప్రదేశ్‌కి చెందిన మావోయిస్టునని బెదిరింపులకు పాల్పడ్డాట్లు తెలుస్తోంది.సోమవారం మేడ్చల్ జిల్లాలోని దమ్మాయిగూడలో రఘునందన్ రావు పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎంపీ పాల్గొన్నారు. ఈ సమయంలోనే రఘునందన్‌రావుకి ఆగంతకుడి నుంచి ఫోన్ వచ్చింది.అయితే ఆ ఫోన్ కాల్‌ని రఘునందన్‌రావు పీఏ ఎత్తాడు. 912143352974 నంబర్ నుంచి ఫోన్ కాల్ వచ్చినట్లు గుర్తించారు. వెంటనే రఘునందన్ రావు అప్రమత్తమై తెలంగాణ డీజీపీ జితేందర్‌కి, సంగారెడ్డి ఎస్పీకి, ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. రఘునందన్ రావు ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కాల్ నెంబర్ ఆధారంగా విచారణ చేస్తున్నారు. ఎక్కడ నుంచి ఈ కాల్ వచ్చిందనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ విషయంపై బీజేపీ అగ్రనేతలు ఎంపీ రఘునందన్‌రావుకి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు.ఈ సంఘటన స్థానికంగా కలకలం సృష్టించింది.

# తిరుమల సమాచారం

## ప్రపంచస్థాయి ఆధ్యాత్మిక ప్రదర్శనశాలగా ఎస్వీ మ్యూజియం

**-అభిప్రాయసేకరణకు ఫీడ్‌బ్యాక్ కియోస్క్**

**- పనుల తనిఖీలో అదనపు ఇఒ వెంకయ్యచౌదరి**



**తిరుమల,జూన్ 23ప్రభాత వార్తప్రతినిధి:** అఖి లాండకోటి బ్రహ్మాండ నాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం చరిత్ర, స్వామివారి ఆభరణాలు, స్వామివారి ఆలయంలో రాజుల కాలం నాటి విశేషాలు,పురాతనగ్రంధాల విషయాలు తెలిసేలా తిరుమలలో ఎస్వీమ్యూజియంను ప్రపంచస్థాయి ఆధ్యాత్మిక ప్రదర్శనశాలగా తీర్చిదిద్దాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచించారు. ఇక్కడి మ్యూజియాన్ని అన్ని విధాలా అభివృద్ధిచేయడంతోబాటు భద్రత పరంగా తీసుకోవాల్సిన చర్యలు, ఆధునిక సాంకేతికత ఆధారంగా సిసికెమెరాలు, హెడ్‌కౌంట్ సెన్సార్లు, గార్డులు, గైడులు తదితర ఏర్పాట్లుపై అధికారులకు ఆదేశాలిచ్చారు. తిరుమల ఎస్వీమ్యూజియం అభివృద్ధి,పనులు త్వరగా పూర్తిచేయడం అంశాలపై సోమవారం అన్నమయ్యభవనంలో ఇన్‌ఛార్జి చీఫ్ మ్యూజియం అధికారి సోమన్‌నారాయణ ఆధ్వర్యంలో అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అదనపు ఇఒ వెంకయ్యచౌదరి మాట్లాడుతూ ఎస్వీమ్యూజియంకు ఎంతో చరిత్ర ఉందని, తిరుమల ఆలయంలో స్వామివారిని దర్శించుకున్న భక్తులు ఇక్కడ మ్యూజియం సందర్శిస్తే అదే అనుభూతికలిగాంచాలన్నారు. ఇందుకు అవసరమైన పనులను సకాలంలో పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. మ్యూజియం ప్రాంగణంలో సందర్శకులనుండి అభిప్రాయసేకరణకు ఫీడ్‌బ్యాక్ కియోస్క్‌ను ఏర్పాటుచేయాలని సూచించారు.

## భారీ వర్షాలకు తట్టుకునేలా కాలువల ఆధునీకరణ



**తిరుమల,జూన్ 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలకొండపై చిన్నపాటి వర్షం కురిసినా వర్షపునీరు ఆలయం ముందు, ఆలయానికి చేరుకునే రాంభగీచా అతిధిగృహాల ప్రాంతంలో చిన్నపాటి చెరువులా నిలిచిపోతున్నాయి. ఈ నీటిలో భక్తులు అడుగుతీసి అడుగువేయాలన్నా.. నడచివెళ్ళాలన్నా చివరకు వాహనాల్లో రాకపోకలు సాగించడానికి ఇబ్బందిగా మారింది. అంతేగాక వర్షమొస్తే ఎక్కడ నీరు అక్కడ నిలిచిపోయి చిన్నపాటి చెరువులను తలపింపజేస్తున్నాయి. దీంతో భక్తుల నుండి కూడా విమర్శలు వ్యక్తమయ్యాయి. దీనికి ప్రధాన కారణం ఎప్పుడో నిర్మించిన కాలువలను ఆధునీకరించక పోవడం, వెడల్పు చేయకపోవడంతో నీరు నిలచిపోతోంది. దీన్ని గమనించిన టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆలయం ముందు, ఆలయానికి వచ్చే ప్రవేశగేట్ వద్ద వర్షపునీరు నిలవకుండా చూడాలని ఇంజనీరింగ్ అదికారులను ఆదేశించారు. సిఇ సత్యనారాయణ పర్యవేక్షణలో ఇంజనీరింగ్ అధికారులు పనులు చేపట్టేందుకు సిద్దమయ్యారు. ఇప్పుడు ఏకంగా ఆలయానికి ప్రధానద్వారంగా ఉన్న రాంభగీచా అతిధిగృహాల ప్రాంతంలో కాలువలను వెడల్పుచేయడం, ఎత్తునుండి కొంత దిగువకువర్షపునీరు వచ్చేలా పనులు మరమ్మతులు మొదలుపెట్టారు. దీనివల్ల ఎంతభారీవర్షమొచ్చినా నీరు కాల్వుల్లోకి చేరి డ్రైనేజీల్లో కలిసిపోయేలా పనులు చేస్తున్నారు. దీంతో కొంతవరకు వర్షపు నీరు నిలబడదు. ప్రతిరోజూ తిరుమలేశుని దర్శనానికి విఐపిలుతోబాటు సామాన్యభక్తులు కూడా ఆలయంలోనికి చేరకోవడం, తిరిగి వెలుపలకు వచ్చి ప్రధాన రోడ్డుపైకి రావడానికి రాంభగీచా అతిదిగృహాల మార్గం కీలకం. ఈ మార్గంలో ఇంజనీరింగ్ పనులు జరుగుతుండటంతో ఇకపై వర్షమొచ్చినా ఇబ్బంది ఉండదు.ఈ కాల్వల వెడల్పుతో దానిపైన ఇనుపజాలీలులాగా ఏర్పాటుకానున్నాయి.

## ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు భారీ విరాళాలు

**- ముగ్గురు దాతలు రూ.40.59 లక్షలు అందజేత**



**తిరుమల,జూన్ 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లు, పథకాలకు భక్తులైన దాతలు తమవంతుగా విరాళాలందించి అవసరమైన వారికి సేవ లందించేందుకు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా పేదవారికి ఉచితంగా అవసరమైన శస్త్రచికిత్సలు, గుండె ఆపరేషన్లు ఇతరత్రా మెరుగైన వైద్యసేవలందించేందుకు వీలుగా టిటిడి అమలుచేస్తున్న ఎస్వీప్రాణదానట్రస్ట్‌కు సోమవారం ముగ్గురు దాతలు తమవంతు విరాళాలందించారు. కర్నాటక బెంగుళూరుకు చెందిన అగర్వాల్ ఇండెక్స్ ఫర్నేస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 20లక్షలు రూపాయలు విరాళాల డిడిని ప్రతినిధి రాఘవేంద్ర ద్వారా టిటిడికి అందజేశారు.

రాజస్థాన్‌కు చెందిన ఏకె ఇంజనీరింగ్ కంపెనీ 10,59,000లక్షలు డిడిని, కోనసీమజిల్లాకు చెందిన దండుమేనే శశాంక్ కృష్ణ 10,00,006లక్షలు రూపాయలు మొత్తం 40,59,006లక్షలు రూపాయలు డిడిలను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరికి అందించారు. దాతలను ఆయన అభినందించారు.

## పేదరికంలేని సమాజంకోసమే పి4 విధానం: మంత్రి కొల్లురవీంద్ర



**తిరుమల,జూన్ 23ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో పేదరికంలేని సమాజాన్ని చూడాలనే మంచి లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పి4 విధానం అమలుచేస్తున్నారని రాష్ట్రమంత్రి కొల్లురవీంద్ర తెలిపారు. ఏడాది కూటమి ప్రభుత్వం పాలనలో స్వర్ణాంధ్ర సాధనకు విజన్ 2047 అమలు, ప్రతి పేదకుటుంబం ఆర్థికంగా అభివృద్ధి, యోగాంధ్ర వంటి కార్యక్రమాలకు సిఎం చంద్రబాబు శ్రీకారంచుట్టారన్నారు. ప్రజలకు మంచి చేయాలనే ఆశయం,కుటుంబసంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేస్తున్నారన్నారు. ఏడాదికాలంలోనే ప్రజలు ఆశించిన విధంగా పాలనసాగిస్తున్నామన్నారు. అన్ని విధాలా రాష్ట్రం అభివృద్ధికోసం ముఖ్యమంత్రి దృష్టిపెట్టారని, ఇందుకు కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందించాలని కోరానన్నారు. స్వామివారి దర్శనం అద్భుతంగా జరిగిందన్నారు. తెలుగుప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. సోమవారం ఉదయం మంత్రి కొల్లురవీంద్ర తిరుమలకు చేరుకుని ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయిం తీర్థప్రసాదాలు అందజేశారు.

## భక్తులకు సౌకర్యాలు అద్భుతంగా ఉన్నాయి

**- తెలంగాణ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్**



**తిరుమల,జూన్ 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేస్తున్న భక్తులకు సౌకర్యాలు అద్భుతంగా ఉన్నాయని, దేవుని దర్శనం బావుందని జిహెచ్ఎంసి మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ తెలిపారు. వేంకటేశ్వరస్వామి కృప, దయ ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. తిరుమలలో భక్తులకు కల్పించిన సౌకర్యాలు బావున్నాయని కితాబిచ్చారు.

## మొదటి రెండు నెలల్లోనే 70 శాతం పూర్తి

### పనిదినాల రెట్టింపునకు కేంద్రాన్ని కోరుతాం: మంత్రి సీతక్క

# తెలంగాణలో జోరుగా ఉపాధి పనులు

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధి హామీ పనులు జోరుగా సాగుతున్నాయి. కేంద్రం కేటాయించిన ఆరున్నర కోట్ల పనిదినాల్లో ఇప్పటికే 4.53 కోట్ల పనిదినాలను తెలంగాణ పూర్తి చేసింది. అంటే మొత్తం కేటా యించిన పనిదినాల్లో 70 శాతం లక్ష్యాన్ని తెలంగాణ సాధించింది. అయితే గతంలో మాదిరిగా 12 కోట్ల పనిదినాలను తెలంగాణకు కేటాయించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే లేఖ రాశారు. పనిదినాలు రెట్టింపు చేయాలని కేంద్రాన్ని కోరనున్నట్లు మంత్రి ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రం నుంచి అనుమతులు వస్తాయన్న నమ్మకంతో ఉపాధి హామీ పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేగవంతం చేసింది. ఈ ఏడాది ఇప్పటి వరకు 18.9 లక్షల కుటుంబాల్లోని 28.48 లక్షల మంది ఉపాధి కూలీలకు పని కల్పించారు. ఒక్కో కుటుంబం సగటున 24 రోజుల పని దినాలను పూర్తి చేసుకుంది. 1127 కుటుంబాలు వంద రోజుల పనిదినాలను పూర్తి చేసుకున్నాయి. అయితే సగటున ఒక్కో కూలీకి రూ. 250.75 రోజువారి వేతనం లభిస్తుంది. అయితే రోజు వారి వేతనం రూ.307 దక్కేలా చర్యలు తీసుకుంటున్నారు. ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయి సిబ్బందిని అప్రమత్తం చేస్తూ కూలీ గిట్టుబాటు అయ్యేలా చర్యలు చేపడుతున్నారు.ఉపాధి హామీ పనుల్లో భాగంగా వ్యవసాయ అనుబంధ పనులకు తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోంది. ఉపాధి హామీ పనుల్లో 60 శాతం పనులు వ్యవసాయ అనుబంధ పనులు చేయించాలని లక్ష్యం పెట్టుకోగా.. వ్యవసాయ అనుబంధ పనులు 50 శాతంగా నమోదయ్యాయి. ఇందులో ప్రధానంగా ఫాం పాండ్స్, పశువుల కొట్టాలు, మొక్కల నాటింపు వంటి పనులు లక్ష్యం పైగా కొనసాగుతున్నాయి. జీపీ భవనాలు, అంగన్వాడీ భవనాలు, సీసీ రోడ్ల వంటి మరికొన్ని పనులు కల్పన పనులు లక్షా 31 వేలకు పైగా కొనసాగుతున్నాయి. అయితే ఉపాధి హామీ పనుల్లో ఉపాధి కల్పన తో పాటు గ్రామీణ ప్రాంతాల్లో సదుపాయాల కల్పన, ఆస్తుల సృష్టికి తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోంది.ఈ మాసం ముగిసే నాటికి ఉపాధి హామీలో భాగంగా రూ. 1416 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసింది. అందులో రూ.1151.67 కోట్లు వేతనాలు కాగా, రూ.191.03 కోట్లు మెటీరియల్ కాంపోనెంట్ గా నమోదు అయ్యింది. అయితే కేంద్రం నుంచి నిధుల విడుదలతో జాప్యంమైనా కూలీలకు ఇబ్బందులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు వేతనాలను ఉపాధి కూలీల ఖాతాల్లో జమచేస్తోంది.

ఇప్పటి వరకు కూలీల ఖాతాల్లో 733.52 కోట్లు జమ అయ్యాయి. అయితే ఉపాధి హామీ పనులకు తెలంగాణలో భారీ డిమాండ్ ఉంది. మరీ ముఖ్యంగా వ్యవసాయ అనుబంధ పనులకు ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుండటంతో, ఉపాధి పనులకు ప్రజలు మొగ్గు చూపు తున్నారు. అయితే గత యేడాదితో పోలిస్తే ఉపాధి పనిదినాలను సగానికి కేంద్ర ప్రభుత్వం కుదించింది. దీనిపై తన అసంతృప్తిని వ్యక్తం చేస్తూ..కేంద్ర ప్రభుత్వానికి మంత్రి సీతక్క ఇప్పటికే లేఖ రాశారు. అపాయింట్మెంట్ రాగానే కేంద్ర పెద్దలను కలిసి..ఉపాధి పని దినాలను కనీసం 12 కోట్లకు పెంచాలని విజ్ఞప్తి చేయనున్నారు.




## బిసి బిల్లు అంశానికి రాజకీయ రంగు పులుముతున్న ఎమ్మెల్సీ కవిత

### రవాణా బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, జూన్23,ప్రభాతవార్త:** బిసి బిల్లు అంశానికి రాజకీయ రంగు కవిత, ఆర్.కృష్ణయ్యలు పులుముతున్నారని,ప్రధానమంత్రితో చర్చలతో తెలంగాణ రాష్ట్రం చేసిన బిల్లుకు చట్టబద్ధత తీసుకొని రావడానికి ఆర్ కృష్ణయ్య చొరవచూపాలని రవాణా బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. గాంధీభవన్లో మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ మార్గదర్శకం లో సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో బిసి బిల్లును చట్టం రూపంలో చేసుకొని గవర్నర్ పంపినామని తెలిపారు. బిఆర్ ఎస్ హయంలో బలహీన వర్గాల తరఫున గొంతెత్తని కవితకు బిసి గురించి మాట్లాడే అర్హత లేదని ఆయన అన్నారు. రాజ్యసభ సభ్యులు, బిసి నేత ఆర్. కృష్ణయ్య అంటే గౌరవం మేం ఢిల్లీ వస్తాం, మీరు ప్రధాని అపాయింట్మెంట్ తీసుకొంటే అందరం కలిసి వెళదాం మీ తమ్ముడిగా రిక్వెస్ట్ చేస్తున్నా అంటూ పొన్నం అభ్యర్థించారు. మా నాయకుడు రాహుల్గాంధీ పార్లమెంట్ సాక్షిగా బిసి విజన్ గురించి బల్ల గుద్ది చెబుతున్నారని ఆయన వివరించారు. కవిత సత్రంలో భోజనం పెడుతుంటే కూడా సిఫార్సు లెటర్ కావాలి అనే రకం అని ఎద్దేవా చేశారు. బిసి రిజర్వేషన్ల విషయంలో ఇప్పుడు అడ్డగోలుగా మాట్లాడుతూ, జరుగు తున్న మంచిపై కూడా సన్నాయి నొక్కులు నొక్కితే అర్థమే లేదు అని పొన్నం అన్నారు. బిసిల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు.

## 27న ఎస్ఎస్‌సి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 3 నుంచి 13 వరకు జరిగిన ఎస్ఎస్‌సి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలను ఈ నెల 27న విడుదల చేయనున్నారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 13 వరకు జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు 42,832 మంది దరఖాస్తు చేసుకోగా వారికోసం 150 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు నిర్వహించారు. ఈ నెల 13తో పరీక్షలు పూర్తికాగా జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించి ముగించినట్లు తెలిసింది. మూల్యాంకనం అనంతర పనులను చేపట్టిన అధికారులు.. ఈ నెల 27న ఫలితాలను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఎస్ఎస్‌సి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల అనంతరం రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# అనుమానాస్పద లబ్ధిదారులకు రేషన్ నిలిపివేత

### రాష్ట్రానికి 1,62,773 మంది జాబితా పంపిన కేంద్రం

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** జాతీయ ఆహారభద్రత కార్డులు అనర్హులను తొలగించాలని కేంద్రప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలమేరకు తెలంగాణ లోని సివిల్స్ సప్లయ్‌శాఖ తహశీల్దార్లతో క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి 96240 కార్డులను అనుమానస్పద కార్డులుగా గుర్తించారు. జిల్లా పౌరసరఫరాల అధికారికి, తహశీల్దార్లకు డాటాలో లాగిన్ కావడానికి అవకాశం ఇచ్చి రాష్ట్రంలో అనుమానాస్పద రేషన్ కార్డులపై క్షేత్రస్థాయి విచారణ ప్రక్రియను విజయవంతంగా ముగించారు. వరుసగా ఆరు నెలల్లో రేషన్ తీసుకోనివారి వివరాలను అధికార యంత్రాంగం పరిశీలించింది. ఈ కార్డులలో 1,62,773 మంది లబ్ధిదారులు ఉన్నారు. ఆరోగ్యశాఖ,ఐసిడిఎస్ సర్వే ప్రకారం మృతులను,వలసవెళ్ళినవారిని,డబుల్ కార్డులు కలిగిన లబ్ధిదారుల్లో 76.842 మంది గుర్తించి వారిని అనర్హులుగా గుర్తించారు .ఈ వివరాలను పౌర సరఫరాలశాఖ జిల్లాలవారీగా కలెక్టర్లకు పంపించింది. కొద్ది రోజుల్లోనే వారిని రేషన్ లబ్ధిదారుల జాబితా నుంచి తొలగించనున్నట్లు తెలిసింది. ఇకనుంచి వారికి రేషన్ కోటా నిలిపివేయనున్నట్లు పౌర సరఫరాలశాఖ వర్గాలు తెలిపాయి. రేషన్ లబ్ధిదారులకు ఉచితంగా బియ్యం ఇస్తున్నప్పటికీ చాలామంది తీసుకోవడం లేదు. కేంద్రప్రభుత్వం అనుమానాస్పద రేషన్ లబ్ధిదారులుగా గుర్తించి వారి వివరాల్ని రాష్ట్ర ప్రభుత్వానికి పంపించి విచారణ కోరింది. పౌర సరఫరాలశాఖ ఈ వివరాల్ని జిల్లా కలెక్టర్లకు, డిఎస్‌వోలకు సమాచారం అందించి మండల స్థాయిలో రెవెన్యూ యంత్రాంగం ద్వారా స్థానికంగా విచారణ జరిపించింది. ఇందులో అర్హులు. అనర్హులను గుర్తించి ఆ వివరాల్ని పౌర సరఫరాల శాఖకు పంపించగా, రేషన్ జాబితా నుంచి తొలగించాలని నిర్ణయించింది. అనుమా నాస్పద లబ్దిదారుల్లో 60 శాతం మంది అనర్హు లుగా తేలారు. ఇందులో ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినవారు, చనిపోయినవారు, రెండుచోట్ల రేషన్ కార్డుల్లో పేర్లున్నవారు ఉన్నట్లు గుర్తించారు. క్షేత్రస్థాయి వివరాల ఆధారంగా పంపిన నివేదికలతో వారిపేర్లను తొలగించాలని నిర్ణయం తీసుకున్నారు.కేంద్ర సివిల్ సప్లయ్‌శాఖ 96వేలకు పైగా కార్డులపై అనుమానం వ్యక్తం చేయడంతో విచారణ చేయగా అనర్హులుగా తేలినవారు హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, మేడ్చల్ జగిత్యాల, జిల్లాల్లో ఎక్కువగా ఉన్నారు. కేంద్రప్రభుత్వం చాలా కాలంగా రేషన్ సరుకులు తీసుకోకుండా కార్డులను నిరుపయోగంగా ఉంచుతున్న వారిపై దృష్టి సారించింది.

## బిసిల చేతివృత్తులకు చేయూత

### కళాకారుల ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకం

### 25 నుంచి 29 వరకు ఎగ్జిబిషన్: మంత్రి పొన్నం

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిసిల చేతివృత్తులకు చేయూత నివ్వనున్నట్టు బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బోనాల ఉత్సవాల సందర్భంగా చేతివృత్తుల కళాకారుల ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకం చేపట్టనున్నట్టు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యావరణహితమైన చేతివృత్తుల వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ చేయనున్నట్టు తెలిపారు. ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకంపై బిసి కుల సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొనాలని.. చేతివృత్తుల వారిని ప్రోత్సహించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బోనాల ఉత్సవాల సందర్భంగా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 25 నుండి 29 వరకు 5 రోజులు చేతివృత్తుల కళాకారులచే తయారుచేసిన వివిధ వస్తువుల ప్రదర్శన, అమ్మకం ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఎగ్జిబిషన్‌ను ట్యాంక్‌బండ్, అంబేద్కర్ విగ్రహం పక్కనున్న చోట ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు జరుగు తున్నాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో కుమ్మరులు తయారుచేసిన మట్టి పాత్రలు, గౌడన్నలచే నీరా, మేదరివారు తయారు చేసిన వెదురు వస్తువులు, పూసలవారి సామగ్రి.. అలాగే పోచంపల్లి, గద్వాల, నారాయణ పేట మొదలైన చేనేత ఉత్పత్తులు, ఇతర బిసి వర్గాలచే తయారుచేసిన వస్తువులు అందుబాటులో ఉంటాయన్నారు. వాటితోపాటు తెలంగాణ వంటకాలు, బెస్త సోదరులచే చేప వంటకాలు, ఇతర భోజన స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ప్రదర్శన ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 9:30గంటల వరకు ఉంటుందని.. ఉచితప్రవేశం కల్పించినట్టు తెలిపారు.

## పాత ఫ్యాన్ కావడంతోనే ఊడింది

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘటన..

### ఆదిలాబాద్ డిఎంహెచ్ఒ వివరణ

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** ఆదిలాబాద్‌లో గుడిహత్నూర్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కింద పడిన ఫ్యాన్ సంఘటనపై జిల్లా వైద్యశాఖ అధికారి వివరణ ఇచ్చారు. ఆసుపత్రిలో ఫ్యాన్ ఊడి పడి చిన్నారికి గాయాలు అని పలు వార్తా పత్రికలు ప్రచురించాయిని అయితే ఈ సంఘటపై దర్యాప్తు చేసినట్లు తెలిపారు. ఈ సంఘటనపై మెడికల్ ఆఫీసర్ శ్యామ్‌ను స్టాఫ్ నర్స్ తిరుమల రాణిని, రోగి సహాయకుడు నుంచి తగిన సమాచారం సేకరించామన్నారు. ఫ్యాన్ ఊడిపడేందుకు గల కారణాలను తెలుసుకున్నామని, సీలింగ్ ఫ్యాన్ పాతది కావడమే కాకుండా అది తుప్పు పట్టడంతోనే ఫ్యాన్ పడిందని తన విచారణలో తేలిందన్నారు. తుప్పు పట్టిన ఫ్యాన్ కింద పడటంతో నవజాత శిశువుకు గాయమైనట్లు తెలిపారు.

# గాంధీభవన్‌లో గొర్రెల మంద ధూంధాం




### గాంధీభవన్‌లోకి వదలిన రెండు ట్రక్కుల గొర్రెలు

### మంత్రిమండలిలో చోటుదక్కలేదని గొల్ల కురుమల నిరసన

### పిసిసితో చర్చలకు పట్టుబట్టిన యాదవులు

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** గాంధీభవన్‌లో సోమవారం గొర్రెల మంధ ధూంధాం సృష్టించాయి. గొల్ల కురుమలకు మంత్రి మండలిలో ప్రాధాన్యత దక్కలేదని గొల్లకురుమలు పెద్ద ఎత్తున గాంధీభవన్‌కు తరలివచ్చి గొర్రెలతో నిరసన తెలిపారు. గాంధీభవన్‌లో గొర్రెల అరుపులు ఒకవైపు బీర్ల ఐలయ్యకు మంత్రిమండలిలో అవకాశం కల్పించాలని గొల్ల కురుమలు నినాదాలతో ఆ ప్రాంతం హోరెత్తింది. కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఆఫీస్ గాంధీభవన్ గొర్లను పంపి గొర్ల కాపరుల సంక్షేమ సంఘం నేతలు వినూత్న నిరసన చేయడం అందరిని ఆకర్షిం చింది. కాంగ్రెస్ పార్టీలో, ప్రభుత్వంలో గొల్ల, కురుమలకు ప్రాధాన్యత దక్కడం లేదంటూ యాదవులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కేబినెట్లో యాదవ సమాజిక వర్గానికి అవకాశం ఉండేదని వారు గుర్తుకు చేశారు. మొదటిసారి కేబినెట్లో గొల్ల, కురుమలకు అవకాశం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లోనూ అవకాశం దక్కలేదన్నారు. ఈ నేపథ్యంలోనే గొర్రెలతో వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చి నట్లు మీడియాతో గొల్ల, కురుమ సంఘం నేతలు మీడియాతో మాట్లాడుతూ మంత్రి వర్గంలో అవకాశం కల్పించడంతో పాటు, ప్రాధాన్యత కలిగిన నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్‌తో చర్చలు జరిపేవరకు గాంధీ భవన్ నుంచి వెనక్కి వెళ్లమని వారు మొండికేసి అక్కడే గొర్రెల మందతో కూర్చొన్నారు. గాంధీ భవన్‌లో నిరసన నేపథ్యంలో గొల్ల, కురుమల సామాజికవర్గ నేతలతో టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చర్చలు జరిపారు. వారి వినతి పత్రం స్వీకరించి వారి గోడును విన్నారు. అలాగే పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరితో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని పీసీసీ చీఫ్ హామీ ఇచ్చారు. మీ సమస్యలను గొల్ల కురుమ నాయకులతో కలిసి కూలంకశంగా చర్చించి పరిష్కారం కోసం మంత్రితో మాట్లాడామన్నారు. కార్పొరేషన్ చైర్మన్లతో పాటు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గొల్ల కురుమలకు అవకాశం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. మంత్రివర్గంలో చోటు గురించి మీరు చేసిన విన్నపాలను హైకమాండ్ దృష్టికి తీసుకెళ్తాఅని అన్నారు. పశుసంవర్ధశాఖ మంత్రి వాకిటి శ్రీహరి వారితో చర్చించాలని పిసిసి చీఫ్ సూచించడంతో యాదవులు శ్రీహరికి తమ సమస్యలు వివరించారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బిఆర్ఎస్ నేతలకు ముచ్చెమటలు

### బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్

**హైదరాబాద్ (గోషామహల్), జూన్ 23,ప్రభాతవార్త:** గోషామహల్ నియోజకవర్గం బిజెపి శాసనసభ్యులు టి.రాజాసింగ్ బిఆర్ఎస్ నేతలకు కాళేశ్వరంలో విషయంలో స్ట్రాంగ్ హెచ్చరిక చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆధారాలతో సహా బయటపెట్టగానే గులాబిపార్టీ నాయకులు,అవాక్కులు,చెవాక్కులు పేల్చుతున్నారని ఆయన ఒక ప్రకటనలో మండిపడ్డారు.బండిసంజయ్‌పై చేస్తున్నవ్యాఖ్యలను తాను ఖండిస్తున్నట్లు తెలిపారు.కాళేశ్వరం ప్రాజెక్ట ముమ్మాటికి అవినీతి ప్రాజెక్టేనని ఆయనఆరోపించారు.ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చెప్పినట్లుగా కాళేశ్వరం ప్రాజెక్టు ఎటిఎంలా బిఆర్ఎస్ నేతలు వాడుకున్నట్లు తెలిపినట్లు గుర్తు చేశారు.38వేల కోట్లతో పూర్తయ్యే ఈ ప్రాజెక్టు రీడిజైన్ పేరుతో లక్షల20వేల కోట్ల పెంచలేదా అని నిలదీశారు.అనాడు స్వయం ప్రకటిత ఇంజనీర్‌గా ఆవతారం ఎత్తిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్,నేడు కెటిఆర్ ఎన్డీఎస్‌ఏ కంటే తానే తెలివైన మేధావిగా ప్రవర్తించడం సిగ్గుచేటు అన్ని ఎమ్మెల్యే రాజాసింగ్ విమర్శించారు.

## స్కూళ్ల పర్యవేక్షణకు టీచర్ల నియామకం ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలి

### పాఠశాల విద్య డైరెక్టర్‌కు టిఆర్‌టిఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల, విద్యా బోధన పర్యవేక్షణకు ప్రస్తుతం ఉన్న విధానాన్నే పటిష్టపరచాలని.. కొత్త విధానం అనవసర గందరగోళానికి దారితీస్తుందని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్(టిఆర్‌టిఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్‌ని సోమవారం టిఆర్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేష్ కలిసి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసిన విధంగా పర్య వేక్షణకు ఒక డిఈఓ, పరిపాలనకు మరొక డిఈఓను నియమించాలని దాంతోపాటు మండలానికి ఇద్దరు ఎంఈఓలను నియమించాలని డైరక్టర్‌కి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో 33 జిల్లాలు ఏర్పడినప్పటికీ.. ఇప్పటి వరకు 20 డీఈవో పోస్టులు కేటాయించలేదని.. అలాగే నూతన మండలాలకు మండల విద్యాధికారుల పోస్టులు కేటాయించలేదన్నారు. పూర్తిస్థాయి జిల్లా విద్యాధి కారులను కేటాయించాలన్నారు. విద్యాశాఖ అను మతితో అప్‌గ్రేడ్ అయిన పాఠశాలలు నేటికీ మండల పరిషత్ హైస్కూల్‌గా 1 నుండి 10వ తరగతులు కొనసాగుతున్నాయని.. వాటిని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలుగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బైఫర్‌కేట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని డైరెక్టర్‌ని కోరినట్టు తెలిపారు. ప్రస్తుతం ఉన్న వ్యవస్థను పటిష్ట పరుస్తూ ప్యానెల్ ఇన్స్‌పెక్షన్‌ను చేయడం ద్వారా పూర్తిస్థాయి పర్యవేక్షణ జరుగుతుందని.. కానీ నూతన విధానం గందరగోళానికి దారితీస్తుందని ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని కోరారు. ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల షెడ్యూల్ జారీ చేయాలని కోరినట్టు కటకం రమేష్ తెలిపారు.

# ప్రత్యేక జర్నల్‌ను ప్రారంభించిన ఉన్నత విద్యామండలి

### టెక్నాలజీ-ఉన్నత విద్యపై ప్రారంభ సంచిక

### వర్చువల్‌గా ప్రారంభించిన మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్నత విద్యను బలోపేతం చేయడానికి ఉన్నత విద్యా మండలి ఇప్పటికే చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగా పరిశోధనల్లోనూ విద్యార్థులు ముందుండాలని భావించిన ఉన్నత విద్యా మండల ప్రత్యేకంగా తెలంగాణ జర్నల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (టిజెహెచ్ఈ)ని ప్రారంభించింది. ప్రారంభ సంచికను చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి సోమవారం ప్రారంభించారు. జర్నల్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ విద్యావేత్తలు, పరిశోధకులు, ఉన్నత విద్యా మండలి వైస్‌చైర్మన్లు ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం, ప్రొఫెసర్ ఎస్‌కె మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ పాల్గొన్నారు. తెలంగాణలో పరిశోధనా పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి అన్నారు. బలమైన పరిశోధన సంస్కృతిని పెంపొందించడానికి, విద్యా నైపుణ్యాన్ని నడిపించడానికి, ఉన్నత విద్యలో సాక్ష్యం ఆధారిత విధానాన్ని ప్రోత్సహించడానికి టిజెహెచ్ఈ ఉపయోగపడుతుందన్నారు.

ఉన్నత విద్యా మండలి 6 నెలలకొక జర్నల్‌ను ప్రచురించ నున్న ట్టు తెలిపారు. తెలంగాణ విద్యా భవిష్యత్తును రూపొందించడంలో సహాయ పడటానికి ఒక శక్తివంతమైన వేదికగా టిజెహెచ్ఈ పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలోని ఉన్నత విద్యా సంస్థలలో పరిశోధన కోసం జర్నల్ ఏర్పాటు ఒక బెంచ్‌మార్క్‌లాగా ఉంటుందని బాలకిష్టారెడ్డి అన్నారు.

జాతీయ స్థాయిలో విద్యా ప్రమాణాలను పెంచాలనే లక్ష్యంతో జర్నల్‌ను తీసుకొస్తున్నట్టు తెలిపారు. కొత్తగా వస్తున్న టెక్నాలజీ, ఆధునికతలను విద్యార్థులకు పరిచయం చేయడం, ఏడాదికి రెండు జర్నల్స్‌ను తీసుకు రావడంతో పాటు జాతీయస్థాయి సంస్థలతో అవగాహన ఒప్పందాల(ఎంవోయు)ను చేసుకొని విద్యాసంస్థల సామర్థ్యంతోపాటు విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించుకోనున్నట్టు తెలిపారు.




తెలంగాణ రాష్ట్రీయ లోక్‌దళ్ చేపట్టిన దీక్షకు మద్దతుగా ప్రసంగిస్తున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

## నకిలీ విత్తనాలు అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### తెలంగాణ రాష్ట్రీయ లోక్‌దళ్ చేపట్టిన దీక్షకు మద్దతు తెలిపిన రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

### 25శాతం ఉచితవిద్యపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

### టిఆర్ఎల్‌డి రాష్ట్ర అధ్యక్షుడు కపిలవాయి దిలీప్‌కుమార్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జూన్ 23, ప్రభాతవార్త:** రైతులకు నకిలీ విత్తనాలు అమ్ముతూ మోసం చేస్తున్న వారిపై కఠినచర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ రాష్ట్రీయ లోక్‌దళ్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ తీరును నిరసిస్తూ దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు సంఘీభావం తెలిపి, ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాల్సిన బాద్యత ప్రభుత్వంపై ఉన్నప్పటికీ, రేవంత్ సర్కార్ దాన్ని మరిచి, రైతులను కష్టాల సుడిగుండంలోకి నెట్టిందని ఆరోపించారు. రైతుల సమస్యపై అన్ని పార్టీలు స్పందించాల్సిన అవసరం ఉందని అన్నారు. మాజీమంత్రి విజయరామారావు మాట్లాడుతూ రాజకీయ అవినీతి వ్యవహారాన్ని ఒక అంశంగా తీసుకుని టీఆర్ఎల్‌డీ ఆధ్వర్యంలో దీక్ష చేయటం శుభపరిణామమన్నారు. టీఆర్ఎల్‌డి రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి దిలీప్‌కుమార్ మాట్లాడుతూ కొంతమంది మంత్రులపై అవినీతి ఆరోపణలు ఉన్నా ముఖ్యమంత్రి ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. ఈ అవినీతి అంశంపై త్వరలో గవర్నర్‌ను కలుస్తామని స్పష్టం చేశారు. పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు 25 శాతం ప్రైవేట్ పాఠశాలలో సైతం ఉచిత విద్య అందించాలని చట్టం ఉన్నప్పటికీ పాలకులు పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపాలి

### రాజ్‌భవన్ ముట్టడికి ఎఐవైఎఫ్ యత్నం

### అడ్డుకున్న పోలీసులు.. అరెస్ట్‌చేసి స్టేషన్‌కు తరలింపు

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నదని భయంకరమైన నరమేధ చర్యలు వెంటనే ఆపాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఖైరతాబాద్ చౌరస్తా నుండి రాజ్ భవన్ కు ర్యాలీగా వెళ్తున్న కార్యకర్తలను అడ్డుకుని, పోలీసులు అక్రమ అరెస్టు చేశారు. తోపులాటలో పలువురు నేతలకు గాయాలు అయ్యాయి. అరెస్ట్ చేసిన నేతలను పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ దండ కారణ్యం తుపాకుల గర్జనతో దద్దరిల్లుతున్నదని, మావోయిస్టులతో పాటు అమాయక ఆదివాసీల నెత్తురు ఏరులై పారుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. ఆరు నెలలుగా ఏకధాటిగా కొనసాగుతున్న కూంబింగ్ ఆదివాసీ గూడాలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నదని, మావోయిస్టు రహిత భారత్ కోసమంటూ చేపట్టిన ఆపరేషన్ కగార్ మానవ హక్కుల్ని ఉల్లంఘిస్తూ చేస్తున్న మారణ హోమం వెనుక ఉన్న ఉద్దేశమేంటి? ప్రశ్నించారు. అడవుల్లో మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాల్లో ఉన్న ఖనిజ నిక్షేపాలు. అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్లకు అటవీ సంపదను దోచి పెట్టేందుకే ఈ నరమేధం అని విమర్శించారు.




రాజ్‌భవన్ ముట్టడికి వెళ్తున్న ఎఐవైఎఫ్ నాయకులు

## కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ విచారణ జరిపించాలి

### బిజెపి నేతల డిమాండ్

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** కాళేశ్వరం అవినీతి నుండి బయటపడేందుకు బిఆర్ఎస్ నేతలు అపసోపాలు పడుతున్నారని బిజెపి నేతలు ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట అవినీతిపై బిఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలపై బిజెపి ఎమ్మెల్యేలు పాల్వాయి హరీష్, రామారావు పటేల్, అంజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్‌లు ఒక ప్రకటన విడుదల చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును నిపుణుల బృందం సందర్శించి ప్రాజెక్టు లోపాలను ఎత్తి చూపిందన్నారు. కాళేశ్వరంలో జరిగిన అక్రమాలు, నాణ్యతా లోపాలు, మొరాయించిన మోటార్లు, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎన్‌డిఎస్‌ఏ స్పష్టంగా చెప్పిందని, అయినా ఎన్‌డిఎస్‌ఏ నివేదికను బిఆర్ఎస్ నేతలు తప్పుపట్టడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. పిసి ఘోష్ కమిషన్ విచారణ సందర్భంగా బిఆర్ఎస్ నేతలు కారుకూతలు కూశారని అన్నారు. బిఆర్ఎస్ నేతల అవినీతిని బిజెపి పార్టీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, కాళేశ్వరంపై సిబిఐ విచారణ జరగాలని రాహుల్ గాంధీ చెప్పిన మాటలను మార్చిపోయారా అంటూ ప్రశ్నించారు. బిఆర్ఎస్ చేసిన తప్పులకు శిక్ష అనుభవించక తప్పదన్నారు. కాళేశ్వరంపై సిబిఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.




ప్రెస్‌క్లబ్‌లో నిరసన తెలుపుతున్న పిఒడబ్ల్యు రాష్ట్ర కార్యవర్గం

## నిరసనకారులపై పోలీసుల దాష్టీకానికి ఖండన

### పోలీసుల దాడిలో వి.సంధ్యకు తీవ్రగాయాలు

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 23, ప్రభాతవార్త:** ప్రజాస్వామిక పాలనను అంది స్తామని వాగ్దానం చేసిన సిఎం రేవంత్‌రెడ్డి పాలనలో పోలీసులు నిరసన కారులపై చేస్తున్న దాష్టీకాన్ని, క్రూరంగా హించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మని ప్రగతిశీల మహిళా సంఘం (పివోడబ్ల్యూ) రాష్ట్ర కార్యవర్గం తీవ్రంగా ఖండించింది. ఇటీవల అమెరికా కాన్సులేట్ కార్యాలయం ఎదుట జరిగిన నిరసన కార్యక్రమంలో పివోడబ్ల్యూ జాతీయ నాయకురాలు వి.సంధ్య, మహిళా కార్యకర్తలపైన, వయోధికులపై పోలీసుల దాష్టీకాన్ని కార్యవర్గం నిరసించింది. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అనసూయ, ప్రధాన కార్యదర్శి అంది మంగ తదితరులు మాట్లాడుతూ ఈ నెల 19న వామపక్ష పార్టీలు దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా వివిధ ప్రజాసంఘాలు, ప్రజా స్వామిక వాదులు అమెరికా కాన్సులేట్ ఎదురుగా నిరసన ప్రదర్శన చేస్తున్న వారిని పోలీసులు అడ్డుకుని దౌర్జన్యపూరితంగా వ్యవహరించారని ఆరోపిం చారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఉద్యమకారులను గచ్చిబౌలి పోలీస్ అధికారులు బలవంతంగా ఈడ్చుకుంటూ రెక్కలు విరిచి వ్యాన్‌లో పడేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమయంలో వి.సంధ్య తీవ్రంగా గాయపడ్డారన్నారు. నిరసన కారులపై అనుచితంగా ప్రవర్తించిన పోలీస్ అధికారులపై చర్యలు తీసు కోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

24-6pg10.qxd:24-6pg10.qxd 01/01/01 7:37 AM Page 1





# రెండోసారి క్వీన్స్ రాజుగా అల్కరాజ్

## లెహెక్కాను ఓడించి 21వ టైటిల్ కైవసం

**న్యూఢిల్లీ:** స్పానిష్ యువ టెన్నిస్ స్టార్ కార్లోస్ అల్కరాజ్ ఈ ఏడాది తన హాట్ రన్‌ను కొనసాగించి ఛాంపియన్‌గా నిలిచాడు. క్వీన్స్ క్లబ్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో ప్రపంచ నెంబర్ 2 ఆటగాడు జిరి లెహెక్కాను ఓడించి, ఈ సీజన్‌లో తన ఐదవ టైటిల్‌ను అల్కరాజ్ కైవసం చేసుకున్నాడు. పశ్చిమ లండన్‌లో రెండు గంటల 10 నిముషాల్లో అల్కరాజ్ 33 విన్నర్లు, 18 ఏస్‌లు కొట్టి చెక్ ప్రపంచ 30వ ర్యాంక్ క్రీడాకారుడిని ఓడించాడు. 22 ఏళ్ల స్పానియార్డ్ 7-5, 6-7 (5), 6-2 తేడాతో విజయం సాధించి, క్వీన్స్ క్లబ్‌లో తన 21వ టూర్ లెవల్ టైటిల్‌ను సాధించాడు. 2 గంటల 8 నిముషాల్లో అల్కరాజ్ తన విజయాన్ని సాధించాడు. నోవాక్ జోకోవిచ్ (8), మాటియో బెరెట్టిని (4), టేలర్ ఫ్రిట్జ్ (4), నికోలస్ మహుత్ (4) తర్వాత నాలుగు లేదా అంతకంటే ఎక్కువ గ్రాస్-కోర్ట్ టైటిళ్లను సాధించిన క్రియాశీల ఆటగాళ్లలో ఐదవ వ్యక్తిగా నమోదయ్యాడు.

రెండు సార్లు డిఫెండింగ్ వింబుల్డన్ ఛాంపియన్ అయిన ఈ టోర్నమెంట్‌లో 18 మ్యాచ్‌ల విజయాల పరంపరతో ఇది అల్కరాజ్‌కు పెద్ద విజయం కావడం విశేషం. మయామిలో జరిగిన ఎటిపి మాస్టర్స్ 1000లో డేవిడ్ గోఫిన్ చేతిలో తొలి రౌండ్ ఓటమి తర్వాత, అల్కరాజ్ ఈ పోటీల్లో తనను తాను తిరిగి నిరూపించుకున్నాడు. అప్పటి నుండి 27-1 రికార్డును, మోంటో కార్లో, రోమ్, ఫ్రెంచ్ ఓపెన్, క్వీన్స్ క్లబ్‌లలో టైటిల్ విజయాలను సాధించాడు. ఎటిపి లైవ్ రేస్ టు టురిన్‌లో రెండవ స్థానంలో ఉన్న జానిక్ సిన్నర్‌పై అల్కరాజ్ తన ఆధిక్యాన్ని 2240 పాయింట్లకు పెంచుకున్నాడు.

# అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు పతకాల వెల్లువ

## బంగారు, కాంస్య, రజతాలతో మెరిసిన అథ్లెట్లు






**న్యూఢిల్లీ:** జాతీయ అండర్ 20 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు పతకాలు వెల్లువెత్తాయి. ఈ టోర్నమెంట్‌లోని వివిధ విభాగాల్లో భారత్ అథ్లెట్స్ రాణించి గతంలో నమోదైన రికార్డులను బద్దలు కొట్టారు. ఉత్తరప్రదేశ్‌లో 23వ జాతీయ జూనియర్ (అండర్ 20) ఫెడరేషన్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో సుదూర రన్నర్లు మరియు స్ప్రింటర్లు వేగం, స్టామినా మరియు రికార్డు బద్దలు కొట్టే విన్యాసాలతో అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చారు. పురుషుల 3000 మీటర్ల ఈవెంట్‌లో 8 మంది పురుష అథ్లెట్లు మునుపటి మీట్ రికార్డును అధిగమించారు. 2021లో పంజాబ్‌లోని సంగ్రూర్‌లో అజయ్ నెలకొల్పిన 8:26.72 పాత రికార్డును మధ్యప్రదేశ్‌కు చెందిన వినోద్ సింగ్ 8:14.22 సమయంతో బంగారు పతకం సాధించడంతో వెనుకబడి పోయారు. గుజరాత్‌కు చెందిన వివేక్ చంద్ (8:14.81) మరియు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన రాహుల్ కుమార్ (8:15.25) అతని తర్వాతి స్థానాల్లో నిలిచారు. మరో రికార్డు సృష్టించిన ప్రదర్శనలో, తమిళనాడుకు చెందిన కవిన్‌రాజా ఎస్ పురుషుల పోల్ వాల్ట్‌లో 5.11 మీటర్లు సాధించి, 2024లో కుల్దీప్ కుమార్ నెలకొల్పిన 5.10 మీటర్ల మార్కును తృటిలో మెరుగుపరుచుకుని బంగారు పతకాన్ని సాధించాడు. అలాగే పురుషుల 100 మీటర్ల స్ప్రింట్‌లో హర్యానాకు చెందిన హిమాన్షు 10.49 సెకన్లలో గమ్యాన్ని చేరుకుని స్వర్ణం సాధించాడు, 2018మీట్ రికార్డు అయిన గురిందర్ వీర్ సింగ్ 10.47 సెకన్లలో తృటిలో అధిగమించాడు. మధ్యప్రదేశ్‌కు చెందిన అభయ్ సింగ్ (10.50 సెకన్లు) మరియు తమిళనాడుకు చెందిన వరుణ్ ఊరి (10.54 సెకన్లు) వరుసగా రజత, కాంస్య పతకాలను గెలుచుకున్నారు. మహిళల్లో, ఉత్తరప్రదేశ్‌కు చెందిన నిపమ్ 100 మీటర్ల పరుగులో 11.86 సెకన్ల సమయంతో ఆధిపత్యం చెలాయించింది, పశ్చిమ బెంగాల్‌కు చెందిన అర్చితా బెనర్జీ (11.90సె) మరియు ఢిల్లీకి చెందిన సంజన (12.01సె) వెనుకబడి ఉన్నారు. మహిళల 3000 మీటర్ల ఫైనల్లో, హర్యానాకు చెందిన సంజనసింగ్ 9:51.77సమయంలో గమ్యస్థానంలో నిలిచి, గుజరాత్‌కుచెందిన శిల్పాదిహోరా (9:53.19) మరియు ఉత్తరప్రదేశ్‌కు చెందిన అన్షు (9:53.44)లను తృటిలో ఓడించి అగ్రస్థానాన్ని దక్కించుకుంది. ఫీల్డ్ ఈవెంట్లలో, హర్యానాకు చెందిన అనిషా మహిళల డిస్కస్‌త్రోలో ఆకట్టుకుంది, డిస్క్‌ను 49.62 మీటర్ల దూరం విసిరి స్వర్ణం గెలుచుకుంది, ఆ తర్వాత సహచరురాలు రిద్ధి (47.68 మీ) మరియు విదివీని పాటియాలా నుండి సుప్రియా అత్రి (44.74 మీ) ఉన్నారు.

# సీషెల్స్ బాక్సింగ్ టోర్నీలో.. ఫైనల్స్‌కు ఏడుగురు భారత్ బాక్సర్లు

**న్యూఢిల్లీ:** సీషెల్స్ బాక్సింగ్ టోర్నమెంట్-2025లో ఏడుగురు భారత బాక్సర్లు ఫైనల్స్‌కు చేరుకున్నారు. వీరిలో ఆదిత్య (65 కిలోలు), నీరజ్ (75 కిలోలు), హిమాన్షు (50 కిలోలు), ఆశిష్ (55 కిలోలు), అన్మోల్ (60 కిలోలు), కార్తీక్ దలాల్ (70 కిలోలు) మరియు గౌరవ్ (90+ కిలోలు) స్వర్ణ పతాకాలకు చేరువలో ఉన్నారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆదిత్య ప్రతాప్ (65 కిలోలు) మూడో రౌండ్‌లో హోమ్ ఫేవరెట్ జోవానీ బౌజిన్‌పై ఆర్‌ఎస్‌సి (రిఫరీ స్టాప్స్ కాంటెస్ట్) విజయంతో ఆకట్టుకున్నాడు. ప్రతాప్ కజకిస్తాన్‌లో జరిగిన ఎలోర్డా కప్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించాడు. అలాగే 75 కిలోల విభాగంలో, నీరజ్ తన ప్రత్యర్థిపై ఆర్‌ఎస్‌సి రెండవ రౌండ్ విజయంతో ఆ ప్రయత్నానికి అద్దం పట్టాడు. నీరజ్ నేషనల్ కంబైన్డ్ ఫైనల్స్ రజత పతక విజేత కూడా. 50 కిలోల విభాగంలో, మాజీ బెల్‌గ్రేడ్ బాక్సింగ్ ఛాంపియన్ మరియు 6వ ఎలైట్ నేషనల్స్‌లో కాంస్య పతక విజేత అయిన హర్యానాకు చెందిన హిమాన్షు శర్మ, మారిషస్‌కు చెందిన మాథ్యూ సూప్రయెన్‌పై 4:1 తేడాతో ఆత్మవిశ్వాసంతో విజయం సాధించాడు. 55 కిలోల బౌట్‌లో, ప్రస్తుత జాతీయ కంబైన్డ్ ఛాంపియన్ ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆశిష్ ముద్గానియా, మారిషస్‌కు చెందిన గుయిలౌమ్ ఫ్రాన్సిస్‌పై 4:1 తేడాతో ఘన విజయం సాధించాడు. హర్యానాకు చెందిన అన్మోల్ (60 కిలోలు), సీషెల్స్‌కు చెందిన డారియో గబెరియల్‌పై 4:1 స్ప్లిట్ డెసిషన్ విజయాన్ని సాధించాడు.



# మహిళల ఆసియా కప్ క్వాలిఫయర్స్‌లో.. భారత్ రికార్డు

## రాణించిన తెలంగాణ అమ్మాయి సౌమ్య

### 13-0 తేడాతో మంగోలియా ఓటమి

**న్యూఢిల్లీ:** ఎఫ్‌సి మహిళల ఆసియా కప్-2026 క్వాలిఫయర్స్ మ్యాచ్‌లో మంగోలియాను ఓడించి భారత్ రికార్డు విజయం సాధించింది. భారత్ తరపున ఆడిన తెలంగాణలోని నిజామాబాద్ జిల్లాకు చెందిన గగులోత్ సౌమ్య ఈ మ్యాచ్‌లో రాణించింది. చియాంగ్ మాయి స్టేడియంలో సోమవారం జరిగిన క్వాలిఫయర్స్‌లో భారత్ మహిళల ఫుట్‌బాల్ జట్టు మంగోలియాపై 13-0 తేడాతో విజయం సాధించింది. ప్యారీ క్సాక్సా ఐదుసార్లు నెగ్గగా, సౌమ్య, ప్రియదర్శిని సెల్లాదురై చెరో రెండు రెట్లు సాధించి కీలకమయ్యారు. సంగీత బస్‌ఫోర్, రింప హల్దార్, మాళవిక మరియు గ్రేస్ డాంగ్‌మీలు ఒక్కొక్కరు ఒక్కో గోల్ చేసి ఆధిక్యాన్ని నిలిపారు. సౌమ్యఇచ్చిన క్లోజ్‌రేంజ్ క్రాస్‌ను బాస్ఫోర్ ద్వారా స్కోరింగ్‌ను ప్రారంభించడంతో, మ్యాచ్ ప్రారంభం నుంచే భారత్ ఆధిపత్యం చెలాయించింది. ఆ తర్వాత రింపా క్రాస్‌ను శక్తివంతమైన వాలీతో సౌమ్య భారత్ ఆధిక్యాన్ని రెట్టింపు చేసింది. హాఫ్ టైమ్‌కు ముందే ప్యారీ రెండు రెట్లు ఎక్కువ గోల్స్ చేసింది, మొదట సౌమ్య చేసిన కట్‌బ్యాక్ ద్వారా, తరువాత టాప్ కార్నర్ లోకి శక్తివంతమైన లాంగ్‌రేంజ్ షాట్‌ద్వారా బ్లూ టైగ్రెస్‌లు తొలి అర్ధభాగంలో వేగంగా ఆడితే, రెండో అర్ధ భాగంలో వారు మరింత వేగంగా ఆడారు. ప్యారీ గ్రేస్ క్రాస్ ద్వారా తన హ్యాట్రిక్‌ను పూర్తి చేసుకుంది. 55వ నిమిషం నాటికి భారత స్ట్రైకర్ మరో రెండు గోల్స్ జోడించడంతో, మ్యాచ్‌లో ఆమె మొత్తం గోల్స్ ఐదుకు చేరుకుంది. గోల్ కీపింగ్ తప్పిదాన్నే సౌమ్య సద్వినియోగం చేసుకుని భారత్ తరపున ఎనిమిదో గోల్ చేసిన తర్వాత, రింపా, మాళవిక, ప్రియదర్శిని వరుసగా ఒక్కో గోల్‌చేసి భారత్ స్కోరును రెండంకెలకుచేర్చారు. గ్రేస్‌డాంగ్మీ పెనాల్టీతో భారత్ 12గోల్స్ సాధించింది. మ్యాచ్ ముగిసే సమయానికి, ప్రియదర్శిని తన రెండవ మరియు భారత్ 13వ గోల్స్‌సాధించి బ్లూ టైగ్రెస్‌కు ఘన విజయాన్ని అందించింది.

# హాకీ ప్రో లీగ్‌లో.. భారత్ థ్రిల్లింగ్ విక్టరీ

## 4-3 తేడాతో బెల్జియం ఓటమి



**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ హాకీఫెడరేషన్ (ఎఫ్‌ఐహెచ్) ప్రో లీగ్-2024-25 సీజన్‌లోని చివరి మ్యాచ్‌లో భారత్ పురుషుల హాకీ జట్టు థ్రిల్లింగ్ విక్టరీని సాధించింది. భారత్ పురుషుల హాకీ జట్టు తమ చివరి మ్యాచ్‌లో బెల్జియంను 4-3 తేడాతో ఓడించి ఉత్సాహభరితమైన పునరాగమనాన్ని కనబరిచింది, సుఖ్జీత్ సింగ్ (21వ నిముషం, 35వ నిముషం), అమిత్ రోహిదాస్ (36వ నిముషం), మరియు హర్మన్‌ప్రీత్ సింగ్ (59వ నిముషం) గోల్స్ చేయడం ద్వారా భారతదేశం విజయం సాధించింది. బెల్జియం తరపున ఆర్థర్ డి స్లూవర్ (8వ నిముషం), థిబ్యూ స్టాక్‌బ్రోక్స్ (34వ నిముషం) మరియు హ్యాగో లాబౌచెరే (41వ నిముషం) గోల్స్ చేశారు. అంట్వెర్ప్‌లో బుధవారం జరిగిన హాకీ ప్రో లీగ్‌లో ఇప్పటి వరకూ వరుస పరాజయాలతో ఘోరంగా విఫలమైన భారత్ జట్టు చివరి మ్యాచ్‌లో చెత్త ముగింపును తప్పించింది, బెల్జియం 8వ నిమిషంలో ఆర్థర్ డి స్లూవర్ గోల్ చేయడంతో బలంగా ప్రారంభమైంది. భారత్ రెండవ క్వార్టర్‌లో సుఖ్జీత్ సింగ్ ప్రతిస్పందించించాడు. అతను 21వ నిమిషంలో గోల్ చేసి స్కోరును సమం చేశాడు. రెండవ అర్ధభాగంలో ఎండ్ టు ఎండ్ యాక్షన్ కనిపించింది. బెల్జియం 34వ నిమిషంలో థిబ్యూ స్టాక్‌బ్రోక్స్ ద్వారా ఆధిక్యాన్ని తిరిగి పొందింది. కానీ భారత్ నుండి ఆ వెనువెంటనే బెల్జియంకు ఎదురుదెబ్బ తగిలింది. ఒక నిమిషం తర్వాత సుఖ్‌జీత్ మళ్లీ గోల్ చేశాడు. మళ్లీ 36వ నిముషం అర్ధభాగంలో అమిత్ రోహిదాస్ పెనాల్టీ కార్నర్‌లో గోల్ చేసి స్కోరును 3-2కి పెంచాడు. అయినప్పటికీ బెల్జియం ఆట పూర్తి చేయలేదు. యువ ఆటగాడు హ్యాగో లాబౌచెర్ పెనాల్టీ కార్నర్ ద్వారా తన తొలి అంతర్జాతీయ గోల్ సాధించడం ద్వారా వారు 41వ నిముషంలో స్కోరును సమం చేశారు. 59వ నిమిషంలో చివరి మలుపు తిరిగింది, అయితే భారత్‌కు పెనాల్టీ స్ట్రోక్ ఇవ్వబడింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ ముందుకు వచ్చి గోల్‌గా మలచడంతో 4-3 తేడాతో భారత్ హాకీ జట్టు నాటకీయ విజయాన్ని సాధించింది. కాగా ఈ విజయంతో పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో ముగించింది. ఐర్లాండ్ కంటే 14 పాయింట్లు ఆధిక్యంలో ఉంది.

# 1.5 బిలియన్ డాలర్లకు ఫోన్‌పే ఐపిఒ


## ఆగస్టులో డిఆర్‌హెచ్‌పి దాఖలుకు కసరత్తు

**ముంబై, జూన్ 23:** దేశంలోని అగ్రగామి డిజిటల్ చెల్లింపుల సంస్థ ఐపిఒకు వస్తోంది. వాల్‌మార్ట్ అనుబంధంగా ఉన్న ఈ సంస్థ ఐపిఒద్వారా 1.5బిలియన్ డాలర్లు సమీకరించాలని నిర్ణయించింది. ఈ ఐపిఒకోసం బ్యాంకర్లు సంస్థ విలువలను 15 బిలియన్ డాలర్లుగా అంచనా వేసారు. ఈ ఫిన్‌టెక్‌సంస్థ సెబీకి డిఆర్‌హెచ్‌పిని ఆగస్టులో దాఖలు చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే చర్చలు జరుగుతున్నాయి. ఐపిఒను నిర్వహించేందుకు పర్యవేక్షణ చేసేందుకుగాను ఈ సంస్థను అన్ని టాప్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్స్‌లో లిస్టింగ్‌చేసింది. వాటిలో కోటక్ మహీంద్ర కేపిటల్, జెపిమోర్గాన్‌ఛేజ్, సిటీగ్రూప్, మోర్గాన్ స్టేన్లీ సంస్థలు కూడా ఉన్నాయి. 2015లో స్థాపించిన ఫోన్‌పే రానురాను భారత్‌లో యుపిఐ వ్యవస్థల్లో అగ్రగామిగా నిలిచింది. సుమారు 610 మిలియన్ల మంది రిజిస్టరయిన కస్టమర్లు ఉన్నారు. రోజువారి లావాదేవీలే సుమారు 34కోట్ల డాలర్లవరకూ ఉన్నాయి. రిబ్బిట్ క్యాపిటల్, టైగర్ గ్లోబల్ మేనేజ్‌మెంట్, టివిఎస్ కేపిటల్ ఫండ్స్‌ల నుంచి గత ఏడాది ఈ కంపెనీ 100 మిలియన్ డాలర్లను పెట్టుబడులుగా సేకరించింది. ఆటైమ్‌లో కంపెనీ విలువలు 12 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఫోన్‌పే సుమారు 12.56 లక్షలకోట్ల లావాదేవీలను నిర్వహించినట్లు యుపిఐ గణాంకాలే చెపుతున్నాయి. గూగుల్‌పే ఆ తర్వాత 8.85లక్షల కోట్లు లావాదేవీలు చేస్తే పేటిఎం 1.27 బిలియన్ లావాదేవీలు నిర్వహించింది. దీనితో ఫోన్‌పే, గూగుల్‌పేలు 80శాతం యుపిఐ లావాదేవీలు నిర్వహిస్తున్నట్లు తేలింది. 2022లో భారత్‌లోనే రిజిస్టరు చేసుకుంది. ఈనెలలోనే స్టాండర్ట్ ఛార్టర్డ్ బ్యాంకు మాజీ సీఈఓ జరిన్ దారువాలాను బోర్డులోకి తీసుకుంది. ఐపిఒ విజయవంతం అయితే భారత్ ఫిన్‌టెక్ కంపెనీల్లో ఫోన్‌పే ఐపిఒ సూపర్‌సక్సెస్ అయిన సంస్థగా నిలుస్తుంది.




# స్టాక్ సూచీలపై వార్ ఎఫెక్ట్

**ముంబై, జూన్ 23:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఇజ్రాయెల్ఇరాన్ మధ్య పోరులో అమెరికా జోక్యం చేసుకోవడంతో పాటు అక్కడి అణు కేంద్రాలే లక్ష్యంగా దాడులు నిర్వహించడంతో ప్రపంచ మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. చమురు ధరలకు రెక్కలు రావడంతో ద్రవ్యోల్బణం మళ్లీ పెరుగుతుందన్న భయాలు కూడా ఇందుకు తోడయ్యాయి. ఐటీ షేర్లు ప్రధానంగా నష్టపోగా.. నిఫ్టీ స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ సూచీలు మాత్రం భౌగోళిక ఉద్రిక్తతలను తట్టుకుని నిలబడడం విశేషం. ఇంట్రాడేలో భారీ నష్టాలు చవిచూసిన సూచీలు.. ఆఖర్లో కాస్త కోలుకున్నాయి. ఓ దశలో 900 పాయింట్లకు పైగా నష్టపోయిన సెన్సెక్స్ చివరికి 500 పాయింట్ల నష్టంతో గట్టెక్కింది. నిఫ్టీ మళ్లీ 25 వేల దిగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 81,704.07 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,408.17) భారీ నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 81,476.76 వద్ద కనిష్ఠాన్ని తాకింది. రోజంతా నష్టాల్లో కొనసాగిన సూచీ.. మధ్యాహ్నం తర్వాత కాస్త కోలుకుంది. చివరికి 511.38 పాయింట్ల నష్టంతో 81,896.79 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 140.50 పాయింట్ల నష్టంతో 24,971.90 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.76గా ఉంది. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, ఎల్‌అండ్‌టీ, మహీంద్రా అండ్ మహీంద్రా, హిందుస్థాన్ యూనిలీవర్ ప్రధానంగా నష్టపోయాయి. ట్రెంట్, బీఈఎల్ బజాజ్ ఫైనాన్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు రాణించాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 77.35 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,381 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



# కొత్తగా ఇపిఎఫ్ఒ చందాదారులు 8.49 లక్షల మంది




**న్యూఢిల్లీ, జూన్ 23:** ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ పరిధిలోకి ఏప్రిల్ నెలలో 19.14 లక్షల మంది చేరారు. ఈ యేడాది మార్చి నెలలో చేరికతో పోలిస్తే 31శాతం, 2024 ఏప్రిల్ నెల గణాంకాలతో పోలిస్తే ఒకశాతం వృద్ధి నమోదైంది. ఈ వివరాలను కేంద్ర కార్మిక శాఖ విడుదల చేసింది. ఏప్రిల్‌లో కొత్త సభ్యుల చేరిక 8.49 లక్షలుగా ఉంది. మార్చి నెలలో కొత్త సభ్యుల చేరిక కంటే 12.39 శాతం ఎక్కువ. అంటే వీరు మొదటిసారి సంఘటిత రంగంలో ఉపాధి పొందినట్లు తెలుస్తోంది. ఇందులో మహిళా సభ్యులు అధికంగా 3.95 లక్షలుగా ఉంది. ఏప్రిల్‌లో సుమారుగా 15.77 లక్షల మందిసభ్యులు ఒక సంస్థలో ఉద్యోగం మానేసి, మరో సంస్థలో చేరారు. మార్చి నెలతో పోలిస్తే 19శాతం పెరిగింది. నికర చేరికలో అత్యధికంగా 21శాతం సభ్యులు మహారాష్ట్ర నుంచి ఉన్నారు. 2.45 లక్షల మంది ఉన్నారు. మార్చి నెలతో పోలిస్తే 17.63శాతం పెరిగారు. కొత్తసభ్యుల్లో 57శాతం మేర అంటే 4.89 లక్షల మంది వయసు 18-25 యేళ్ల మధ్య ఉంది. మహిళా సభ్యుల నికర చేరిక మాత్రం మార్చి నెలతో పోలిస్తే 35శాతం

# పెరగనున్న సిలిండర్ల ధరలు!

**ముంబై, జూన్ 23:** ఇరాన్ - ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధం ప్రభావాన్ని మీ వంటగదిపై పడవచ్చు. రాబోయే కాలంలో దేశంలో ఎల్‌పిజిసిలిండర్ల ధరలు పెరగవచ్చు. మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తత ప్రభావం సిలిండర్ల ధరలపై చూడవచ్చు. ఎందుకంటే దేశంలోని ప్రతి 3 ఎల్‌పీజీ సిలిండర్లలో 2 పశ్చిమాసియా నుండి వస్తాయి. ఇటి నివేదిక ప్రకారం.. ఇరాన్ అణు కేంద్రాలపై అమెరికా దాడులు ప్రపంచంలోనే అతిపెద్ద చమురు ఉత్పత్తి ప్రాంతమైన పశ్చిమాసియా నుండి సరఫరా అంతరాయాల భయాలను పెంచాయి. గత 10 సంవత్సరాలలో భారతదేశంలో ఎల్‌పిజి వినియోగం రెండింతలు పెరిగింది. ఇప్పుడు ఎల్‌పిజి 33 కోట్ల ఇళ్లకు చేరుకుంటోంది. దాదాపు 66శాతం ఎల్‌పిజి విదేశాల నుండి వస్తుంది. దానిలో 95శాతం సౌదీ అరేబియా, యుఎఇ, ఖతార్ వంటి పశ్చిమాసియా దేశాల నుండి వస్తుంది. అయితే పెట్రోల్, డీజిల్ విషయంలో భారతదేశం స్థానం చాలా మెరుగ్గా ఉంది. భారతదేశం రెండింటినీ నికర ఎగుమతిదారు, అంటే, పెట్రోల్‌లో 40శాతం, మనం ఉత్పత్తి చేసే డీజిల్‌లో 30శాతం ఎగుమతి అవుతాయి. అవసరమైతే, ఈ ఎగుమతి పరిమాణాన్ని దేశీయ మార్కెట్‌కు మళ్లించవచ్చు. శుద్ధి కర్మాగారాలు, పైపులైన్‌లు, నౌకలు, నేషనల్ స్ట్రాటజిక్ పెట్రోలియం రిజర్వ్ (ఎస్‌పిఆర్)లో ముడి చమురు కోసం 25 రోజుల నిల్వ ఉంది. మీరు ఇప్పుడు ఆర్డర్ చేసినా, డెలివరీ వచ్చే నెల లేదా తరువాత వస్తుందని ఒక ఎగ్జిక్యూటివ్‌చెప్పినట్లు ఇటి పేర్కొంది. అదనపు నిల్వ కోసం మా వద్ద తక్కువ సామర్థ్యం కూడా ఉంది. అంతరాయం కలిగించే ప్రమాదం తక్కువగా ఉన్నప్పుడు, ఎక్కువ కొనుగోలు చేసి డబ్బు పెట్టుబడి పెట్టడంలో అర్థం లేదు. జాగ్రత్తగా ఉండటం, దేశీయ వినియోగదారులను రక్షించడం ముఖ్యమన్నారు. చమురు ధరల పెరుగుదల స్వల్పకాలంలో శుద్ధి కర్మాగారాల మార్జిన్లపై ప్రభావం చూపవచ్చు. కానీ పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలు మారే అవకాశం లేదు. ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు గత 3 సంవత్సరాలుగా పంపు ధరలను స్థిరంగా ఉంచుతున్నాయి. అలాగే ప్రపంచ మార్కెట్లో హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ అలాగే కొనసాగుతాయి.



# గుజరాత్‌లో తొలి గ్రీన్ హైడ్రోజన్ యూనిట్: అదానీ గ్రూప్

**న్యూఢిల్లీ, జూన్ 23:** గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌లో కీలక ముందడుగు పడింది. ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్ భారత్ లోనే తొలి ఆఫ్‌గ్రిడ్ 5 మెగా వాట్ గ్రీన్ హైడ్రోజన్ పైలట్ ప్లాంట్‌ను గుజరాత్‌లోని కచ్‌లో ప్రారంభించింది. ఈమేరకు కంపెనీ సోమవారం ఓ ప్రక టన విడుదల చేసింది.సోలార్, విండ్ వంటి పునరుత్పాదక వనరులను ఉపయోగించుకొని నీటిని ఎలక్ట్రోలైసిస్ ప్రక్రియ ద్వారా విభజించి హైడ్రోజన్ ఉత్పత్తి చేయడం ఈ ప్లాంట్ ముఖ్య ఉద్దేశం. సొంత పునరుత్పాదక కేంద్రాలను అదానీ గ్రూప్ వినియోగించుకుంది. హైడ్రోజన్ వాయువు విశ్వంలో అత్యంత తేలికైనది, స్వచ్ఛమైనది. ఇది మండినప్పుడు కేవలం నీటి ఆవిరిని ఉత్పత్తి చేస్తుంది. దేశీయ అవసరాలకు దిగుమతులపై ఆధారపడడం తగ్గించుకోవడంలో భాగంగా నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌ను కేంద్రం ప్రారంభించింది. ఈ నేపథ్యంలో అదానీ ఎంటర్ ప్రైజెస్ అనుబంధ అదానీ న్యూ ఇండస్ట్రీస్ లిమిటెడ్ 5 మెగావాట్ ప్లాంట్‌ను నెలకొల్పింది. దేశ గ్రీన్ హైడ్రో జన్ మిషన్‌లో దీన్నో కీలక ముందడుగుగా అదానీ గ్రూప్ అభివర్ణించింది. గ్రీన్ హైడ్రో జన్ ఉత్పత్తిలో హబ్‌గా నిలవాలన్న భారత సంకల్పానికి అదానీ గ్రూప్ తన వంతు తోడ్పాటు అందిస్తోందని పేర్కొంది. గుజరాత్ లోని ముంద్రాలో గ్రీన్ హైడ్రోజన్ హబ్‌ను కూడా అదానీ గ్రూప్ ఏర్పాటు చేస్తోంది.



# వాణిజ్యం

## ఆల్‌టైమ్ కనిష్టానికి ఓలా ఎలక్ట్రిక్ షేర్లు

**ముంబై, జూన్ 23:** ప్రముఖ విద్యుత్తు ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ షేర్లు ఆల్‌టైమ్ కనిష్ఠాన్ని తాకాయి. బ్లాక్‌డీల్ కారణంగా సోమవారం పెద్ద మొత్తంలో కంపెనీ షేర్లు చేతులు మారిన నేపథ్యంలో వాటి విలువ పతనమైంది. కంపెనీలో 0.8శాతం వాటాకు సమానమైన 44 లక్షల షేర్లు రూ.44.1 వద్ద చేతులు మారాయి. దీంతో ఈ ఉదయం బీఎస్‌ఈలో కంపెనీ షేరు విలువ 6 శాతం మేర పతనమై రూ.43.20 వద్ద కనిష్ఠాన్ని తాకాయి. బ్లాక్ డీల్ ద్వారా ఎవరు విక్రయించారు? ఎవరు కొనుగోలు చేశారనే వివరాలు మాత్రం తెలియరాలేదు. మధ్యాహ్నం 12.50 గంటల సమయానికి ఓలా ఎలక్ట్రిక్ షేర్లు 4.76 శాతం నష్టంతో 43.86 వద్ద ట్రేడవుతున్నాయి. 2017లో స్థాపితమైన ఓలా ఎలక్ట్రిక్ 2024 ఆగస్టు 9న స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ అయ్యింది. అప్పట్లో రూ.76 ఐపీఓ ధర కాగా.. రూ.91.20 వద్ద ప్రీమియంతో దలాల్ స్ట్రీట్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. అయితే, వినియోగదారుల నుంచి ఫిర్యాదులు, మరోవైపు నియంత్రణ సంస్థల దర్యాప్తు, ఇంకోవైపు సంప్రదాయ ఆటోమొబైల్ సంస్థలైన బజాజ్, టీవీఎస్ నుంచి గట్టి పోటీ కారణంగా మార్కెట్ వాటా క్షీణించడం వంటి కారణాలతో షేరు విలువ పడుతూ వస్తోంది. గత 12 నెలల్లో షేరు విలువ 51 శాతం మేర క్షీణించింది. గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలోనూ రూ.870 కోట్ల నికర నష్టాన్ని ప్రకటించింది. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే నష్టం రెట్టింపుకావడం గమనార్హం. ఈనేపథ్యంలో బ్లాక్‌డీల్ జరగడంతో కంపెనీ షేర్లు ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఇదే నెలలో నెలలో హ్యుందాయ్ మోటార్ కంపెనీ రూ.51.40 వద్ద 3.23 శాతం వాటాకు సమానమైన 14.22 కోట్ల షేర్లను విక్రయించడం గమనార్హం.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14